


www.aksharamtelugudaily.com

# సుఖ అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 1 జూన్ 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 07 సంచిక : 72 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## ఇకపై ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్, బూట్లు, బెల్ట్ అమ్మడం నిషేధం



# నేటితో తెర

## ప్రపంచంలోనే ఎత్తైన హిమాచల్‌లోని తషిగాంగ్ పోలింగ్ కేంద్రం

## సార్వత్రిక ఎన్నికల చివరి దశ నేడే.. వారాణసీ సహా 57 కీలక స్థానాల్లో పోలింగ్

## కమలనాథుల భవితవ్యానికి అగ్నిపరీక్ష.. యూపీలో ఇండీ కూటమి నుంచి గట్టి పోటీ

న్యూఢిల్లీ, మే 31 : దాదాపు ఏడు వారాలుగా కొనసాగుతున్న సార్వత్రిక ఎన్నికల రణరంగానికి ఇక తెర పడనుంది. ఏడు దశలుగా జరుగుతున్న ఎన్నికల్లోని చివరి దశకు పోలింగ్ శనివారం జరగనుంది. ఈ దశలో కేవలం 57 స్థానాలకే పోలింగ్ జరగనున్నప్పటికీ.. అధికార బీజేపీకి ఇది అత్యంత కీలకం కానుంది. ఎనిమిది రాష్ట్రాల్లో సుమారు 10.06 కోట్ల మంది ఓటర్లు ఓటుహక్కు వినియోగించుకోనున్నారు. ఉత్తరప్రదేశ్‌లో 13 స్థానాలు, బిహార్‌లో 8, పశ్చిమబెంగాల్‌లో 9, ఒడిసాలో 6, ఝూర?ండ్‌లో 3 స్థానాలతోపాటు పంజాబ్‌లోని మొత్తం 13 స్థానాలు, హిమాచల్‌లోని మొత్తం 4 స్థానాలకు చివరి దశలో ఎన్నికలు జరగనున్నాయి. కాగా, ఉత్తరప్రదేశ్‌లోని వారాణసీ నుంచి ప్రధాని మోదీ, మీర్జాపూర్ నుంచి అప్నాదళ్ (సోనీలాల్) అధినేత్రి, కేంద్ర మంత్రి అనుప్రియా పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వస్థలమైన గోరఖ్‌పూర్ నుంచి బీజేపీ సిటింగ్ ఎంపీ రవికిషన్ ఈ దశలో రంగంలో ఉన్న ప్రముఖులు. యూపీలో బీజేపీకి ఇండియా కూటమి నుంచి గట్టి పోటీ ఎదురవుతోంది. వారాణసి నుంచి రెండుసార్లు ఎన్నికైన నరేంద్రమోదీకి తిరుగులేనప్పటికీ.. పట్టువదలని విక్ర మార్కుడిలా పోరాడుతున్న కాంగ్రెస్ అభ్యర్థి అజయ్‌రాయ్





## జూన్ 2న సరెండర్ అవుతున్నా: కేజ్రీవాల్

న్యూఢిల్లీ: ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ఇవాళ ఓ వీడియో రిలీజ్‌చేశారు. ఢిల్లీ లిక్కర్ కేసులో బెయిల్ మీద బయటకు వచ్చిన ఆయన.. జూన్ రెండో తేదీన సరెండర్ కానున్నట్లు చెప్పారు. మళ్లీ తీహార్ జైలుకు వెళ్లనున్నట్లు పేర్కొన్నారు. లిక్కర్ స్కామ్‌తో లింకున్న మనీ ల్యాండరింగ్ కేసులో కేజ్రీని ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. అయితే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో తమ పార్టీ తరపున ప్రచారం నిర్వహించేందుకు అనుమతి ఇవ్వాలని కోరుతూ సుప్రీంలో పిటీషన్ పెట్టుకున్నారు. ఆయనకు 21 రోజుల తాత్కాలిక బెయిల్‌ను సుప్రీం జారీ చేసింది. ఆ బెయిల్ గడువు జూన్ ఒకటో తేదీతో ముగియనున్నది.

బెయిల్‌ను పొడిగించాలని కేజ్రీ పెట్టుకున్న అభ్యర్థనను సుప్రీంకోర్టు రిజిస్ట్రీ స్వీకరించలేదు. దీంతో కేజ్రీ దారులు మూసుకుపోయాయి. దేశాన్ని నియంతృత్వం నుంచి రక్షించేందుకు మళ్లీ జైలుకు వెళ్లనున్నట్లు కేజ్రీ వెల్లడించారు. మళ్లీ జైలుకు వెళ్తే తనను ఎన్ని రోజులు బంధిస్తారో తెలియదన్నారు. జైలులో ఉన్నప్పుడు తనను ఎన్నో విధాలుగా వేధించినట్లు ఆరోపించారు. తనకు మెడిసిన్ ఇవ్వడం ఆపేశారన్నారు. జైలుకు వెళ్లేముందు తన బరువు 70 కేజీలు అని, ఇప్పుడు 64 కేజీలకు చేరుకున్నట్లు వెల్లడించాడు.

జైలు నుంచి రిలీజైన తర్వాత కూడా ఇంకా బరువు పెరగలేదన్నాడు. తమ సర్కారు అమలు చేస్తున్న అన్ని స్కీమ్‌లు యధాతథంగా ఉంటాయని, మళ్లీ వచ్చిన తర్వాత ప్రతి మహిళకు వెయ్యి ఇస్తానన్నారు.



# సాధువు అవతారమెత్తి..

## ప్రశాంత వాతావరణంలో మోదీ ధ్యానం..

సార్వత్రిక ఎన్నికల ప్రచారం ముగియడంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక యాత్ర కోసం కన్యాకుమారి వెళ్లిన విషయం తెలిసిందే. గురువారం సాయంత్రం కన్యాకుమారికి చేరుకున్న మోదీ అక్కడ వివేకానంద రాక్ మెమోరియల్ వద్ద ధ్యానం లోకి వెళ్లిపోయారు. ఈ సందర్భంగా మోదీ పరమసాధువుగా మారిపోయారు. కాషాయ దుస్తులు ధరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శామియానాపై ప్రశాంత వాతావరణంలో ధ్యానంలో కూర్చున్నారు. ఇందుకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. కాగా, మోదీ కన్యాకుమారిలో 45 గంటల పాటు ధ్యానం చేయనున్నారు.



# కేసీఆర్‌పై నిరాధార ఆరోపణలు..

## 16 ఛానళ్లపై బీఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్ : కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తున్న పలు మీడియా ఛానళ్లపై బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. బంజారాహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌లో పార్టీ తరఫున బాల్క సుమన్ ఫిర్యాదు చేశారు. లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్ ఇమేజ్ దెబ్బతీసేలా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో పాటు పలు మీడియా ఛానళ్లు అసత్య ప్రచారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

అనంతరం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాల్క సమన్ మీడియాతో మాట్లాడారు. కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తున్న మీడియా ఛానళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాల్క సుమన్ కోరారు. లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్ పేరును ఈడీ ప్రస్తావించినట్లు నిరాధార ఆరోపణలను కొన్ని ఛానళ్లు ప్రసారం చేశాయని తెలిపారు.

ఈ విషయంలో 16 న్యూస్ ఛానళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. నిర్ధారణ చేసుకున్న తర్వాతే వార్తలు ప్రసారం చేయాలని సూచించారు. ప్రసార మాధ్యమాలు ప్రజాగొంతుకగా ఉండాలని హితవు పలికారు.



## పిల్లల దత్తత ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించాలి : మంత్రి సీతక్క

పిల్లలను దత్తత తీసుకోవాలనుకుంటే చట్టపరమైన ప్రక్రియను అనుసరించాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సూచించారు. యూసుఫ్?గూడలోని శిశు విహార్?ను ఆమె సందర్శించారు. ఇటీవల అక్రమ రవాణా నుంచి పోలీసులు విముక్తి కల్పించిన చిన్నారులను పరామర్శించారు. చట్టబద్ధంగా, ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు దత్తత తీసుకుంటే ఎలాంటి ఇబ్బందులు ఉండవని మంత్రి అన్నారు.



చిన్నారుల యోగక్షేమాలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా చూసుకోవాలని, ఎలాంటి లోటు రానీయొద్దని సూచించారు. దత్తత ప్రక్రియపై ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వారికి తగిన సలహాలు ఇవ్వాలని అధికారులకు తెలిపారు. మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమిషనర్ నిర్మల కాంతి వెస్లీ, తదితరులు మంత్రి వెంట ఉన్నారు.

# ఈశాన్యం అతలాకుతలం

## రీమల్ తుఫాన్‌తో భారీ వర్షాలు..

## నిరాశ్రయులైన లక్షలాది మంది

న్యూఢిల్లీ, మే 31: రీమల్ తుఫాన్ ప్రభావంతో భారీ వర్షాలు, వరదలతో ఈశాన్య రాష్ట్రాలు అతలాకుతలమవుతున్నాయి. త్రిపుర, మణిపూర్, మిజోరాం, అసోం దక్షిణ ప్రాంతంలో ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. వర్షాలు, వరదలకు తోడు పలు చోట్ల కొండచరియలు విరిగిపడటంతో జనజీవనం స్తంభించిపోయింది. నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. లక్షలాది మంది ప్రజలు నిరాశ్రయులయ్యారు. రోడ్లు, రైల్వే ట్రాక్‌లు దెబ్బతినడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అసోంలో వరదలు ముంచెత్తడం, కొండచరియలు విరిగిపడటంతో పలు మార్గాల్లో రైళ్లను పూర్తిగా రద్దు చేశారు. ఇతర ప్రాంతాలతో సంబంధాలు తెగిపోయాయి. అసోంలో రెండు లక్షల మందికి పైగా ప్రజలు వరద ప్రభావానికి గురయ్యారు. వరదలకు ఆరుగురు మరణించారు. అసోం, మణిపూర్‌లో బ్రహ్మపుత్ర, బరాక్ సహా ఆరు నదులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. బ్రహ్మపుత్ర, బరాక్ ప్రమాద స్థాయిని మించి ప్రవహిస్తున్నాయి. బరాక్ ఉగ్రరూపం దాల్చడంతో పరీవాహక ప్రాంతాల ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. మణిపూర్‌లో దాదాపు లక్షా 90 వేలమంది ప్రజలు నిరాశ్రయులు కాగా ముగ్గురు చనిపోయారు. దాదాపు 25 వేల ఇళ్లు దెబ్బతిన్నాయి. ఇంఫాల్‌లో రాజ్‌భవన్ సముదాయంలోకి భారీగా వరద చేరింది. రీమల్ తుఫాన్ అనంతరం ఈశాన్య రాష్ట్రాల్లో పరిస్థితి అధ్వానంగా మారింది. నిరంతరాయంగా వర్షం పడుతుండటంతో సహాయక చర్యలకు అంతరాయం ఏర్పడుతోంది. పెట్రోల్, డీజిల్ సహా నిత్యావసర సరుకులకు కొరత ఏర్పడింది.

ఆదుకుంటాం: అమిత్ షా

ఈశాన్య రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరద పరిస్థితిపై శుక్రవారం కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా సమీక్షించారు. అన్నివిధాలా సాయం చేస్తామని హామీ ఇచ్చారు. అసోం, త్రిపుర, మణిపూర్, మేఘాలయా, మిజోరాంలో వరద పరిస్థితులపై ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడినట్టు 'ఎక్స్'లో వెల్లడించారు. ప్రస్తుత పరిస్థితిపై మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేసినట్టు పోస్టు చేశారు. వరద ప్రభావం ఎక్కువగా ఉన్న ఐదు రాష్ట్రాల ముఖ్యమంత్రులతో అమిత్ షా మాట్లాడారు.



# సాధువు అవతారమెత్తి..

మోదీ పర్యటన నేపథ్యంలో అక్కడ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు.

ఇదిలా ఉండగా.. ఎన్నికల ప్రచారం అనంతరం ప్రధాని ఆధ్యాత్మిక యాత్రలు చేస్తున్న విషయం తెలిసిందే. ఐదేళ్ల కిందట 2019లో ఎన్నికల ప్రచారం ముగిసిన వెంటనే కేదార్‌నాథ్ సందర్శించారు. 2014లో ఆయన మహారాష్ట్రలోని ఛత్రపతి శివాజీ మహరాజ్‌కు సంబంధించిన ప్రతాప్‌గఢ్‌కు వెళ్లారు. ప్రధాని ఈసారి కన్యాకుమారిని ఎంచుకున్నారు. ఈ నిర్ణయం వెనుక సాంస్కృతిక ప్రాముఖ్యత ఉంది. దశాబ్దాల కిందట స్వామి వివేకానంద భారతమాత దర్శనం పొందిన ప్రదేశం కన్యాకుమారి. ఈ ప్రాంతం స్వామి వివేకానంద జీవితంపై ఎంతో ప్రభావం చూపింది. గౌతమ బుద్ధుని జీవితంలో సారనాథ్ ఎంత ముఖ్యమైనదో.. స్వామి వివేకానంద జీవితంలో రాక్ మెమోరియల్ సైతం ప్రత్యేకమైంది.

దేశమంతా తిరుగుతూ కన్యాకుమారి చేరుకున్న స్వామి వివేకానంద ఇక్కడ మూడు రోజుల ధ్యానం చేశారు. ఇక్కడ శిలపైనే ఆయనకు జ్ఞానోదయం జరిగిందని ప్రతీతి. ఈ ప్రదేశంలో పార్వతీ దేవి శివుడి కోసం ఎదురుచూస్తూ ఒంటికాలిపై నిలబడి తపస్సు చేసిందని చెబుతారు. భౌగోళికంగా ఈ ప్రాంతం దక్షిణాన చివరిది. హిందూ మహాసముద్రం, బంగాళాఖాతం, అరేబియా సముద్రం కలిసే ప్రదేశం కూడా. ఇదిలా ఉండగా.. 543 లోక్‌సభ స్థానాలకు ఏప్రిల్ 19 నుంచి ఎన్నికలు ప్రారంభమయ్యాయి. ఏడు దశల్లో జరిగే ఎన్నికలకు చివరిగా జూన్ ఒకటిన పోలింగ్ జరుగనున్నది. ఓట్లను జూన్ 4న లెక్కించనున్నారు.

# నేటితో తెర

ఈసారి కాశీలో మార్పు కనిపిస్తోందని చెప్పుకొంటున్నారు. మోదీ స్థానికుడు కాదని, 'బచేగా కాశీ.. హారేగా ప్రవాసీ (ప్రవాసిని పక్కకు తప్పించి కాశీని కాపాడాలి)' అంటూ ప్రచారం చేస్తున్నారు. పంజాబ్‌లోని 13 సీట్లలో గత లోక్‌సభ ఎన్నికల్లో 8 గెలుచుకున్న కాంగ్రెస్.. ఈసారి కూడా మెజారిటీ స్థానాలే లక్ష్యంగా ఉ?ధృతంగా ప్రచారం చేసింది. రాహుల్, ప్రియాంక రాష్ట్రంలో విస్తృతంగా పర్యటించారు. అయితే ఇక్కడ అధికార ఆమ్ ఆద్మీ పార్టీ.. కాంగ్రెసను గట్టిగా ఢీకొంటోంది. కేజ్రీవాల్ బెయిల్‌పై వచ్చి పంజాబ్‌లో పెద్ద ఎత్తున రోడ్ షోలు నిర్వహించడంతో పోటీ ఆసక్తిగా మారింది. ఈ రెండు పార్టీల మధ్య బీజేపీ, శిరోమణి అకాలీదళ్ ఎంత మేరకు ప్రభావం చూపుతాయన్నది చర్చనీయాంశంగా మారింది. ఒడిసాలో పోలింగ్ జరుగుతున్న ఆరు నియోజకవర్గాల్లో కనీసం రెండు చోట్ల బీజేడీ, బీజేపీ, కాంగ్రెస్ మధ్య త్రిముఖ పోటీ నెలకొంది. ఇక బిహార్‌లో రాజధాని పట్నాతోపాటు నలందా, పాటలీపుత్ర, అర్హా, ససారామ్, బక్సార్ వంటి కీలక స్థానాల్లో జరుగుతున్న ఎన్నికల్లో ఇద్దరు కేంద్ర మంత్రులు రవిశంకర్ ప్రసాద్, ఆర్‌కే సింగ్ తలపడుతున్నారు. ఇక హిమాచల్‌లో గత రెండు ఎన్నికల్లో మొత్తం 4 స్థానాల్లో గెలిచిన బీజేపీ హ్యాట్రిక్ సా?ధిస్తుందా అన్నది చర్చనీయాంశమైంది.

# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా కట్టుదిట్టమైన నివారణ చర్యలు చేపట్టాలి

**-నీటి నిల్వ ప్రాంతాలను గుర్తించి అవసరమైన చర్యలు చేపట్టాలి**

**పట్టణాల్లో ఉన్న మేజర్ డ్రైయిన్ డీసిల్టింగ్ పూర్తి చేయాలిలి**

**-ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ కిట్లు అందుబాటులో ఉంచాలి**

**-పాతబడిన భవనాలను కూలిపోయే స్థితిలో ఉన్న కట్టడాలను వేగవంతంగా తొలగించాలి**

**-నాలాల పై ఉన్న అక్రమ కట్టడాలు తోలగించాలి**

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



**రాజన్న సిరిసిల్ల మే:-31(అక్షరం న్యూస్)**

జిల్లాలో వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని సన్నద్ధం ఉండాలని శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ జయంతి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్పి .గౌతమితో కలిసి జిల్లా స్థాయి సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ రాబోయే వానాకాలంలో సీజనల్ వ్యాధుల వ్యాప్తి చెందకుండా ముందు జాగ్రత్త చర్యలకు సన్నద్ధం కావాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో, ప్రతి మున్సిపల్ వార్డులో నీరు నిల్వ ఉండే ప్రాంతాలను గుర్తించాలని, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. జూన్ (7) నాటికి ప్రతి గ్రామం వారిగా, ప్రతి మున్సిపల్ వార్డు వారిగా నీరు నిలువ ఉండే ప్రాంతాల వివరాలు సమర్పించాలని, ప్రతి మంగళ/ శుక్ర వారాలలో డ్రైడే కార్యక్రమంలో వాటర్ లాగిన్ పాయింట్ల మరమ్మత్తుకు గ్రామీణ ఉపాధి హామీ నిధులు వినియోగించుకొని పనులు చేపట్టాలని కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా వ్యాప్తంగా ప్రతి వారం నీటి నిల్వ ప్రాంతాలను పరిశీలించాలని, నీరు అధికంగా నిలువ ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రే చేయాలని, ఆయిల్ బాల్స్ వేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. పట్టణాల్లో ఉన్న మేజర్ డ్రైయిన్లను డీసెల్టింగ్ పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో , పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళా సంఘాలచే అవసరమైన మేర ఆయిల్ బాల్ తయారుచేసి సన్నద్ధం కావాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎక్కడ నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఆకస్మికంగా కురిసే భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని, గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని మానేరు , మూల వాగుల ప్రవాహాలు అంతరాయం కలగకుండా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద డెంగ్యూ రాపిడ్ టెస్ట్ లు అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. జిల్లావ్యాప్తంగా కూలిపోయే స్థితిలో ఉన్న పాడైపోయిన భవనాలు, పాతబడిన భవనాలను తొలగించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రై డే కార్యక్రమం కింద నిల్వ ఉన్న నీరు తొలగించాలని, ఇంటిలో నీరు నిల్వ ఉంచుకోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. గ్రామాల్లో పట్టణాల్లో రెగ్యులర్ ఫాగింగ్ నిర్వహించాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నాలాల పై ఉన్న అక్రమ నిర్మాణాలను,కట్టడాలను తొలగించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో ఉమారాణి,మున్సిపల్ కమిషనర్లు లావణ్య, అవినాష్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ సుమన్ మోహన్ రావు, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తనాల లభ్యత వానకాలం సాగుపై పాత్రికేయుల సమావేశం

**జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదు**

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**ఎవరైనా కృత్రిమంగా విత్తనాల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**

**నకిలీ విత్తనాల వల్ల కలిగే నష్టాలపై రైతులకు అవగాహన కల్పిస్తాం.**

**జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ నంబర్ 7288894714 ఏర్పాటు**



**వరంగల్ మే 31(అక్షరం న్యూస్)**

జిల్లాలో ఎలాంటి విత్తనాల కొరత లేదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో విత్తనాల లభ్యత, వానాకాలం సాగుపై పాత్రికేయల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వాతావరణ శాఖ సూచనల ప్రకారం ఈసారి గత ముందుగానే రుతుపవనాలు రాష్ట్రంలో ప్రవేశించనున్నాయని ముందుగానే వర్షాలు వచ్చే అవకాశం ఉనందున రైతులు సాగుకు సమాయత్తం అవుతున్న దృష్ట్యా విత్తనాలు కొరత లేదని సమృద్ధిగా ఉన్నాయన్నారు. జిల్లాలో వచ్చే వానాకాలం ఈ సంవత్సరం లక్ష 5 వేల ఎకరాలలో వరి, 1 లక్ష 28 వేల ఎకరాలలో ప్రత్తి, 30 వేల ఎకరాల్లో మొక్కజొన్న 15 వేల ఎకరాలలో మిరప పంట సాగు చేసే అవకాశం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు అంచనా వేశారని అన్నారు.వ్యవసాయ శాఖ అధికారుల అంచనాల ప్రకారం జిల్లాలో విత్తనాలకు ఎలాంటి కొరత లేదని ఎవరైనా కావాలని కృత్రిమ విత్తనాల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లా వ్యవసాయ కార్యాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 7288894714ఏర్పాటు చేససినట్లు రైతులకు7288894714 ఎలాంటి ఇబ్బందులు కలిగిన పత్తి విత్తనాలు, ఎమ్మార్పీ ధర కన్నా ఎక్కువ అమ్మితే నేరుగా కంట్రోల్ రూమ్ కు సంప్రదించాలని కోరారు. అదేవిధంగా ప్రతి ఫర్టిలైజర్ డీలర్ షాప్ వద్ద కంట్రోల్ రూమ్ నంబర్ ప్రదర్శించాలని ఆదేశించామన్నారు. లైసెన్స్ డీలర్ల వద్ద నుండే విత్తనాలు కొనుగోలు చేయాలని అన్నారు. విత్తనాలు కొనుగోలు చేసే ముందు రైతులు ఎక్స్పైర్ డేట్, పాకెట్ సీల్ మొదలగు పరిశీలించుకోవాలన్నారు. జిల్లాలో వరి, పత్తి జిలుగు విత్తనాల కు ఎలాంటి కొరత లేదని అన్నారు.జిల్లాకు 3 లక్షల 50 వేల పత్తి విత్తనాలు అవసరం ఉండగా 5 లక్షల 25వేల విత్తన ప్యాకెట్లను వివిధ విత్తన దుకాణాల డీలర్ల వద్ద అందుబాటులో ఉంచామని, ఇప్పటివరకు లక్ష 50 వేల విత్తనాలు విక్రయించబడ్డాయన్నారు.విత్తనాలు కొరత ఉన్నట్లు రైతులను తప్పు దోవ పట్టిస్తున్నారని, అపోహలు సృష్టిస్తున్నారని అలాంటి తప్పుడు సమాచారాన్ని రైతులు నమ్మొద్దని అన్నారు. విత్తనాలు కొనుగోలులో రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. నకిలీ విత్తనాలపై అవగాహన పెంపొందించుకోవాలని దళారులను నమ్మి తక్కువ ధరకు వస్తుందని ఎటువంటి రసీదు బిల్లు లేని నకిలీ విత్తనాలను కొనుగోలు చేసి నష్టపోవద్దని ఆయన సూచించారు. నకిలీ విత్తనాలు నియంత్రణకై ప్రభుత్వం రెవెన్యూ, పోలీస్, వ్యవసాయ, ఉద్యాన శాఖలతో టాస్క్ ఫోర్స్ కమిటీ వేసిందని తెలిపారు. నకిలీ విత్తనాల విక్రయాలపై పటిష్టమైన నిఘా పెట్టామని అన్నారు. ఇప్పటికే 2 కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. కొనుగోలులో రైతులకు రశీదు ఇవ్వాలని రశీదు ఇవ్వకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కొనుగోలు చేసిన విత్తనాలకు రసీదు బిల్లు ఇవ్వక పోతే వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు, పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. నకిలీ విత్తనాలు అమ్మే వ్యక్తులపై పీ.డి యాక్ట్ కేసులు నమోదు చేస్తామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు, పోలీస్ కమీషనర్, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఫర్టిలైజర్ షాప్ లో యజమానులకు డీలర్లకు నకిలీ విత్తనాలు అమ్మకూడదని నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడి యాక్ట్ ద్వారా చర్యలు తీసుకుంటామని సమావేశం ఏర్పాటు చేసి తెలియజేయడం జరిగిందన్నారు. వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా జిల్లాలోని క్లస్టర్లలో రైతు వేదికలలో విత్తనాలు కొనుగోళ్లు, అధిక దిగుబడులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. రైతు వేదికలలో రైతులకు నకిలీ విత్తనాలపై అవగాహన, నకిలీ విత్తనాలు కొనుగోలు చేస్తే కలిగి నష్టాలపై వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా అవగాహన కల్పిస్తామని కలెక్టర్ తెలిపారు.రైతులు విత్తనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని మేలైన విత్తనాలను కొనుగోలు చేసి అధిక దిగుబడి సాధించాలని ఎవరైనా నకిలీ విత్తనాలు అమ్మినట్లు తెలిస్తే వెంటనే పోలీసులకు, వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు.ఈ పాత్రికేయుల సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి ఉషా దయాల్, వ్యవసాయ అధికారులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఇకపై ప్రైవేట్ స్కూళ్లలో యూనిఫామ్, బూట్లు, బెల్ట్ అమ్మడం నిషేధం

హైదరాబాద్: ప్రైవేటు స్కూళ్లలో యూనిఫామ్‌లు, బూట్లు, బెల్టుల అమ్మకాలపై ప్రభుత్వం నిషేధం విధించింది. స్టేషనరీ, పుస్తకాల వంటివి లాభాపేక్ష లేకుండా అమ్ముకోవచ్చని తెలిపింది. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేసింది. ఈ మేరకు హైదరాబాద్ డీఈవో ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలల (రాష్ట్ర, సీబీఎస్సీ, ఐసీఎస్సీ) ప్రాంగణాల్లో యూనిఫారాలు, షూస్, బెల్ట్ అమ్మడానికి వీల్లేదని పేర్కొన్నారు.

కోర్టు ఆదేశాల ప్రకారం పాఠశాల కౌంటర్‌లో పుస్తకాలు, నోట్ పుస్తకాలు, స్టేషనరీ విక్రయాలు ఏవైనా ఉంటే.. అవి వాణిజ్యేతరంగా, లాభాపేక్ష లేకుండా ఉండాలని తెలిపారు. ప్రైవేట్ స్కూళ్లను క్రమం తప్పకుండా పర్యవేక్షించేందుకు మండల స్థాయి కమిటీని ఏర్పాటు చేయాలని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లకు ఆదేశాలు జారీ చేశారు. స్కూళ్లలో యూనిఫారాలు, షూ, బెల్ట్ మొదలైనవాటి క్రయ విక్రయాలు జరుగకుండా చూసుకోవాలని స్పష్టం చేశారు. నిబంధనలు ఉల్లంఘిస్తే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

# ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలను విక్రయించాలి

**- నకిలీ విత్తనాలు అమ్మినా,విత్తనాల కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు**

**- సలహాలు,ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నెంబర్ 7288878404ను సంప్రదించండి**

**- జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే**



**యాదాద్రి భువనగిరి,మే 31 (అక్షరం న్యూస్)**

ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకు విక్రయించాలని,నకిలీ విత్తనాలు అమ్మినా,కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే హెచ్చరించారు.శుక్రవారం నాడు చౌటుప్పల్ లోని ధనలక్ష్మి ఫర్టిలైజర్స్ అండ్ సీడ్స్ షాప్ ను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు.ఇన్వాయిస్ బిల్లులు,పత్తి,వరి విత్తనం ప్యాకెట్లను పరిశీలించి దాని లోని లాట్ నంబర్స్,ఇన్వాయిస్ లు ఎక్కడినుండి తెచ్చారు,డీలర్ షిప్ వివరాలు,రిజిస్టర్ లో నమోదు చేసిన వివరాలు అన్ని క్షుణంగా పరిశీలించారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ..విత్తన డీలర్లు ప్రభుత్వం నుండి అనుమతి పొందిన విత్తనాలను మాత్రమే రైతులకి విక్రయించాలని,అలాగే రైతులకు కావాల్సిన విత్తనాలు అందుబాటులో ఉంచాలని,రైతులకు విత్తనాలు కొన్న తర్వాత రసీదులు ఇవ్వాలని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లో డీలర్లు అనుమతి లేని విత్తనాలు,నకిలీ విత్తనాలు,ప్యాకింగ్ చేయకుండా లూస్ గా ఉన్న విత్తనాలు రైతులకు విక్రయించకూడదని తెలిపారు.అలాగే రైతులు కూడా తప్పనిసరిగా లైసెన్సు ఉన్న డీలర్ల వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని,విత్తనాలు కొన్న దానికి తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని,సీజన్ అయిపోయే వరకు బిల్లులను,విత్తన ప్యాకెట్లని భద్రపరచుకోవాలని కోరారు.అదే విధంగా రైతులు విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో విత్తన బ్యాగు మీద విత్తన తయారీ తేదీ,గడువు తేదీలను తప్పనిసరిగా సరిచూసుకోవాలని,బీటీ టు పత్తి విత్తనాలు అన్ని రకాలు ఒకే రకమైన దిగుబడిస్తాయి కాబట్టి రైతులు దయచేసి ఒకే రకం పత్తి విత్తనాలు డిమాండ్ చేయకుండా నచ్చిన విత్తనాలను తీసుకోవాల్సిందిగా సూచించారు.గ్రామాల్లో ఎవరైనా లూజు పత్తి విత్తనాలు ఎటువంటి ప్యాకింగ్ లేకుండా ఉండే విత్తనాలను,బీటీ త్రీ పత్తి విత్తనాలు అమ్మినట్లయితే వారి దగ్గర కొనకూడదని,ప్రభుత్వ అధికారులకు అటువంటి నకిలీ విత్తనాలపై సమాచారం ఇవ్వాలని,రైతులు కూడా ఎలాంటి సమస్యలు వచ్చినా టోల్ ఫ్రీ నెంబర్ 7288878404 ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు.జిల్లాలోని 240 విత్తన డీలర్లను,గోదాములను విస్తృతంగా తనిఖీ చేయుటకు నాలుగు సీడ్ స్క్వాడ్ బృందాలతో పాటు ప్రతి మండలంలో మండల వ్యవసాయ అధికారి,తహశీల్దారు,పోలీస్ డిపార్ట్మెంట్ ఆఫీసర్లతో మండల స్థాయి తనిఖీల బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని,నకిలీ విత్తనాలు రాకుండా,అలాగే డీలర్లు,డిస్ట్రిబ్యూటర్లు కానీ పత్తి విత్తనాలు,ఇతర విత్తనాలను బ్లాక్ మార్కెట్ చేయకుండా,విత్తనాల కొరత చేయకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ,అధికారులు పాల్గొన్నారు.



# జూన్ 9న గ్రూప్ వన్ ప్రిలిమ్ పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు టిజిపిఎస్సి సెక్రెటరీచే పలు సూచనలు జారీ

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య**

**వరంగల్ మే 31(అక్షరం న్యూస్)**

వరంగల్ జిల్లా జూన్ 9న గ్రూప్ వన్ ప్రిలిమ్ పరీక్షలు వ్రాసే అభ్యర్థులకు టిజిపిఎస్సి సెక్రెటరీ డాక్టర్ నికోలస్ వెబ్ గమనిక ద్వారా పలు సూచనలు జారీ చేసారని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య నేడోక ప్రకటనలో తెలిపారు.

ఓఎంఆర్ విధానంలో ప్రిలిమినరీ టెస్ట్ (ఆబ్జెక్టివ్ టైప్) 09/06/2024న ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం1.00 వరకు నిర్వహించబడుతుందని.

అభ్యర్థులు ఉదయం 9:00 గంటల నుంచి పరీక్షా కేంద్రం లోపలికి అనుమతించబడతారు. పరీక్షా కేంద్రం గేట్ ఉదయం 10:00 గంటలకు మూసివేయబడుతుంది. మరియు 10:00 %గూవీ% తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులు అనుమతించబడతారు.

అభ్యర్థులు 01/06/2024 మధ్యాహ్నం 02:00 గంటల నుండి కమిషన్ వెబ్‌సైట్ %ష్ట్రజూం://ఱషఱ్‌.ంజూంఎ.స్త్రశీజ.ఱఅ% నుండి పరీక్ష ప్రారంభమయ్యే వరకు హాల్ టిక్కెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.అభ్యర్థులు కాలిక్యులేటర్‌లు, పేజర్‌లు, సెల్‌ఫోన్‌లు, టాబ్లెట్‌లు, పెన్‌డ్రైవ్‌లు, బ్లూటూత్ పరికరాలు, వాచ్, మ్యాథమేటికల్ టేబుల్‌లు, లాగ్ బుక్‌లు, లాగ్ టేబుల్‌లు, వాలెట్, హ్యాండ్‌బ్యాగ్‌లు, జోలాలు, పౌచ్‌లు, రైటింగ్ ప్యాడ్‌లు, నోట్‌లు, చార్టులు, లూజ్ షీట్‌లు, ఆభరణాలు తీసుకురావడానికి అనుమతి లేదు. లేదా ఏదైనా ఇతర గాడ్జెట్‌లు/ఎలక్ట్రానిక్ గాడ్జెట్‌లు లేదా రికార్డింగ్ సాధనాలు వారి శరీరం లేదా పాకెట్‌లపై కట్టబడి ఉంటాయి. వాటిని స్వాధీనం చేసుకోవడం వల్ల పరీక్ష/పరీక్షల అభ్యర్థిత్వం చెల్లదు. అభ్యర్థులు బూట్లు ధరించకుండా చప్పల్ మాత్రమే ధరించాలని సూచించారు.అభ్యర్థులు పరీక్ష సమయం ముగిసే వరకు పరీక్ష హాలు నుండి బయటకు రావద్దని తెలియజేయడం జరిగింది. పరీక్ష హాలు నుండి బయలుదేరే ముందు, అభ్యర్థి ఓఎంఆర్ జవాబు పత్రాన్ని ఇన్విజిలేటర్‌కు అందజేయాలి.

బయోమెట్రిక్ ఇన్విజిలేటర్‌ల ద్వారా అభ్యర్థుల బయోమెట్రిక్‌లను క్యాప్చర్ చేయడం అభ్యర్థికి కేటాయించిన పరీక్ష హాల్‌లో ఉదయం 09.30 గంటల నుండి ప్రారంభమవుతుందని మరియు అతని/ఆమె బయోమెట్రిక్‌లను బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ క్యాప్చర్ చేసే వరకు అభ్యర్థులెవరూ పరీక్ష హాలు నుండి బయటకు వెళ్లకూడదని అభ్యర్థులకు తెలియజేయబడింది. ఎవరైనా అభ్యర్థి అతని/ఆమె బయోమెట్రిక్స్ ఇవ్వకపోతే, అతని/ఆమె ఓఎంఆర్ జవాబు పత్రం మూల్యాంకనం చేయబడదు.

అభ్యర్థులు తమ వేళ్లపై మెహెందీ, తాత్కాలిక పచ్చబొట్లు లేదా బయోమెట్రిక్‌ల రికార్డింగ్‌కు ఆటంకం కలిగించే ఏదైనా అబ్స్ట్రక్టివ్ మెటీరియల్-కవర్‌లను కలిగి ఉండకూడదని సూచించారు.

అభ్యర్థులకు సంబంధించిన ఏదైనా విలువైన వస్తువులు లేదా వస్తువులను భద్రపరచడానికి కమీషన్ ఎలాంటి క్లోక్‌రూమ్/స్టోరేజీ సదుపాయాన్ని అందించదని అభ్యర్థి గమనించాలి. అభ్యర్థుల సౌలభ్యం దృష్ట్యా, హెచ్చరిక బెల్ ఉంటుంది.సమయాన్ని అంచనా వేయడానికి ప్రతి అరగంట పూర్తయిన తర్వాత రింగ్ చేయండి. అభ్యర్థులు పరీక్ష హాల్ ఇన్విజిలేటర్ నుండి సమయాన్ని కూడా తెలుసుకోవచ్చు. లొకేషన్‌ను నిర్ధారించుకోవడానికి మరియు చివరి నిమిషంలో గందరగోళాన్ని నివారించడానికి అభ్యర్థులు పరీక్షకు కనీసం ఒక రోజు ముందు పరీక్ష కేంద్రాన్ని సందర్శించాలని సూచించడం ముఖ్యం.అభ్యర్థులు తమ అభ్యర్థిత్వాన్ని తిరస్కరించడం/చెల్లించకుండా ఉండేందుకు, పరీక్షకు హాజరయ్యే ముందు కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్న హాల్ టికెట్ మరియు ఓఎంఆర్ ఆన్సర్ షీట్‌లోని సూచనలను చదవాలని సూచించారు.



# సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి...

### -కల్తీ విత్తనాలు, ఎరువులు విక్రయించే కంపెనీలపై చర్యలు తీసుకోవాలి...
### -ఏ ఐ కే ఎమ్ ఎస్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా...







**మహబూబాబాద్ /గార్ల /మే 31/అక్షరం న్యూస్...**

అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏ ఐ కే ఎమ్ ఎస్ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కల్తీ విత్తనాలు ఎరువులు అమ్మే కంపెనీలపై చర్య తీసుకోవాలని, రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని, పండించిన అన్ని రకాల ధాన్యాలకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలోని స్థానిక గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన,అనంతరం ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జడ సత్యనారాయణ, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ మాట్లాడుతూ,

లాభాలే లక్ష్యంగా పనిచేసే ప్రైవేటు విత్తన కంపెనీలు రైతాంగానికి కల్తీ విత్తనాలు,నాణ్యతలేని విత్తనాలు అధిక ధరలకు అంటగడుతున్నారని అన్నారు .ప్యాకెట్ ధర 864 ఉండగా 1500 నుంచి 2000 వరకు అమ్ముతున్నారని ఇట్లా అమ్మే వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు గైకొనలేదని అన్నారు. లక్షల ఖర్చు పెట్టి మిర్చి పత్తి వరి పంటలు పండిస్తున్న ఖర్చులకు కూడా రావడం లేదని మూలిగే నక్కపై తాటి పండు చందంగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటుండగా పాలకవర్గాలు చోద్యం చూస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 నాటికి అమలు చేస్తామని చెప్పడం సరికాదని అన్నారు. ఈసారి వర్షాలు పడ్డాయని ఋతుపవనాలు ముందుగానే వచ్చే విధంగా ఉన్నాయని రెండు లక్షల రుణమాఫీ చేయడం జూన్లో చేయడంవలన రైతుల సమస్యలు పరిష్కారం కావడానికి వీలవుతుందని అన్నారు మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన సరిగా లేదని అన్నారు. బ్యాంకు రుణాలు ఈ సీజన్లో వెంటనే ఇవ్వాలని ఇస్తే ముందస్తుగా ఎరువులు విత్తనాలు కొనుగోలు చేస్తారని అన్నారు. రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పే పాలకులు రైతులను నిండా ముంచుతున్నారని ఏ పాలకులైన ఒకే చెట్టు కొమ్మలని ఒకే నీటి కొంగలని అన్నారు. బహుళ జాతి కంపెనీలు, కార్పొరేట్ కంపెనీల అడుగులకు మడుగులొత్తుతున్నారని ఆయన విమర్శించారు. కార్పొరేట్ కంపెనీల మీద ఉన్న శ్రద్ధ రైతాంగం మీద లేకపోవడం సోచనీయమని, రైతాంగానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను 75% సబ్సిడీపై ప్రభుత్వమే సరఫరా చేయాలని,క్రిమిసంహారక మందుల్లో కల్తీని అరికట్టాలని,సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలని వ్యవసాయ పరికరాలను 75% సబ్సిడీపై రైతులకు అందించాలని వారన్నారు. పంటల ప్రణాళికను తయారు చేసి అన్ని పంటలకు ముందుగానే మద్దతు ధరలను, బోనసును ప్రకటించాలని కనీసం మద్దతు ధర, రుణ విముక్తి చట్టాలను పార్లమెంటు ఆమోదించాలని, తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు రామగిరి బిక్షం, బానోత్ నరసింహ, ఉపాధ్యక్షుడు పూనం లింగన్న, సహాయ కార్యదర్శి మేకపోతుల నాగేశ్వరరావు, పార్టీ సబ్ డివిజన్ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు,ఏఐకేఎంఎస్ మండల నాయకులు పాయం సమ్మయ్య,గంగారం బిక్షం, గుండెబోయిన లింగమల్లు, బీరెడ్డి సంగన్న, వీరబోయిన ఐలయ్య, కూనూరి యుగేందర్, తుడుం వీరభద్రం, దొడ్డి తిరుమలేష్, కాడబోయిన లింగయ్య, జెర్రిపోతుల బుచ్చయ్య, కొదుమూరి నాగేశ్వరరావు, శోభన్, ధరావత్ మంగీలాల్, హన్మ, నిడికొండ మహేష్, కస్నబోయిన స్వామి, పి డి ఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేతకాని రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలి

### ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు అందరు కృషి చేయాలి అదనపు కలెక్టర్: డి. వేణు గోపాల్



**భద్రాద్రి జిల్లా /కొత్తగూడెం /మే.31/ అక్షరం న్యూస్**

ప్రభుత్వ పాఠశాలలలో అధిక సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలను పొందేలా బడిబాట కార్యక్రమాన్ని పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయంలో లైన్ డిపార్ట్మెంట్స్ అధికారులతో కూడిన సమన్వయ సమావేశంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జూన్ 3వ తేదీ నుంచి 19వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాలు జిల్లాలోని అన్ని ఆవాస ప్రాంతాల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఉచితంగా అందజేసే పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, ఏకరూప దుస్తులు, డిజిటల్ విద్య , ఉపకార వేతనాలు, ఇతర ప్రోత్సాహకాల గురించి అందరికీ తెలియజేసి, వారందరినీ ప్రభుత్వ బడుల్లో చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 6 నుండి 14 సం. వయసు కలిగిన బడి ఈడు పిల్లలందరిని గుర్తించి, సమీపంలోని బడికి వెళ్లేలాగా ప్రోత్సహించాలన్నారు.మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులతో, మహిళా సమాఖ్యల ద్వారా, వారి తల్లిదండ్రులతో మాట్లాడి, అర్హత కలిగిన తరగతుల్లో తిరిగి చేర్పించేలా క్షేత్రస్థాయిలో చర్యలు తీసుకోవాలన్నారు.ప్రభుత్వ పాఠశాలలో లభించే నాణ్యమైన విద్య గురించి అందరికీ అవగాహన కల్పించాలన్నారు. బడిబాట కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, అంగన్వాడీ టీచర్లు, ఆశ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పర్యావరణ పరిరక్షణ పై అవగాహనలో భాగంగా, పాఠశాలల్లోని ఎకో క్లబ్స్ ఆధ్వర్యంలో, సమ్మర్ క్యాంప్స్ నిర్వహించాలని, సంబంధిత షెడ్యూల్ ని కూడా అందరికీ తెలియజేసి, సక్రమంగా అమలయ్యేలా చూడాలని అధికారులను సూచించారు. ఈ సమన్వయ సమావేశంలో జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు పి. పి.టి లతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి ఎం. వెంకటేశ్వర చారి, అడిషనల్ డిఆర్డిఓ రవి, డి.డి ట్రైబల్ వెల్ఫేర్ మణెమ్మ , జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు , జిల్లా ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూర్య , జిల్లా బిసి డెవలప్మెంట్ అధికారి ఇందిర, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి సంజీవరావు, మున్సిపల్ కమిషనర్లు, జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు, జిల్లా సైన్స్ అధికారి, మండల విద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల వాడకాన్ని నివారించాలి

### జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ ప్రపంచం పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు ఉత్పత్తుల నిషేధ చట్టం పై అవగాహన కలిగి ఉండాలి

**పెద్దపల్లి, ప్రతినిధి మే -31 అక్షరం న్యూస్**




మన ఆరోగ్యానికి తీవ్రంగా హానికరమైన పొగాకు వాడకాన్ని నివారించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పొగాకు వ్యతిరేక దినోత్సవం నేపథ్యంలో జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి రంగంపల్లి మీదుగా కమాన్ వరకు, కమాన్ నుంచి మళ్లీ పెద్దపల్లి పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూలి ప్రస్తుత సంవత్సరం పొగాకు వ్యతిరేక దినోత్సవం థీమ్ అయిన లిపొగాకు సంస్థల జోక్యం నుండి పిల్లలను రక్షించడంలి దిశగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ప్రపంచంలో మనం ఎదుర్కొంటున్న సమస్యల్లో ఒకటి ధూమపానం, పొగాకు వాడకమని అన్నారు. ఒత్తిడి, వ్యక్తిగత సమస్యలు మరెన్నో కారణంగా చాలా మంది ఈ అలవాటును ఎంచుకుంటారని, ఎవరైనా సిగరెట్ తాగినప్పుడు, వారు తమను తాము మాత్రమే కాకుండా చుట్టుపక్కల వారందరికీ హాని చేస్తారని అన్నారు .పొగాకు వాడకం మానవ శరీరంపై అనేక దుష్ప్రభావాలను చూపుతుందని తెలిపారు.పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టం పై అవగాహన కలిగి అందులోని నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని, పొగాకు ఉత్పత్తుల నిషేద చట్టాల ప్రకారం బహిరంగ ప్రదేశాలలో పొగాకు సేవించడం నిషేధమని అతిక్రమించిన వారికి జరిమానాతో పాటు జైలు శిక్ష విధించే బడుతుందని అన్నారు.విద్యాలయాల చుట్టూ 100 గజముల లోపు పొగాకు సేవనం, ఉత్పత్తులపై అమ్మకం నిషేదమని, అతిక్రమించిన వారిని జరిమానా,18 సంవత్సరాల లలోపు పిల్లలకు పొగాకు ఉత్పత్తుల అమ్మకం, వారిచే అమ్మించడం నిషేదం అని, ప్రతి పొగాకు ఉత్పత్తులపై నిర్ణీత ఆరోగ్య హెచ్చరికలు ఉండవలెననీ, పొగాకు ఉత్పత్తు లో గల నికోటిన్ దాని మోతాదు సూచించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి తెలిపారు. పొగాకు ఉత్పత్తులు ధూమపానం ద్వారా గాని లేదా నోటి ద్వారా గాని ఏ విధంగా సేవించిన ప్రమాదకరం వీటి వలన క్యాన్సర్ వ్యాదికి గురి అయ్యే అవకాశం ఎక్కువని, అందుకే మన జిల్లా ప్రజలకు పొగాకు వాడకం వలన కలిగే నష్టాలను అర్థం చేసుకొని పొగాకు వాడటం అలవాటు ఉన్నవారు, పొగాకు మానేసి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కోరారు.అనంతరం వైద్యారోగ్య సిబ్బందిచే పొగాకు ఉపయోగించం అని, పొగాకు వాడకాన్ని నిరోదించుటకు ప్రేరేపిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమములో ప్రోగ్రామ్ అదికారి (ఎన్.సి.డి)డా. ఆర్. రాజమౌళి, జిల్లా కన్వీనర్ (ఐ.ఆర్.సి.ఎస్) కావేటి రాజగోపాల్, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు డా. శ్రవణ్, డా. మమత,డా.స్వప్న, యం.ఎల్.హెచ్.పి. లు, డా.అభినయ్, డా. కీర్తన, డా. స్వాతి, యస్. వెంకటేశ్వర్లు, డిప్యూటి డెమో టి. రాజేశం, తిరుపతి రెడ్డి, ఎన్.సి.డి. ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ లు, శ్రీ యం. సాంబయ్య, యం.పి.హెచ్.ఇ.ఓ లు రాగినేడు, రాఘవాపూర్ యం.ఎల్.హెచ్.పి.లు, సూపర్ వైజర్ లు, ఎఎన్ఎమ్ లు ఆశలు పాల్గొన్నారు.

## సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలి

### జిల్లా సహకార అధికారి శ్రీ మాల

పెద్దపల్లి, ప్రతినిధి మే -31 అక్షరం న్యూస్

సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలని జిల్లా సహకార అధికారి శ్రీ మాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

పెద్దపల్లి జిల్లాలో 7 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు, 3 లేబర్ కాంట్రాక్టర్ సహకార సంఘాలకు ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జూన్ 6 నుంచి 28 మధ్యలో నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు, వారి యొక్క సంబంధిత ఫంక్షన్ రిజిస్ట్రార్లు, వారి యొక్క సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ హైదరాబాద్ వారికి సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

## బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

### -జిల్లా సంక్షేమ అధికారి రవూఫ్ ఖాన్.



పెద్దపల్లి/ కమాన్పూర్/మే31/ అక్షరం న్యూస్: ఈ నెల 3 నుండి 19 వరకు నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేయాలని జిల్లా సంక్షేమ అధికారి, మండల ప్రత్యేక అధికారి రవూఫ్ ఖాన్ కోరారు కమాన్ పూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో శుక్రవారం ఏర్పాటు చేసిన అధికారులకు అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జూన్ 3 నుండి 11 వరకు ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు తో పాటు గ్రామాల్లోని అన్నీ శాఖల అధికారులు సమన్వయంతో సర్కార్ బడుల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేలా, డ్రాపౌట్స్ తగ్గించేలా కృషి చేయాలని సూచించారు. 12 వ తేది నుండి 19 వ తేది వరకు ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ విద్యార్థులకు, తల్లిదండ్రులకు సర్కార్ బడుల్లో సౌకర్యాలు వివరిస్తూ విద్యార్థులను చేర్పించేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎంపిడివో శేషయ్య సూరి, తహసీల్దార్ అరిఫోద్దీన్ లు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు పూర్తి సహాయ సహకారాలు

### పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులను సత్కరించిన జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.31/అక్షరం న్యూస్**

పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు తమ శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆకాంక్షించారు. పోలీస్ శాఖలో విధులు నిర్వర్తిస్తూ పదవీ విరమణ పొందిన ఎస్ఐ రామకృష్ణ, ఏఎస్సై సదయ్య, హెడ్ కానిస్టేబుల్ రామన్న ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. స్పెషల్ బ్రాంచ్ నందు ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న రామకృష్ణ, డీసిఆర్బీ నందు ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తున్న సద్దయ్య మరియు కొత్తగూడెం డిఎస్పీ కార్యాలయం నందు రైటర్ గా పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ రామన్న ఈ రోజుతో తమ సర్వీస్ ను ముగించుకొని పదవీ విరమణ పొందడం జరిగింది. గత 40 సంవత్సరాలుగా క్రమశిక్షణతో పోలీస్ శాఖలో పనిచేస్తూ ప్రజలకు సేవలు అందించిన ఈ ముగ్గురు అధికారులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. పదవీ విరమణ అనంతరం ప్రభుత్వం నుంచి వారికి చెందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను త్వరితగతిన అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులకు సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబాల ప్రస్తుత స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ఏ విధమైన సహాయం కావాలన్నా వెంటనే తమను సంప్రదించాలని వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు,జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, సభ్యులు శ్రీనివాసరావు, జానీ, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ అందజేత




**రామగిరి (పెద్దపెల్లి జిల్లా) మే 31 అక్షరం న్యూస్:** రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో గల సెంటినరీ కాలనీ గల జేఎన్టీయూహెచ్ ఇంజనీరింగ్ కళాశాల కి చెందిన పర్రే దిలీప్ కుమార్ 13 మార్చి 2024 రోజున వారి యొక్క మొబైల్ ఫోన్ పోయినది అని సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయగా వారి యొక్క మొబైల్ ఫోన్ను ,(వివో ఫోన్) సి ఈ ఐ ఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి తిరిగి వాటిని స్వాధీనం చేసుకొవడం జరిగినది. స్వాధీనం చేసుకున్న సెల్ ఫోను ను శుక్రవారం బాధితుని పిలిచి పోలీస్ స్టేషన్లో అందజేయడం జరిగింది. ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్న ఎడల వెంటనే అట్టి వివరాలను సి ఈ ఐ ఆర్ ఫోటోలో నమోదు చేస్తే అట్టి ఫోన్లను గుర్తించడానికి అవకాశం ఉంటుంది. అంతేకాకుండా ఎవరికైనా మొబైల్ ఫోన్లు దొరికితే వాటిని వెంటనే పోలీస్ స్టేషన్లో అందజేయగలరు అని ఎస్ఐ కే సందీప్ తెలిపారు.

## ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలి

### ప్రైవేట్ విద్యా సంస్థల్లో కౌంటర్ సేల్స్ పై చర్యలు తీసుకోవాలి... విద్యను వ్యాపారం చేసున్న ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలు బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి : యెర్రా కామేష్

**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.31 /అక్షరం న్యూస్**

ప్రైవేట్ కాలేజీలు, స్కూళ్ళలో నిభందనలకు విరుద్ధంగా కౌంటర్లు ఏర్పాటు చేసి బుక్స్, యూనిఫామ్, షూస్ లు అమ్ముతున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అధికారుల అండదండలతో ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాల వారు విద్యను వ్యాపారం చేస్తున్నారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా స్టేషనరీ వస్తువులను అమ్ముతూ అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని, సెలవు దినాల్లో క్లాస్ లను నిర్వహిస్తున్నా విద్యా శాఖ అధికారులు విద్యా సంస్థల వారు ఇచ్చే అవినీతి సొమ్ముకు ఆశపడి చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. బయట 1000 రూపాయలు ఉన్న యూనిఫాంకు 4000, 500 ఉన్న షూస్ ను 2000 వరకు వసూలు చేస్తున్నారని, పుస్తకాలను ఇష్టం వచ్చినంత వసూలు చేస్తున్నారని ఆరోపించారు. అధిక ఫీజులపై ఎవరైనా తల్లిదండ్రులు ప్రశ్నిస్తే అడ్మిషన్ క్యాన్సిల్ చేస్తామని, ఇంకో పాఠశాలలో చేర్చుకోకుండా టీసీ పై రాస్తామని బెదిరిస్తున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఫీజుల నియంత్రణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.



# ఫిట్నెస్ లేని ప్రైవేట్ స్కూల్ బస్సులకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీచేయవద్దు

## పి.డి. యస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా రవాణా శాఖ అధికారిని అఫ్రీన్ సిద్ధికి వినతి..

ఖమ్మం/ తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)

ప్రతి ఏటా మే 15లోగా స్కూల్ బస్సులకు
ఫిట్ నెస్ చేయించాల్సినా స్కూల్స్ యాజమాన్యం గడువు దాటినప్పటికి పూర్తిస్థాయిలో బస్సులకు సామర్థ్య ఫిట్నెస్ పరీక్షలు చేయించని పరిస్థితి నేడు జిల్లా కనిపిస్తుందని దానికీ ఉదాహరణ జిల్లా వ్యాప్తంగా 648 స్కూల్ బస్సు లు ఉంటే దాంట్లో ఫిట్నెస్
ఉన్న 121 అయితే ఫిట్నెస్ సర్టిఫికెట్ పొందిన బస్సు లు కేవలం 15మాత్రమే ఉన్నాయని
కావున ఫిట్నెస్ లేని బస్సు లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జరిచేయవద్దని కోరుతూ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి. డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా ట్రాన్స్పోర్ట్ అధికారి అఫ్రీన్ సిద్ధికి కి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పి డి. ఎస్. యూ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ లు పాల్గోని మాట్లాడుతూ స్కూల్ బస్ లలో ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ కిట్స్, మిడిల్ రాడ్స్ లేకుండానే పాత బస్ లకు కొత్త రంగులు అద్ది ఫిట్నెస్ తేవడం కోసం విద్యాసంస్థల యాజమాన్యం విద్యార్థి, తల్లితండ్రులను, అధికారులను మభ్యపెడుతున్నారాని వారి పై వారు ఆవేదన వ్యక్తం చేశారు...

జిల్లా లో ఫిట్ నెస్ లేని బస్సుల్లో రోజూ
వందల మంది విద్యార్థులను తరలిస్తు విద్యార్థుల జీవితలతో చెలగాటం ఆడుతున్నారని
దానికి నిదర్శనమే మొన్న కాకతీయ, బస్సు రఘునాథపాలెం మండలం లో ప్రైవేట్
స్కూల్ ల బస్సు లు ఆక్సిడెంట్ లు
కావడమే అని ప్రైవేట్ స్కూల్ బస్సు ల యాజమాన్యం పై వారు మండిపడ్డారు..
జిల్లాలో కొన్ని బడా ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం ఫిట్నెస్ లేని స్కూల్ బస్సుల నడుపుతూ విద్యార్థి తల్లిదండ్రుల దగ్గర నుండి కిలోమీటర్ల పేరుతో 30వేల నుండి 50వేల రూపాయల వరకు ఫీజులు వసూళ్లకు పాల్పడుతున్నా కూడా జిల్లా విద్యా శాఖ
మరియు రవాణా శాఖ అధికారులు పట్టించు కోవడం లేదని అధికారులపై వారు ఆవేదన



వ్యక్తం చేశారు..కావున ఫిట్నెస్ లేని స్కూల్ బస్సు లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ ను జిల్లా రవాణా శాఖ అధికారులు జరిచేయవద్ద ని ఒకవేళ ఫిట్నెస్
లేని స్కూల్ బస్సు లకు ఫిట్నెస్ సర్టిఫికెట్ జారీ చేయడం వలన ఏదైనా అనుకోని ప్రమాదం జరిగితే జిల్లా రవాణా అధికారులు బాధ్యత వహిస్తారా లేక ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం బాధ్యత వహిస్తుందా అని వారు వారిని ప్రశ్నించారు..వినతి పత్రానికి స్పందించినా జిల్లా రవాణా శాఖ అధికారి అఫ్రీన్ సిద్ధిక్ అధికారి

అర్. టి. ఓ రుల్స్ కి విరుద్ధం గా కాని ఫిట్నెస్ సర్టిఫికెట్ లేని స్కూల్ బస్సు లు రోడ్లపై నడుపుతున్నప్పుడు పి. డి. ఎస్. యూ బృందం స్పందించి వెంటనే అ బస్సుల యొక్క నెంబర్ మరియు స్కూల్ బస్సు నేమ్స్ మాకు తెలియజేయండిని వెంటనే అ స్కూల్ బస్సు లను సిజ్ చేస్తామన్నారు..ఈ కార్యక్రమం లో పి.డి. యస్. యూ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తిప్పరపు. లక్ష్మణ్, నాయకులు కరుణ్, స్టాలిన్, వినయ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు. .

# రిటైర్మెంట్ రోజే పెన్షన్ మంజూరు పత్రాలు అందించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్.రాములు, కలెక్టరేట్ దఫేదర్ జి.మల్లేశం పదవి విరమణ కార్యక్రమం

పెద్దపల్లి, ప్రతినిధి మే -31 అక్షరం న్యూస్

శుక్రవారం రిటైర్మెంట్ పొందిన సమీకృత జిల్లా కలెక్టర్ దఫెదారుకు పెన్షన్ మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అందించారు.

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో పదవి విరమణ పొందిన రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్.రాములు, కలెక్టరేట్ దఫేదర్ జి.మల్లేశం లకు నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ గా సిహెచ్ రాములు అందించిన సేవలు ప్రశంసనీయమని, అనేక ఒత్తిడులను తట్టుకొని ప్రశాంతంగా విధులు నిర్వహించి అనేక ప్రభుత్వ లక్ష్యాలను విజయవంతంగా పూర్తి చేసి ప్రభుత్వానికి అనేక శాశ్వత ఆస్తులను నిర్మించారని కలెక్టర్ తెలిపారు.

రెవెన్యూ శాఖలో దఫెదారుగా మల్లేశం తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించారని, కొత్తగా వచ్చే అధికారులకు క్షేత్రస్థాయిలో పరిస్థితులను క్లుప్తంగా వివరిస్తూఅధికారుల విధి నిర్వహణలో తన సహకారం అందించారని కలెక్టర్ తెలిపారు.

మనం ఉద్యోగంలో చేరినప్పుడే మన పదవి విరమణ తేదీ నిర్ణయించ బడుతుందని, ఇన్ని సంవత్సరాల పాటు ప్రభుత్వానికి, ప్రజలకు అందించే సేవలను గుర్తించి సిబ్బందికి, వారి కుటుంబ సభ్యులను ఘనంగా సన్మానించుకునేందుకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్న సిబ్బందికి కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు.

లిఅదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ,లి నేడు పదవి విరమణ పొందుతున్న సిబ్బంది సి.హెచ్.రాములు, మల్లేశంతో తనకు 25 సంవత్సరాల పరిచయం ఉందని, మల్లేశం మొదటి నుంచి చాలా నిజాయితీతో, దర్పంతో పని చేశారని, దఫేదర్ గా అతను పని చేసిన ప్రతి అధికారి వద్ద సిన్సియర్ గా పని చేశాడని, కార్యాలయంలో జరిగే అంశాలను బయటకి రానీయకుండా గోప్యత పాటించేవాడని అదనపు కలెక్టర్ తెలిపారు.

రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ గా సి.హెచ్. రాములు తన విధులను కట్టుదిట్టంగా నిర్వహించి విజయవంతంగా ఎటువంటి రిమార్కులు లేకుండా పదవి కాలం పూర్తి చేశారని అన్నారు.

నేటితో పదవీ కాలం పూర్తిచేసుకొని పదవి విరమణ పొందుతున్న సి.హెచ్.రాములు, మల్లేశం వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జీవనం గడపాలని, భగవంతుడు వారికి మంచి ఆరోగ్యం, ప్రశాంతత కల్పించాలని కోరుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.

లిలిస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ మాట్లాడుతూ,లి రోడ్లు, భవనాల శాఖ కార్యనిర్వహణ ఇంజనీర్ సి.హెచ్. రాములు విధి నిర్వహణలో వచ్చే సమస్యలకు త్వరగా స్పందించి వాటిని



పరిష్కరించేందుకు కృషి చేసేవారని అన్నారు. ఓపికగా పనిచేస్తూ ఆశించిన ఫలితాలు సాధించే వారని అన్నారు. రెవెన్యూ శాఖలో అనేక అధికారుల దగ్గర దఫెదర్ గా మల్లేశం విధులను పక్కాగా నిర్వహించారని అదనపు కలెక్టర్ తెలిపారు.

పదవి విరమణ పొందిన తర్వాత సిహెచ్ రాములు మల్లేశం వారి కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా గడపాలని, మంచి ఆరోగ్యంతో ఉండాలని అదనపు కలెక్టర్ ఆకాంక్షించారు.

పదవి విరమణ పొందిన లిఆర్%డ%బీ కార్యనిర్వహణ ఇంజనీర్ సిహెచ్. రాములు మాట్లాడుతూ,లి రోడ్లు భవనాల శాఖ లో కలెక్టర్ గైడెన్స్ తో ప్రభుత్వ లక్ష్యాలను పూర్తి చేసేందుకు తన వంతు కృషి చేయడం జరిగిందని అన్నారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ నిర్మాణం శంకుస్థాపన దశ నుంచి దాన్ని పూర్తి చేసి ఇదే భవనంలో పదవి విరమణ పొందడం సంతోషంగా ఉందని తెలిపారు. విధి నిర్వహణలో తన విధులను సక్రమంగా నిర్వహించడంలో సహకరించిన ఉన్నతాధికారులకు, తోటి సిబ్బందికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

లిలిపదవి విరమణ పొందుతున్న దఫేదారు మల్లేశం మాట్లాడుతూ,లి 1982 జనవరి 1న ప్రభుత్వంలో విధులకు చేరడం జరిగిందని, గత 42 సంవత్సరాల కాలంగా విధులు నిర్వహిస్తున్నానని అన్నారు.

తహసీల్దార్ నుంచి కలెక్టర్ వరకు వివిధ స్థాయి అధికారుల వద్ద విధులు నిర్వహించడం జరిగిందని, నలుగురు సీఎంల వద్ద కూడా డిప్యూటేషన్ లో విధులు నిర్వహించడం జరిగిందని అన్నారు.

అనంతరం రెవెన్యూ శాఖలో పదవీ విరమణ పొందుతున్న దఫెదారుకు జిల్లా కలెక్టర్ పెన్షన్ మంజూరు పత్రాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఆదిరెడ్డి, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి,జిల్లా రవాణా శాఖ అధికారి పి.రంగారావు, జిల్లా మత్స్యశాఖ అధికారి, డి.ఆర్.డి. ఓ. రవీందర్, సి.పి. ఓ. రవీందర్, పదవీ విరమణ పొందుతున్న సిబ్బంది కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# తల్లాడ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ బదిలీ.. మేనేజర్ ను సన్మానించిన వర్తకులు





ఖమ్మం/తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)

తల్లాడ ఎస్బిఐ మేనేజర్ సేవలు ప్రశంసనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు. తల్లాడ లో శుక్రవారం బదిలీపై ఖమ్మం మెయిన్ బ్రాంచ్ కి వెళ్తున్న తలాడ బ్రాంచ్ మేనేజర్ షేక్ ఇబ్రహీం ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ గత 22 నెలలుగా తల్లాడ బ్రాంచ్ పరిధిలో ఆయన విశిష్ట సేవలు అందించారని కొనియాడారు. తల్లాడ బ్రాంచ్ పరిధిలో 4 వేలు ఇన్సూరెన్స్ లు చేర్పించడంలో బ్యాంక్ మేనేజర్, సిబ్బంది కృషి అమోఘమన్నారు. విధి నిర్వహణలో మేనేజర్ తల్లాడ బ్రాంచ్ కి పేరు తెచ్చే విధంగా పనిచేశారన్నారు. రైతులకు, ఎస్ హెచ్ జి గ్రూపులకు, వ్యాపారులకు సకాలంలో రుణాలు అందించి వారి మన్ననలను పొందారన్నారు.
ఈ సందర్భంగా మేనేజర్ను పూలమాలలు శాలూవాలతో ఘనంగా సన్మానించారు.
ఈ కార్యక్రమంలో వ్యాపారులు దారా విష్ణు మోహన్ రావు, దారా శ్రీనివాసరావు, కర్నాటి లక్ష్మారెడ్డి, వెచ్చ సుధాకర్, వైరా జెడ్పిటిసి నంబూరు కనకదుర్గ, సుధా నాగేశ్వరరావు,
వైరా మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ధూపాటి భద్రరాజు, బెల్లంకొండ ఆంజనేయులు, పులబాల వెంకటేశ్వర్లు, వేమిరెడ్డి వెంకట్ నారాయణ రెడ్డి, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఖానాపూర్ లోఘనంగా హనుమాన్ ఇరుముడి మహెూత్సవం

వరంగల్ జిల్లా/ ఖానాపురం మండలం/ మే 31 అక్షరం న్యూస్/ఖానాపురం:మండల రోజులు దీక్ష పూర్తి చేసుకున్న హనుమాన్ మాలాదారులు శుక్రవారం ఇరుముడి మహెూత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు.ఖానాపురం మండల కేంద్రంలో హనుమాన్ భక్తులు మాలాధారణతో మండల దీక్ష పూర్తి చేసుకున్న భక్తులు మాల విరమణ సందర్భంగా గ్రామంలోని శ్రీ కోదండ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రధాన అర్చకులు పర్వతపు శివప్రసాద్ శాస్త్రి ఆధ్వర్యంలో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మాలదారుల ముగింపు సందర్భంగా ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. హనుమాన్ మాలాదారుల కుటుంబ సభ్యులు,భక్తులు భక్తిశ్రద్ధలతో ఇరుముడి మహెూత్సవ వేడుకలో పాల్గొని భక్తిని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వాములు కొత్తపల్లి వెంకటేశ్వర్లు,వడ్డె వెంకటేష్,ఎల్లబోయిన అశోక్, గుండ్ల పెల్లి సాయి,కొండూరి బిక్షపతి,నూనెల కుమారస్వామి,అక్కినపల్లి యాకా చారి,తౌడోజు రాము,తూనం నాగరాజు,నాగేల్లి అనిల్,పుల్లూరి భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.




# నార్సింగి మున్సిపల్ కొత్త చైర్పర్సన్గా ఎన్నికైన నాగపూర్ణశ్రీనివాస్.

## వైస్ చైర్మన్గా విజయ్బాబు నియామకం.

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 31 / అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపల్ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాణంలో కాంగ్రెస్ కౌన్సిలర్లు విజయం సాధించారు. ఈ మేరకు శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. మున్సిపల్ పరిధిలో మొత్తం 18 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో 14 మంది కౌన్సిలర్లు ఏకపక్షంగా తమ ఓట్లను వేశారు. నార్సింగి మున్సిపల్ కొత్త





చైర్పర్సన్గా నాగపూర్ణశ్రీనివాస్ను కౌన్సిలర్లు ఎన్నుకున్నారు. అలాగే వైస్ చైర్మన్గా విజయ్బాబు ఎన్నికైయ్యారు. ఎన్నుకోబడిన చైర్ పర్సన్, వైస్ చైర్మన్లు రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్రెడ్డి సమక్షంలో ప్రమాణస్వీకారం చేయించారు. ఈ ప్రమాణ స్వీకారంలో మాజీ చైర్మన్, వైస్ చైర్మన్తో పాటు మరో ఇద్దరు కౌన్సిలర్లు గౌహాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన చైర్పర్సన్, వైస్ చైర్మన్లను రాజ్యసభ సభ్యులు అనిల్కుమార్యాదవ్, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సంస్థ చైర్మన్ జ్ఞానేశ్వర్ముదిరాజ్, ముంగి జైపాల్రెడ్డి, ఆశోక్యాదవ్ తదితరులు కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.
ప్రతి వార్డును అభివృద్ధి పరుస్తా%-%నూతన చైర్పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్.



నార్సింగి మున్సిపల్ పరిధిలో పెండింగ్లో ఉన్న ప్రతి సమస్యను త్వరితగతిన పూర్తి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. కొత్తగా చైర్పర్సన్గా బాధ్యతలు చేపట్టిన అనంతరం ఆమె విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. నార్సింగి మున్సిపల్కు కావాల్సిన అన్ని సదుపాయాలను దక్కించుకుంటామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా చూస్తామన్నారు. ఆరు గ్యారెంటీలను ప్రతి ఇంటికి అందిస్తామన్నారు. నార్సింగి మున్సిపల్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తమవంత బాధ్యతగా పని చేస్తామన్నారు. మున్సిపల్ పరిధిలోని 18 మంది కౌన్సిలర్లను కలుపుకోని ముందుకు సాగుతామన్నారు. ప్రతి వార్డు అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తామని సూచించారు.

## ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐను ఘనంగా సన్మానించిన పోలీస్ కమిషనర్..



**ఖమ్మం/ తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)**
ఉద్యోగ విరమణ పొందిన ఏఆర్ ఎస్ఐ యండీ.గౌష్ పాషా ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖ కు ఎనలేని సేవలతో పోలీస్ అధికారుల మన్ననలు పొందారని కొనియాడారు. రిటైర్ మెంట్ తన వృత్తికే, కాని తన వ్యక్తిత్వానికి కాదని, మీ విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. శాఖపరంగా రావలసిన బెన్ఫిట్స్ త్వరితగతిన అందిచేలా చర్యలు తీసుకుంటమన్నారు. ఈ కార్యక్రమంలో
ఆర్ ఐ కామరాజు, పోలీస్ అసోసియేషన్ వేంకటేశ్వర్లు,మోహన్ రావు, పంతులు,
ఏఆర్ ఎస్ఐ సంగయ్య పాల్గొన్నారు.

## ముల్కనూర్ ప్రజా గ్రంథాలయానికి పుస్తకాల వితరణ



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 31(అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ ప్రజా గ్రంథాలయానికి ఉస్మానియా యూనివర్సిటీ రిటైర్డ్ ప్రొఫెసర్ లక్ష్మణరావు, సిటీ లైబ్రరీ సెక్రెటరీ రవికుమార్, గుండ్రంపల్లి శ్రీనివాసులు ప్రభుత్వ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను శుక్రవారం గ్రంథాలయానికి వితరణగా అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రంథాలయాలను సందర్శిస్తూ, తమకు తోచిన పుస్తకాలను గ్రంథాలయాలకు అందిస్తున్నామని వారు తెలిపారు. వారి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా 12 గ్రంథాలయాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందులో డాక్టర్ ఎదులాపురం తిరుపతి, విద్యార్థులు ఉన్నారు.

## ఎన్టిపిసిలో బాలిక సాధికారత మిషన్ ఘనంగా జరిగిన ముగింపు ఉత్సవాలు





**జ్యోతి నగర్ మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
ఎన్టిపిసి పేమెంట్ టౌన్షిప్ లోని కాకతీయ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం రాత్రి బాలిక సాధికారత మిషన్ ముగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరుకాగా ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు జనరల్ మేనేజర్లు అతిథులుగా హాజరయ్యారు. గత నెల రోజులుగా శిక్షణ పొందిన బాలికలు ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను రామగుండం సి పి ఎన్టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సందర్శించారు. ఐ ఎన్ టి ఎస్ సి ఎస్ బి సి సభ్యులు బాబర్ సలీం భాష గుర్తింపు వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య అధికారుల సంఘం అధ్యక్షుడు నాయుడు ఈజీ ఎం ఇచ్చారు విజయ్ కుమార్ సిగ్దర్ ఎగ్జిబిషన్ తిలకించారు అనంతరం బాల బాలికల సంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి సిపి శ్రీనివాసులు జ్యోతి ప్రజ్వలనతో ప్రోగ్రాం ప్రారంభమైంది ఎన్ టి పి సి సి ఎస్ ఆర్ అధికారులు బాలికా సాధికారత మిషన్ 2024 నివేదిక సమర్పించారు వివిధ క్రీడలు ఆటపాటల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు ఈ సందర్భంగా సిపి శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్టిపిసి నిర్వహించిన ఈ శిబిరం ఎంత ఉపయోగపడుతుందని అన్నారు ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలల బాలికలను ఎంపిక చేసి వారికి 45 రోజుల పాటు శిక్షణ ఇవ్వడం వారి జీవితాలకు ఒక మార్గదర్శకంగా ఉంటుందని ఆయన కొనియాడారు ఎన్టిపిసి చేసిన కృషిని అభినందించారు ఈ కార్యక్రమంలో బాలికల తల్లిదండ్రులు అధికారులు పాల్గొన్నారు



## పేద కుటుంబాల సేవలో -పేరం కిషన్

### -ఇద్దరు నిరుపేద కుటుంబాలకి కలిపి పది వేల రూపాయలు అందించిన పేరం కిషన్ కుటుంభ సభ్యులు



**చొప్పదండి /కరీంనగర్, మే 31(అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల ము లోని రాగంపేట గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన తునికి జలందర్ అనారోగ్యం తో ఇటీవల మరణించారు. ఇతనికి భార్య, కుమారుడు, కూతురు ఉన్నారు. అలాగే గ్రామానికి చెందిన దీకొండ మహేందర్ 11రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించాడు. ఇతనికి భార్య, ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు..ఈ నిరుపేద కుటుంబాలకి తనవంతుగా రాగంపేటకు చెందిన క్రి. శే పేరం గంగమ్మ పేరం-బక్కయ్య ల జ్ఞాపకార్థం వారి కుమారుడు పేరం కిషన్ రాగంపేట తాజా మాజీ గ్రామ సర్పంచ్ మామిడి లత -రాజేశం ల ఆధ్వర్యంలో,కుటుంబ సభ్యులు తమ్ముడు పేరం సత్యనారాయణ- జయలక్ష్మి, కుమారుడు-కోడలు పేరం సురేందర్-సౌజన్య, కూతుర్లు అనురాధ, అన్నపూర్ణ, అరుణ, సంధ్యరాణి,మరదలు:రాజేశ్వరి,కుమారుడు -కోడలు:గోపిక్రిష్ణ -సాకేత. కుటుంబ సభ్యుల అందరి సమక్షంలో ఈ మరణించిన నిరుపేదలైన కుటుంబానికి అయిదు వేల రూపాయలు చొప్పున ఇరు కుటుంబాలకి కలిపి 10000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. సందర్భంగా మాజీ సర్పంచ్ మామిడి లత రాజేశం మాట్లాడుతూ ఇప్పటివరకు 12 నిరుపేద కుటుంబాలకు ఆయన ఆర్థిక సహాయాన్ని అందించారని కిషన్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు సింగిల్ విండో డైరెక్టర్ గజ్జల శంకర్, పేరం శివయ్య,దీకొండ ప్రభాకర్,రమేష్, గజ్జెల సంపత్,తునికి లక్ష్మి,దీకొండ దుర్గమ్మ, ప్రవళిక, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## వడ దెబ్బతో లారీ డ్రైవర్ మృతి

**-బసంత్ నగర్ నుంచి చొప్పదండి కి సిమెంట్ లోడ్**
**-తీసుకువచ్చిన లారీ డ్రైవర్ జాకీర్ హుస్సేన్ వడదెబ్బతో మృతి**
**-ఎండ వేడికి తట్టుకోలేక చల్లని నీళ్లు తాగినలారీ డ్రైవర్ ఆకస్మికంగా మృతి**





**చొప్పదండి/ కరీంనగర్,మే 31(అక్షరం న్యూస్ )**
కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో శుక్రవారం రోజున మధ్యాహ్నం వడదెబ్బతో మధ్యప్రదేశ్ కి చెందిన లారీ డ్రైవర్ మృతి చెందినాడు.వివరాలలోకి వెళ్తే మధ్యప్రదేశ్ కి చెందిన లారీ డ్రైవర్ జాకీర్ హుస్సేన్ బసంత్ నగర్ నుంచి చొప్పదండి కి సిమెంట్ లోడ్ ని శుక్రవారం మధ్యాహ్నం తీసుకువచ్చాడు. ఎండకు దాహం వేయటం తో రోడ్డు పక్కకి లారీ ఆపుకుని రోడ్డు ప్రక్కన ప్రదేశం లో వాటర్ తాగుతూ కుప్పకూలి పడిపోయి మృతి చెందినాడు.మృతిని మరణం విషయం గూర్చి పోలీసులు మృతిని కుటుంబీకులకు సమాచారం ఇవ్వటం తో సాయంత్రం కి మృతుని కుటుంబీకులు చొప్పదండి కి చేరుకొని మృతదేహన్ని వారి స్వస్థలానికి తీసుకువెళ్లారు.అకస్మాత్తుగా వడ దెబ్బతో లారీ డ్రైవర్ మృతి చెందిన సంఘటన మధ్యాహ్నం నుంచే చొప్పదండి పట్టణంలో సోషల్ మీడియాలో పోస్టు చేసినారు. రోడ్డు పక్కనే డ్రైవర్ మృతి చెందటం ఈ విషయం సోషల్ మీడియా లో రావటాన్ని చూసి సాయంత్రం సంఘటన స్థలానికి చాలా మంది వచ్చి మృత దేహాన్ని చూసారు.గత పది రోజులుగా చొప్పదండి పట్టణం, మండలం లో ఎండ తీవ్రత చాలా ఎక్కువ ఉండటం వలన ప్రజలు ఎవరూ దాదాపు బయటకి రావట్లేదు. రాబోయే నాలుగు రోజులు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ వారు చెపుతున్నందున ప్రజలుబాగా వడ దెబ్బతో లారీ డ్రైవర్ మృతి

## ఓదెలలో అగ్నిప్రమాదంలో మామిడి తోట దగ్ధం



**ఓదెల /పెద్దపల్లి. మే 31(అక్షరం న్యూస్ )**
ఓదెల గ్రామ శివార్లో గుర్తుతెలియని వ్యక్తి తన పొలంలో వరి కొయ్యలకు నిప్పు పెట్టిన తరుణంలో విపరీతంగా గాలి సోకడం వల్ల గ్రామానికి చెందిన అల్లం సతీష్ అనే రైతు మామిడి తోట వేపుగా పెరగడంతో దాన్ని కొత్త చిగురు రావడం కోసం తోటను మండలు నరికివేసి ఉన్న కొమ్మలకు అంటుకొని దాదాపు రెండెకరాల మామిడి తోట మొదలు పూర్తిగా కాలిపోగా మంట దహనంలా వ్యాపించడంతో వెంటనే రైతు పెద్దపల్లి ఫైర్ స్టేషన్ ఫోన్ చేయగా ఫైర్ ఎస్సై శ్రీనివాస్ ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలు అదుపు చేయడం జరిగిందని ఎస్సై శ్రీనివాస్ తెలిపారు ఈ సందర్భంగా రైతు అల్లం సతీష్ మాట్లాడుతూ ఎవరో గుర్తుతెలి వ్యక్తి చేసిన పనికి మామిడి తోట రెండు ఎకరాల పూర్తిగా కాలిపోవడం జరిగిందని లక్షల నష్టం వాటిలిందని ఆవేదన వ్యక్తం చేశారు వెంటనే ప్రభుత్వం ఆదుకొని ఏదైనా ఆర్థిక సాయం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు కోరారు ఈ సందర్భంగా ఫైర్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాలలో రైతులు వరి కోయకాలు కాలబెట్టడం కోసం ఎక్కువ మొగ్గు చూపుతున్నారని దీంతోటి ప్రమాదాలు జరుగుతున్నాయని రైతులు ప్రజలు ఇలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని ఒక వర్షం పడేగాక ఎలాంటి గడ్డికి నిప్పు పెట్టకూడదని తెలిపారు



## ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలి...

**అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**



**ఖమ్మం /తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)**
ధరణి పెండింగ్ ఫైళ్ల పరిష్కారం వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ నుండి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ అధికారులతో ధరణి, రిజిస్ట్రేషన్ పెండింగ్ పై అదనపు కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్ అప్లోడ్ ప్రక్రియ లో వేగం పెంచాలన్నారు. తహాశీల్దార్లు ఫిజికల్ ధరణి ఫైళ్లను అప్లోడ్ చేస్తే, ఆర్డీవోల లాగిన్ కు వస్తాయని, ఆర్డీవోలు పరిశీలించి అదనపు కలెక్టర్ కు సమర్పించాలని అన్నారు. పెండింగ్ స్లాట్ల పరిష్కారం పూర్తి చేయాలన్నారు. జూన్ 7న జిల్లా కలెక్టర్, ధరణి ఫిజికల్ ఫైళ్ల ఆన్లైన్, పెండింగ్ రిజిస్ట్రేషన్ స్లాట్ల పై సమీక్ష నిర్వహించనున్నారని, ఆలోగా పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, జిల్లాలోని తహాశీల్దార్లు పాల్గొన్నారు.

## భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం చేపట్టాలి..

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**





**ఖమ్మం /తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)**
భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అన్ని సదుపాయాలతో ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వైద్య విద్యా సంచాలకులు డా. ఎన్. వాణి తో కలిసి ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ వైద్య కళాశాల శాశ్వత భవనాలకు ఖమ్మం అర్బన్ మండలం బల్లెపల్లి, రఘునాథపాలెం గ్రామాల్లో సుమారు 43 ఎకరాల స్థలం గుర్తించామన్నారు. భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా, ఆదర్శ కళాశాలగా తీర్చిదిద్దాలని ఆయన అన్నారు. నిర్మాణ ప్లాన్ లో కళాశాల భవనాలు, విద్యార్థుల హాస్టల్ భవనాలు, అధ్యాపకుల క్వార్టర్స్ నిర్మాణం, హైవే కు కళాశాల ప్రధాన భవనం పేసింగ్ వుండి, విజుబుల్ గా ఉండేట్లు ప్లాన్ చేస్తున్నట్లు తెలిపారు. స్థలం సమస్య లేదని ఆయన అన్నారు.
ఈ సమావేశంలో అదనపు వైద్య విద్య సంచాలకులు డా. విమల థామస్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డా. ఎల్. కిరణ్ కుమార్, డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా. బి. కిరణ్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్ గోపాల్, ఖమ్మం అర్బన్ మండల తహాశీల్దార్ సిహెచ్. స్వామి, అధికారులు తదితరులు ఉన్నారు.



# సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలి...

**కల్తీ విత్తనాలు,ఎరువులు విక్రయించే కంపెనీలపై చర్యలు తీసుకోవాలి...**
**ఏఐకేఎమ్ఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా...**

మహబూబాబాద్/కేసముద్రం/మే31/అక్షరం న్యూస్:-
సంక్షోభంలో ఉన్న రైతాంగాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని,కల్తీ విత్తనాలు ఎరువులు విక్రయించే కంపెనీలపై చర్యలు తీసుకోవాలని ఏఐకేఎమ్ఎస్ మండల అధ్యక్షుడు బట్టు నగేష్ అన్నారు.శుక్రవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐకేఎమ్ఎస్ మండల అధ్యక్షులు బట్టు నగేష్,ఏఐకేఎమ్ఎస్ మండల కార్యదర్శి కొట్టం అంజయ్య మాట్లాడుతూ...
అఖిల భారత రైతు కూలీ సంఘం(ఏఐకేఎమ్ఎస్ ) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా కల్తీ విత్తనాలు ఎరువులు అమ్మే కంపెనీలపై చర్యలు తీసుకోవాలని, రుణమాఫీ తక్షణమే అమలు చేయాలని,పండించిన అన్ని రకాల ధాన్యాలకు 500 రూపాయలు బోనస్ చెల్లించాలని డిమాండ్ చేశారు.లాభాలే లక్ష్యంగా పనిచేసే ప్రైవేటు విత్తన కంపెనీలు రైతాంగానికి కల్తీ విత్తనాలు,నాణ్యతలేని విత్తనాలు అధిక ధరలకు అంటగడుతున్నారని అన్నారు.ప్యాకెట్ ధర 864 ఉండగా 1500 నుంచి 2000 వరకు అమ్ముతున్నారని ఇట్లా అమ్మే వారిపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు గైకొనలేదని అన్నారు.లక్షలు ఖర్చు పెట్టి మిర్చి పత్తి వరి పంటలు పండిస్తున్న రైతులకు పెట్టిన పెట్టుబడి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మూలిగే నక్కపై తాటి పండు పడ్డ చందంగా రైతాంగం ఆత్మహత్యలు చేసుకుంటుండగా పాలకవర్గాలు చోద్యం చూస్తున్నారని మండిపడ్డారు.రాష్ట్ర ప్రభుత్వం 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని చెప్పి రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు 15 నాటికి అమలు చేస్తామని చెప్పడం సరికాదన్నారు.ఈసారి వర్షాలు పడ్డాయని ఋతుపవనాలు ముందుగానే వచ్చే విధంగా ఉన్నాయని రెండు లక్షల రుణమాఫీ జూన్లో చేయడం వలన రైతుల సమస్యలు పరిష్కారం కావడానికి వీలవుతుందన్నారు.మాట తప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాలన సరిగా లేదని విమర్శించారు.బ్యాంకు రుణాలు ఈ సీజన్లో వెంటనే ఇవ్వాలని ఇస్తే రైతులు ముందస్తుగా ఎరువులు విత్తనాలు కొనుగోలు చేస్తారని అన్నారు.రైతు లేనిదే రాజ్యం లేదని చెప్పే పాలకులు రైతులను నిండా ముంచుతున్నారని ఏ పాలకులైన ఒకే చెట్టు కొమ్మలని ఒకే నీటి కొంగలన్నారు.బహుళ జాతి కంపెనీలు, కార్పొరేట్ కంపెనీల అడుగులకు మడుగులొత్తుతున్నారని విమర్శించారు.కార్పొరేట్ కంపెనీల మీద




ఉన్న శ్రద్ధ రైతాంగం మీద లేకపోవడం సోచనీయమని,రైతాంగానికి అవసరమైన అన్ని రకాల నాణ్యమైన విత్తనాలను 75% సబ్సిడీపై ప్రభుత్వమే సరఫరా చేయాలని,క్రిమిసంహారక మందుల్లో కల్తీని అరికట్టాలని,సమగ్ర పంటల బీమా పథకాన్ని రూపొందించి అమలు చేయాలని వ్యవసాయ పరికరాలను 75% సబ్సిడీపై రైతులకు అందించాలని వారన్నారు.పంటల ప్రణాళికను తయారు చేసి అన్ని పంటలకు ముందుగానే మద్దతు ధరలను,బోనసును ప్రకటించాలని కనీసం మద్దతు ధర,రుణ విముక్తి చట్టాలను పార్లమెంటు ఆమోదించాలని,తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు బెజ్జంకి బ్రహ్మచారి,అంబటి నాగమల్లు,వాంకుడొతు హథిరాం,బండి రాజు,డి రాజు, కొమురయ్య,కొమ్మనబోయిన మల్లయ్య,వీరయ్య ఓరుగంటి కృష్ణ,బెల్లి మురళి,దాసరి రాములు,లాదళ్ళ సారయ్య తదితరులు పాల్గొన్నారు...

# తల్లాడ సొసైటీలో పచ్చి రొట్ట విత్తనాల పంపిణీ విధానాన్ని పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారిని

**పచ్చిరొట్ట విత్తనాలు జిల్లాకు సమకూర్చడం జరిగిందని రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు...**
**జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల**



**ఖమ్మం/ తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)**
తల్లాడ మండలంలోని తల్లాడ సొసైటీ నందు పిల్లిపెసర్ల ను బ్లాక్ మార్కెట్ లో తరలిస్తున్న సొసైటీ సిబ్బంది అని వివిధ పత్రికలలో, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా వస్తున్న వార్తలను అనుసరించి జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల స్పందించారు. ఇట్టి విషయమై జిల్లా కలెక్టర్ ఆదేశాల అనుసారం సహాయ రిజిస్ట్రార్, సత్తుపల్లి వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులతో కలిసి విచారణ చేయడం జరిగినదని తెలిపారు. అందులో భాగంగా వ్యవసాయ శాఖ తరపున విస్తరణ అధికారుల ద్వారా పెర్మిట్లు ఇచ్చినట్లు 220 సంచులు, 44 క్వి లకు సంబంధించిన ఈ నెల 29న చివరి పెర్మిట్ ఇవ్వడం జరిగినదని, ఇలా ఇచ్చిన పెర్మిట్ లకు సంచులు సొసైటీ వారు " ఇష్యూ బ్యాగ్ " ద్వారా డబ్బులు



తీసుకొని అందుకు అనుగుణంగా సంచులు ఇవ్వడం జరుగుతుందని ఆమె అన్నారు. తల్లాడ పిఏసీఎస్ సిఇఓ, నుండి అందిన లేఖ ప్రకారం హమాలీలు వారికి కావలసిన సంచులు పెర్మిట్ లు తీసుకోకుండా దాచుకోవడం వలన గొడవ జరిగినట్లు, తర్వాత ఆయన హమాలీలకు అడ్డు చెప్పి, అట్టి సంచులను ఆయా రైతులకు అందజేసినట్లు ఆమె తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారుల నిర్లక్ష్యం కాని, నిబంధనలు ఉల్లంఘించడం, విత్తనాలు దాచడం, తరలించడం కానీ జరగలేదని వ్యవసాయ అధికారిణి తెలిపారు. జిల్లాలో కావలసిన పచ్చి రొట్ట విత్తనాలు జిల్లాకు సమకూర్చడం జరుగుతుందని, రైతులెవ్వరు ఆందోళన చెందవద్దని జిల్లా వ్యవసాయ అధికారిణి తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏడిఏ యు నరసింహారావు, మండల వ్యవసాయ శాఖ అధికారి ఎండి తాజుద్దీన్, సీఈఓ, ఏఈ ఓలు ఎస్ కె. నాగుల మేరా గురుమూర్తి, శివకుమార్, త్రివేణి, హసీనా బేగం, నాగేశ్వరరావు, సొసైటీ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గంలో ఉత్కంఠ కలిగించే హొరాహొరిపోరు

## వెయ్యిలోపు మెజార్టీ... బిజెపి దే పై చేయి అంటున్న విశ్లేషకులు





జ్యోతి నగర్ మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పెద్దపల్లి పార్లమెంటు నియోజకవర్గం లో అనూహ్య ఫలితాలు వెలబడుతున్నాయా.. అంటే అవునని అంటున్నారు చాలామంది. ఎన్నికలకు ముందు మూడో స్థానంలో ఉన్న బిజెపి ఎన్నికల సమయంలో ఎవరు ఊహించని విధంగా ఒక్కసారి దూసుకొచ్చింది. ఎన్నికలవేళ అనేకమంది బిజెపికి ఓటు వేసామని చెప్పుకుంటున్నారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బిజెపి సాలిడ్ ఓట్లు సాధించినట్లు తెలుస్తోంది. ఎన్నికలవేళ బిజెపి కాంగ్రెస్ మధ్య హొరాహొరీగా పోరు జరిగినట్టు భావిస్తున్నారు. బిజెపి అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకి మధ్య కేవలం 1000 ఓట్లలోపే మెజార్టీ ఉంటుందని భావిస్తున్నారు. టిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ మూడో స్థానంలో ఉండే అవకాశం ఉంది. ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ అందరి ఎమ్మెల్యేలు ప్రచార కార్యక్రమాలను తన భుజస్కందాలపై వేసుకున్నప్పటికీ ఓటర్లు మాత్రం పెద్ద ఎత్తున బిజెపి వైపే మొగ్గు చూపినట్టు తెలుస్తుంది. ఈ నియోజకవర్గంలో ఉన్న రెండు లక్షలకు పైచిలుకు నే త కానీ ఓటర్లు.. మాలలకు వ్యతిరేకంగా మాదిగ ఓటర్లు సాంప్రదాయ బిజెపి ఓట్లతో పాటు ఈసారి మోదీ హవా లో యువత పెద్ద ఎత్తున బిజెపి వైపు నిలబడ్డారని సమాచారం టిఆర్ఎస్ ఓటర్లు కూడా చివరికి బిజెపి వైపు ఓటు వేసినట్టు సమాచారం. పెద్దపల్లి నియోజకవర్గంలో కేసీఆర్ పర్యటన అనంతరం పుంజుకున్న భారత రాష్ట్ర సమితికి ఎన్నికల సమయానికి డీలపడ్డట్టు సమాచారం. గ్రామాల్లో కూడా హనుమాన్ భక్తులు అయోధ్య రామాలయ ప్రభావం పెద్ద ఎత్తున కనిపించిందని తెలుస్తుంది. ఇకపోతే కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యేల ప్రభావంతో పడిన ఓట్లు పారిశ్రామికవేత్త యువకుడిగా ఉన్న గడ్డం వంశీ వైపు మొగ్గు చూపిన అనేకమంది వంశి గెలుపు నల్లేరు మీద నడకే అని అంటున్నారు. బిజెపి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పెద్దగా లేదని ప్రచారం మాత్రం పెద్దగా జరిగిందని కొట్టిపారేస్తున్నారు. ఒకవేళ బిజెపికి కాంగ్రెస్ కు పెద్ద ఎత్తున ఓట్లు పడితే మాత్రం కేవలం 20 ఓట్ల మెజార్టీతో కూడా గెలిచే అవకాశం ఉందంటున్నారు. గత ఎన్నికల్లో 95 వేల మెజార్టీతో గెలిచిన వెంకటేష్ నేతకాని ఈసారి పోటీ చేయడం లేదు. ముందు కాంగ్రెస్ పార్టీ అనంతరం బిజెపిలో చేరారు బిజెపి టిక్కెట్ చివరి వరకు ఆయన కూడా వస్తుందని బిజెపి ప్రచారంలో వెనుకబడింది. ఈ ఎన్నికల్లో గత అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీకి భారీగా ఓట్లు తగ్గే అవకాశం ఉంది. జూన్ 4న వెలువడే ఫలితాల కోసం అన్ని పార్టీల అభ్యర్థులతో పాటు జనం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు కొనసాగిన ఊహాగానాలు విశ్లేషణలు నిజం అవుతాయా లేదా మరో నాలుగు రోజుల్లో తెలిసే అవకాశం ఉంది. అందరి ఊహలను ఆలోచనలు తలకిందులు చేస్తూ సైలెంట్ ఓట్లతో టిఆర్ఎస్ ద్వితీయ స్థానంలో కాంగ్రెస్ తృతీయ స్థానంలో బిజెపి నిలుస్తుందా అనేది కూడా తీసిపారేయ లేని విషయం.

# నూతన చైర్మెన్, వైస్ చైర్మెన్‌లకు శుభాకాంక్షలు తెలిపిన మక్త గణేష్‌సింగ్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 31 / అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపల్ చైర్మన్ గా ఎన్నికైన మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మన్ విజయ్ బాబులకు వట్టినాగుల పల్లి కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు మక్త గణేష్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అన్ని మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. తొందరలోనే శంషాబాద్ మున్సిపాలిటీని సైతం కైవసం చేసుకుంటామన్నారు. నిరుపేదల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులైతున్నారన్నారు. ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో, అభివృద్ధిలో, సంక్షేమంలో ఎప్పుడూ ముందుంటుందన్నారు.

# లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కుపటిష్ట ఏర్పాట్లు చేయాలి

**రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ , పోలీస్ కమీషనర్ సునీల్ దత్**





**ఖమ్మం /తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)**
లోకసభ సాధారణ ఎన్నికల కౌంటింగ్ కు పటిష్ట ఏర్పాట్లు చేయాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం కలెక్టర్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తో కలిసి కౌంటింగ్ కేంద్రం వద్ద బందోబస్తుకై చేపట్టాల్సిన చర్యలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది, ఏజెంట్లు ప్రవేశ మార్గం పై సూచనలు చేశారు. కేంద్రం ఆవరణలో, కేంద్రం లోపల చేపట్టాల్సిన బ్యారికెటింగ్ పై అధికారులకు నిర్దేశం చేశారు. పార్కింగ్, క్లోక్ రూమ్ ఏర్పాటు గురించి పరిశీలించారు. మెడికల్ శిబిరం, మీడియా పాయింట్ గురించి అధికారులకు సూచనలు ఇచ్చారు. ఎప్పటికప్పుడు ఫలితాల ప్రకటనకు చర్యల గురించి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. కౌంటింగ్ కేంద్రం లోకి కౌంటింగ్ సిబ్బంది, ఏజెంట్ల ప్రవేశం, స్ట్రాంగ్ రూమ్ నుండి కౌంటింగ్ హాల్ కి, కౌంటింగ్ పూర్తయిన పిదప ఇవిఎం లను జిల్లా స్ట్రాంగ్ రూం కు చేరవేత పై అధికారులకు సూచనలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల అనుభవాలను దృష్టిలో పెట్టుకొని, ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ గారు అన్నారు.
ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, అదనపు డిసిపి ప్రసాద్ రావు, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, అధికారులు తదితరులు ఉన్నారు.

# చెడు అలవాట్లకు దూరంగా ఉండి విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి ఎస్సై ఉమా సాగర్



**వెల్గటూర్ /జగిత్యాల/అక్షరం న్యూస్:-**
విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి విద్య తో పాటు మంచి క్రీడా నైపుణ్యాలను పెంపొందించుకొని ఉత్తమ క్రీడాకారులుగా తద్వారా ఉత్తమ పౌరులుగా ఎదగాలని వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్ అన్నారు. వెలగటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాలీబాల్ కోచ్ కాంపెల్లి సతీష్ ఆధ్వర్యంలో ఈ నెల ఒకటి నుంచి ప్రారంభమై గత నెల రోజులుగా కొనసాగుతున్న వాలీబాల్ వేసవి క్రీడా శిక్షణ శిబిరం ముగింపు సమావేశానికి ముఖ్య అతితిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రీడాశిక్షణార్థులకు స్నాక్స్ పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల యొక్క ప్రాధాన్యతను గురించి అవగాహన కలిగించారు. సెల్ ఫోన్ లో గేమ్స్ కంటే మైదానాలలో క్రీడలు ఆడటం వల్ల శారీరక మానసిక వికాసం తో పాటు దేహదారుఢ్యం పెంపొందుతుందని , చెడు అలవాట్లకు వ్యసనాలకు దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉత్తమ పౌరులుగా ఎదగాలని అభిలాషించారు. ఈ వేసవి క్రీడా శిక్షణ శిబిరంలో శిక్షణ పొందుతున్న శిక్షణార్థులకు గత నెల రోజులుగా వెలుగటూరు భక్తాంజనేయ ఆలయ కమిటీ చైర్మన్ మెరుగు నరేష్ ప్రతి రోజు విద్యార్థులకు పండ్లు స్నాక్స్ అందించి తన వితరణ చాటుకున్నారు. మాజీ సర్పంచ్ మెరుగు మురళి ఆధ్వర్యంలో లైటింగ్ వసతిని సమకూర్చారు. వెలుగటూరు కు చెందిన ఏఆర్ కానిస్టేబుల్ వంగ కృష్ణ చిన్నారులకు క్రీడావిస్తులు అందించి తన వితరణను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆకుల సుమన్ గౌడ్, సీనియర్ క్రీడాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఫోన్ ట్యాపింగ్ దోషులను శిక్షించాలి

**ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి**

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 31 / అక్షరం న్యూస్ : ఫోన్ ట్యాపింగ్‌లో దోషులను ప్రభుత్వం శిక్షించడంలో తాత్సారం చేయడం పలు అనుమానాలకు తావిస్తుందని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరా పార్క్ లో కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్ రెడ్డి అధ్యక్షతన ఛలో ఇందిరాపార్క్ ధర్నా కార్యక్రమం నిర్వహించారు. రాజేంద్రనగర్ నియోజక వర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వ్యక్తిగత స్వేచ్ఛను హరించే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడితే రాష్ట్ర ప్రభుత్వం సరైన విధంగా దర్యాప్తు చేసి దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడిన పాత్రదారులను వెంటనే అరెస్టు చేసి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు.



## ముగిసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు










**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / మే 31 / అక్షరం న్యూస్ :**
రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శ్రీ వెంకన్న గుట్టపై వేంచేసి ఉన్నటువంటి శ్రీ భూ నీలా సహిత సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఉదయం 9 గంటలకు చక్ర స్నానం అనంతరం మహా పూర్ణహుతి, సాయంత్రం ద్వాదశ ప్రదక్షణ, పుష్పయాగంతో సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాలు, మధ్యాహ్నం 12 గంటల నుంచి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్త సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## బండి సంజయ్ అపర్ణ వివాహ వార్షికోత్సవం సందర్భంగా తబితా ఆశ్రమానికి ఇన్వెర్టర్ అందించిన కందుల సంధ్యారాణి



**జ్యోతి నగర్ మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ దంపతుల వివాహ దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం బిజెపి ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి శుక్రవారంతాబితా అనాధ ఆశ్రమంలో రైస్ బ్యాగ్ లు, నిత్యావసర వస్తువులు, పిల్లలకు పుస్తకాలతో పాటు విద్యుత్ లేమి ఇబ్బందులు లేకుండా ఉండేలా ఆశ్రమానికి ఇన్వర్టర్ బహుకరించారు.తెలంగాణ లో బీజేపీ ఉనికి యువకుల నరనరాన ఎక్కించిన వీరుడు మన బండి సంజయ్ కుమార్ మరియు అన్ని సందర్భాల్లో వెన్నంటి నిలిచిన ఆయన సతీమణి అపర్ణ కి వివాహ వార్షికోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ బృహత్ కార్యం లో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మెరుగు హనుమంత్ గౌడ్, కో ఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్, మండల అధ్యక్షులు మిట్టపల్లి సతీష్ మరియు బీజేపీ నాయకులు కోమల మహేష్, సత్యనారాయణ, చిలివేరు కుమార్, అంజి, భాస్కర్, రాజు, శ్రీకాంత్, వరుణ్ తదితరులు పాలుపంచుకున్నారు.

## వైరా గ్రేట్ విజన్ క్లబ్ అధ్వర్యంలో ఘనంగా డాక్టర్ కాపా చంద్రకళ జన్మదిన వేడుకలు...

### డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతులకు సన్మానం...








**ఖమ్మం/ వైరా మే 31 (అక్షరంన్యూస్)**
గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షురాలు ఉంద్రు వరలక్ష్మి అధ్వర్యంలో లయన్ ఎంజెఎఫ్ డాక్టర్ కాపా చంద్రకళ జన్మదిన రోజున జన్మదిన కేకును కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేశారు. వైరా కి చెందిన బీటెక్ 3 ఇయర్ చదువుతున్న అంకం శ్రీకాంత్ కు లాప్టాప్ కు ఆర్థిక సహాయం అందించారు. లయన్ కంటి హాస్పిటల్ నందు ఆపరేషన్ చేయించుకున్న 25 మంది పేషంట్స్ కి ఫ్రూట్, బ్రెడ్స్ అందించారు. ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ ఎంతో మంది పేద విద్యార్థులకు ఉన్నత చదువుల నిమిత్తం లాప్టాప్ లు గ్రేట్ విజన్ క్లబ్ ద్వారా అందిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా డాక్టర్ కాపా మురళీకృష్ణ చంద్రకళ దంపతులను లైన్స్ క్లబ్ ప్రతినిధులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిఎం టి కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు, ఆర్సి లగడపాటి ప్రభాకరరావు, తోటకూర శ్రీకాంత్, గంగవరపు కిషన్, జాలా పుల్లారావు, మహాలక్ష్మి, లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## వైరా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కాపా చంద్రకళ జన్మదిన వేడుకలు..

### విద్యార్థినికి లాప్టాప్ వితరణ...

**ఖమ్మం/ వైరా మే 31 (అక్షరంన్యూస్)**
విద్యార్థులకు నిరుద్యోగులకు ఉపాధి కల్పించే దిశగా లయన్స్ క్లబ్ వైరా కృషి చేస్తుందని ఈ సంవత్సర కాలంలో పలువురు విద్యార్థులకు రాయితీపై లాప్టాప్స్ అందించడం ద్వారా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసినట్లు అవుతుందని ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ అన్నారు. లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన స్థానిక మురళీకృష్ణ హాస్పిటల్ నందు డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు సందర్భంగా బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతున్న కోమట్ల గుడానికి చెందిన లక్కిరెడ్డి అనూష కు రాయితీపై లాప్టాప్ ను అందిస్తూ ఆయన మాట్లాడినారు. క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్రరావు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు స్థిరపడిన అనంతరం వారు కూడా సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవాలని ఇతరులకు ఉపయోగపడాలని ఆయన కోరారు .ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు జి.ఎం.టి కోఆర్డినేటర్ యు.శ్యాంబాబు, రీజన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, డాక్టర్ కాప చంద్రకళ, క్లబ్ కార్యదర్శి అబ్బురి రమేష్, కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వర రావు, రాయపూడి వెంకటేష్, మరికంటి రాంగోపాల్ చెరుకూరి శ్రీనివాసరావు, చారు గుండ్ల అక్షిత్, కరుణాకర్ తదితరులు పాల్గొని పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.




## రైలుకిందపడి వృద్ధుడి ఆత్మహత్య



**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) మే 31 :**
అనారోగ్య సమస్యలతో ఓ వృద్ధుడు రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని నిడిగొండ రైల్వే గేట్ సమీపంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. రైల్వే పోలీసుల కథనం ప్రకారం.. నిడిగొండ గ్రామానికి చెందిన ఊరడి కృష్ణమూర్తి (73) అనే వృద్ధుడు రెండు నెలలుగా అనారోగ్య కారణాలతో ఇబ్బందులు పడుతున్నాడు. ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్నా ఫలితం లేక పోవడంతో జీవితంపై విరక్తి చెందిన కృష్ణమూర్తి శుక్రవారం మద్యాహ్నం నిడిగొండ రైల్వే గేట్ సమీపంలోని పట్టాలపై గుర్తు తెలియని రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నాడు. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా స్థలిని పరిశీలించారు. మృతుడి కుటుంబ సభ్యుల నుంచి దరఖాస్తు స్వీకరించి మృతదేహాన్ని జనగామ ఏరియా ఆసుపత్రిలోని మార్చురిలో పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు. మృతుడికి భార్య లక్ష్మి ఉంది, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జనగామ రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఆర్, రమణారెడ్డి తెలిపారు

## నేడు ఖమ్మం రూరల్ మండలంలో మంత్రి పొంగులేటి పర్యటన...



ఖమ్మం/ తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)

ఖమ్మం : తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శనివారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా మండలంలోని సత్యనారాయణపురం, ఎదులాపురం, గొల్లగూడెం, బారుగూడెం, కొండాపురం, తల్లంపాడు, పొన్నేకల్, మద్దులపల్లి, తెల్దారుపల్లి,గుర్రాలపాడు, వెంకటగిరి, గుదిమళ్ళ, నంద్యతండా, ఇందిరమ్మ కాలనీ , రాజీవ్ గృహకల్ప గ్రామాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లోని ప్రజలు నేరుగా మంత్రిని కలిసి తమ సమస్యలను విన్నవించుకోవచ్చని దయాకర్ రెడ్డి తెలిపారు.

## సాగర్, చంద్రారెడ్డి కుటుంబాలకు మంత్రి పొంగులేటి పరామర్శ...







**ఖమ్మం/తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)**
తిరుమలాయపాలెం : సీసీ రోడ్ల నిర్మాణ విషయంలో బీఆర్ఎస్ కార్యకర్తల దాడికి గురైన మేడిదపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు వరిగడ్డి సాగర్, చంద్రారెడ్డి కుటుంబాలను రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి శుక్రవారం పరామర్శించారు. అకారణంగా కాంగ్రెస్ నాయకులపై దాడి చేసి గాయపరిచిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు. బాధిత కుటుంబసభ్యులెవరూ అధైర్య పడవద్దని అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలి



**పెద్దపల్లి ప్రతినిధి మే 31 అక్షరం న్యూస్**
సహకార సంఘాల ఎన్నికల కోసం ప్రతిపాదనలు రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీకి సమర్పించాలని జిల్లా సహకార అధికారి శ్రీ మాల శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో 7 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు, 3 లేబర్ కాంట్రాక్టర్ సహకార సంఘాలకు ఎన్నికలను తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ జూన్ 6 నుంచి 28 మధ్యలో నిర్వహిస్తుందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల కాలపరిమితి ముగియబోయే ఇతర సహకార సంఘాలు, వారి యొక్క సంబంధిత ఫంక్షన్ రిజిస్ట్రార్లు, వారి యొక్క సంఘాల ఎన్నికల ప్రతిపాదనలు తెలంగాణ రాష్ట్ర సహకార ఎన్నికల అథారిటీ హైదరాబాద్ వారికి సమర్పించాలని ఆ ప్రకటనలో పేర్కొన్నారు

# రైతులకు అవసరమైన విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయి...

**జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్**
**బర్మా షెల్ రోడ్, గాంధీ చౌక్ లోని**
**విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాల ఆకస్మికంగా తనిఖీ చేసిన.. కలెక్టర్**
**దుకాణాలలో స్టాక్, అమ్మకం**
**రశీదులను పరిశీలించిన కలెక్టర్..**









ఖమ్మం /తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)

రైతులకు అవసరమైన విత్తనాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తెలిపారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ స్థానిక బర్మా షెల్ రోడ్, గాంధీ చౌక్ లోని విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల దుకాణాల ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలో స్టాక్, అమ్మకం రశీదులను పరిశీలించారు. స్టాక్ బోర్డ్ లో నమోదులు ఖచ్చితంగా ఉండాలన్నారు. విత్తనాల ప్యాకెట్లు క్యూ ఆర్ కోడ్ లు పరిశీలించారు. దుకాణాల లైసెన్సులు తనిఖీ చేసి, స్టాకు, అమ్మకం వివరాలు తనిఖీ చేశారు. ఏ పంట విత్తనాలు, ఏ రకాలు రైతులు అడుగుతున్నారని దుకాణదారులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలుకు వచ్చిన రైతులతో సంభాషించారు. పోయినసారి ఏ పంట వేశారు, ఈ సారి ఏ పంట వేస్తున్నది అడిగారు. అన్ని బ్రాండ్ల విత్తనాలు ఒకటేనని, ఒకటే బ్రాండ్ అందరూ కొని, ఆ బ్రాండ్ విత్తనం డిమాండ్ పెంచి నష్టపోవద్దని, ఏ బ్రాండ్ అయిన వాతావరణ పరిస్థితులు, నిర్వహణపైనే దిగుబడి వస్తుందని రైతులకు అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, వానాకాలం 2024 పంటకు జిల్లాలో అవసరమైన మేర విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు, రైతులకు సమస్య లేకుండా చర్యలు తీసుకున్నామని అన్నారు. జిల్లాలో ఎక్కడ నకిలీ విత్తనాల విక్రయం కాకుండా గట్టిగా నిఘా ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలను అరికట్టేందుకు వ్యవసాయ అధికారులు, పోలీస్ అధికారులతో కలిపి టాస్క్ ఫోర్స్ బృందాన్ని ఏర్పాటు చేశామని, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసే విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, విడిగా ఉన్న సంచులోని విత్తనాలను కొనుగోళ్లు చేయవద్దని. ఆయా కంపెనీ లేబుల్ కలిగిన ప్యాకెట్లను కొనుగోలు చేయాలన్నారు. రైతులు విత్తనాలు కొనుగోళ్లు చేసిన డీలర్ నుండి రసీదును తప్పనిసరిగా తీసుకోవాలని, వ్యవసాయ శాఖ ద్వారా గుర్తింపు పొందిన డీలర్ల దగ్గర మాత్రమే కొనుగోలు చేయాలన్నారు. విత్తనాల ఖాళీ ప్యాకెట్లను, బిల్లులను పంటకాలం పూర్తయే వరకు భద్రంగా ఉంచుకోవాలని కలెక్టర్ సూచించారు. వానకాలం సీజన్ కు గాను పత్తి పంట సాగయ్యే 2 లక్షల ఎకరాలకు అవసరమైన 4 లక్షల ప్యాకెట్లకు గాను, జిల్లాలో ఇప్పటికే 4 లక్షల 50 వేల ప్యాకెట్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని ఆయన తెలిపారు. ఇంకనూ లక్షకు పైగా ప్యాకెట్లు తెప్పించడానికి కార్యాచరణ చేశామన్నారు. ఇప్పటివరకు 45 వేల ప్యాకెట్లు మాత్రమే అమ్మకం జరిగినట్లు ఆయన అన్నారు. ఈ వాన కాలంలో వ్యవసాయ శాఖ ద్వారా పచ్చిరొట్ట విత్తనాలైన జనుము, జీలుగ, పిల్లి పెసర విత్తనాలను 60 శాతం సబ్సిడీపై అందించడం జరుగుతున్నదని ఆయన తెలిపారు. జిల్లాకు 21 వేల క్వింటాళ్ల పచ్చిరొట్టె విత్తనాల కేటాయింపుకు గాను, 14 వేల క్వింటాళ్ల జిల్లాకు చేరుకోగా, 11 వేల క్వింటాళ్ల అమ్మకాలు జరిగినట్లు, 3 వేల క్వింటాళ్లు రైతులకు అందుబాటులో ఉన్నాయన్నారు.

ఇంకనూ కావాల్సిన విత్తనాలు త్వరలో రానున్నట్లు ఆయన అన్నారు. విత్తనాల కొరకు రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని, జిల్లాలో అవసరానికి మించి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, ప్రశాంతంగా రైతులు కొనుక్కోవచ్చని కలెక్టర్ తెలిపారు.

కలెక్టర్ తనిఖీల సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు, ఖమ్మం అర్బన్ మండలం వ్యవసాయ అధికారి కిషోర్ బాబు, తదితరులు ఉన్నారు.

# శీనన్న ఎన్నికలప్పుడే వచ్చే టైపు కాదు...

**పాలేరు నా సొంతిల్లు.... చక్కబెట్టుకునే**
**బాధ్యత నాది..**
**మూడేళ్లలోపే అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు..**
**ఏడాదిలోపు రోడ్లు, డ్రైనేజీలు పూర్తిచేయిస్తా..**
**తాగునీరు, సాగునీరుకి ఇబ్బందులు రానివ్వను..**
**తిరుమలాయపాలెం మండల పర్యటనలో**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**









ఖమ్మం/తల్లాడ మే 31 (అక్షరంన్యూస్)

తిరుమలాయపాలెం : ఎన్నికలప్పుడు మాత్రమే ఓట్లకోసం వచ్చే టైపు మీ శీనన్న కాదు... ఇప్పుడు ఎన్నికలు లేవు... ఓట్లు అడగాల్సిన అవసరం లేదు. మీ ఆశీస్సులు... దీవెనలతో ఇక్కడి ఎమ్మెల్యేగా గెలిచి మంత్రిని అయిన నేను మీ సమస్యలెంటో నేరుగా తెలుసుకుని వాటిని పరిష్కారించేందుకు వచ్చాను. మీరు నాకిప్పుడు ప్రతి వినతిని పరిశీలించి.. వాటిన్నింటిని వీలైనంత త్వరగా పరిష్కారింపజేసేందుకు కృషిచేస్తానని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని కొక్కిరేణి, ఎర్రగడ్డ, గోపాలపురం, తిమ్మక్కపేట, తాళ్లచెర్వు, బీరోలు, ఏలువారి గూడెం, బంధంపల్లి, బచ్చోడుతండా, సోలిపురం, రాజారాం, పైనంపల్లి, జూపెడ, కాకరవాయి, సుద్దవాగుతండా, ముజాహిద్ పురం, ఏనుకుంట తండా, మంగళిబండతండా, రఘునాథపాలెం తదితర గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ప్రజల నుంచి ఇళ్లు, రేషన్ కార్డు, పెన్షన్లు, రోడ్లు, కరెంటు, డ్రైనేజీలు తదితర సమస్యల పై ఇచ్చిన వినతులను స్వీకరించారు. అనంతరం స్థానిక ప్రజలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటాల్లోనే... పాలేరు నా సొంతిల్లు... చక్కబెట్టుకునే బాధ్యత నాదే.... మీ ఇంటి పెద్దకొడుకుగా నన్ను భావించి... అత్యధిక మెజారిటీతో నన్ను అసెంబ్లీ ఎన్నికల్లో గెలిపించి మంత్రిగా నాకు అవకాశం కలిగేలా సహకరించిన మీ రుణం తప్పకుండా తీర్చుకుంటా... రాష్ట్ర వ్యాప్తంగా ఐదేళ్లలో

ప్రతీ నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు దక్కేలా చూస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఆ ఇంటి మంత్రిని నేనే కాబట్టి పాలేరు నియోజకవర్గంలోని అర్హులైన ప్రతీ ఒక్కరికీ మూడేళ్లలోపే ఇల్లు దక్కేలా చూస్తానని మీకు హామీ ఇస్తున్నా..! అదేవిధంగా ఏడాదిలోపే నియోజకవర్గ వ్యాప్తంగా రోడ్లు, డ్రైనేజీలు పూర్తిచేయిస్తా... తాగునీరు, సాగునీరుకి ఇబ్బందులు రాకుండా చూసుకుంటాను.

విద్యా, వైద్యం, ఆరోగ్యం ఇలా ఏ రకమైన సమస్య వచ్చినా తీర్చే బాధ్యత నాదంటూ తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య లోపం ప్రజలకు శాపం

**సఫాయి కార్మికుల సమ్మెబాట**





**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/మే31(అక్షరం న్యూస్)**
గంభీరావుపేట మండలం పేరుకు మాత్రమే మండల కేంద్రం గ్రామ పంచాయతీ సర్పంచుల పదవి కాలం పూర్తవగానే రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను గ్రామ పంచాయతీలకు కేటాయించింది కానీ ఇప్పుడు గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారుల పనితీరు ప్రజలకు శాపంగా మారింది జీతాలు రాక సఫాయి కార్మికుల సమ్మెబాటతో చెత్త కుప్పలు పెరుగుపోయి మురికి కాలువలు చెత్తచెదారం నిండాయి మండల కేంద్రంలో ముక్కు మూసుకుని నడిచే దుస్థితి నెలకొంది ఉదయం ప్రజలు నిద్ర లేవక ముందే రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉంచే సఫాయి కార్మికులు సమ్మబాట పట్టడంతో రోడ్లు మరియు డ్రైనేజీలు మొత్తం చెత్తతో నిండిపోయాయి ప్రధాన రహదారి గుండా నడవాలి అంటే ముక్కు మూసుకుని వెళ్లే దుస్థితి దాపురించింది గ్రామపంచాయతీ అధికారులు మాత్రం ప్రజల సమస్యలను పట్టించుకోవడంలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తూన్నారు ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకుని మురికి కాలువలను మరియు రోడ్లపై ఉన్న చెత్తచెదాలను లేకుండా చూడాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు

## కసీఆర్‌పై దుష్ప్రచారం.. 16 మీడియా ఛానళ్లపై బీఆర్ఎస్ ఫిర్యాదు

కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తున్న పలు మీడియా ఛానళ్లపై బీఆర్ఎస్ పార్టీ ఫిర్యాదు చేసింది. బంజారాహిల్స్‌లోని పోలీస్ స్టేషన్‌లో పార్టీ తరపున బాల్క సుమన్ ఫిర్యాదు చేశారు. లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్ ఇమేజ్ దెబ్బతీసేలా ఏబీఎన్ ఆంధ్రజ్యోతితో పాటు పలు మీడియా ఛానళ్లు అసత్య ప్రచారం చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అనంతరం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బాల్క సుమన్ మీడియాతో మాట్లాడారు.కేసీఆర్‌పై దుష్ప్రచారం చేస్తున్న మీడియా ఛానళ్లపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాల్క సుమన్ కోరారు. లిక్కర్ స్కాం కేసులో కేసీఆర్ పేరును ఈడీ ప్రస్తావించినట్లు నిరాధార ఆరోపణలను కొన్ని ఛానళ్లు ప్రసారం చేశాయని తెలిపారు. ఈ విషయంలో 16 న్యూస్ ఛానళ్లపై పోలీసులకు ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. నిర్ధారణ చేసుకున్న తర్వాతే వార్తలు ప్రసారం చేయాలని సూచించారు. ప్రసార మాధ్యమాలు ప్రజాగొంతుకగా ఉండాలని హితవు పలికారు.



# పత్తి విత్తనాల విషయంలో ఆందోళన వద్దు..

హైదరాబాద్, : పత్తి విత్తనాల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని కంపెనీల పత్తి విత్తనాలు రైతులకు అందుబాటులో ఉంచామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చెప్పారు. అన్ని జిల్లాల కలెక్టర్లు విత్తన విక్రయాలపై దృష్టి సారించి రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో శుక్రవారం వివిధ జిల్లాల్లో విత్తన సరఫరాపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు.

రంగారెడ్డి, అదిలాబాద్ జిల్లా కలెక్టర్లతో స్వయంగా మాట్లాడి ఆ జిల్లాల్లో విత్తన పంపిణీపై ఆరాతీశారు. గత సంవత్సరం ఈ తేదీ నాటికి 1000 క్వింటాళ్ళ జిలుగు విత్తనాలు పంపిణీకాగా ఈ సంవత్సరం 1800 క్వింటాళ్ళ విత్తనాలు వచ్చాయని, వాటిని రైతులకు ఎటు వంటి ఇబ్బందులు లేకుండా సరఫరా చేస్తున్నామని రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్నీ జిల్లాలు కలెక్టర్లు స్వయంగా పర్యటిస్తూ విత్తన సరఫరాని సమీక్షిస్తున్నారని ఉన్నతాధికారులు మంత్రికి వివరించారు. రాబోయే రోజుల్లోనూ విస్తృతంగా పర్యటించి, రైతులకు ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండచూడాలని కలెక్టర్లను మంత్రి ఆదేశించారు.
కాగా.. జిల్లాలో పత్తి విత్తన ప్యాకెట్లు కూడా సమృద్ధిగా ఉన్నాయని, రైతుల కోరిక మేరకు ఒక కంపెనీకు చెందిన విత్తన ప్యాకెట్లు కూడా గత సంవత్సరం కంటే 30,000 ప్యాకెట్లు అదనంగా ఇవ్వడానికి కంపెనీలు సిద్ధంగా ఉన్నాయని, అదిలాబాద్ కలెక్టర్ వివరించారు. మరోవైపు గతేడాది రాష్ట్రంలో ఈ సమయానికి పచ్చిరొట్ట విక్రయాలు 26,997 క్వింటాలు ఉండగా, ఈ సంవత్సరం 58,565 క్వింటాలు పంపిణీ చేసామని మంత్రి వివరించారు.

గత సంవత్సరం కంటే దాదాపు 30 వేల క్వింటాలు అధికంగా పంపిణీ చేవామన్నారు. పత్తి ప్యాకెట్లు గత సంవత్సరం మే చివరి తేదీ నాటికి 45 లక్షలు అందుబాటులో ఉంచగా ఈ సంవత్సరం ఇప్పటికీ



75 లక్షలు ప్యాకెట్లు అందుబాటులో ఉంచామని తెలిపారు. మిగతావి కూడా జూన్ 5 లోపు సరఫరా చేయాల్సిందిగా ప్రత్తి కంపెనీలకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు.

# ట్యాపింగ్ కేసు సీబీఐకి ఇవ్వాలి..

## ఇందిరా పార్కు వద్ద బీజేపీ ధర్నాలో ఎంపీ లక్ష్మణ్

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ వల్లే తాను జైలుకు వెళ్లాల్సి వచ్చిందని పదే పదే చెప్పిన సీఎం రేవంత్‌కు ఏ మాత్రం పౌరుషం ఉన్నా మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్ సవాల్ చేశారు. ఈ కేసులో కేసీఆర్, హరీశ్ రావుల పాత్రను జైల్లో ఉన్న పోలీసు అధికారులు తమ వాంగ్మూలంలో బట్టబయలు చేసినా ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఇందిరాపార్కు వద్ద బీజేపీ నిర్వహించిన ధర్నాలో లక్ష్మణ్ మాట్లాడారు. "మీ అధినాయకత్వం నుంచి ఒత్తిడి ఉందా..? లేక మీ నాయకత్వం కేసీఆర్‌తో లోపాయికారీ ఒప్పందం చేసుకుందా..? కేసీఆర్‌పై చర్య తీసుకోకపోవడానికి కారణమేంటి..?
ప్రజలకు రేవంత్ సమాధానం చెప్పాలి" అని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.లక్ష కోట్ల అవినీతి జరిగిందని, దానిని కక్కిస్తామని ఎన్నికల ముందు చెప్పిన రేవంత్.. ఇప్పుడు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారో సమాధానం చెప్పాలని నిలదీశారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎంత దిగజారుడు రాజకీయాలకు పాల్పడిందో జైల్లో ఉన్న పోలీసు అధికారుల నేరాంగీకార పత్రాలను పరిశీలిస్తే అర్థమవుతోందని లక్ష్మణ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో వ్యాపారులను హింసించి డబ్బులు వసూలుచేశారని మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. ఫోన్ ట్యాపింగ్ సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బీఎల్ సంతోష్‌పై పెట్టిన కేసులను పరిశీలించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ డిమాండ్ చేశారు.రూ.2,000 కోట్లు అప్పు తీసుకోనున్న రాష్ట్రంరాష్ట్ర ప్రభుత్వం మరో రూ.2,000 కోట్లు అప్పు తీసుకోనుంది. ఈ మేరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు శుక్రవారం




ఇండెంట్ పెట్టింది. 16 ఏళ్ల కాల పరిమితితో రూ.1,000 కోట్లు, 19 ఏళ్ల కాల పరిమితితో మరో రూ.1,000 కోట్లను రుణంగా తీసుకోనుంది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.4,000 కోట్ల అప్పు కోసం ఇండెంట్ పెట్టింది. తెలుగు రాష్ట్రాలు సహా దేశంలోని 11 రాష్ట్రాలు రూ.19,500 కోట్ల అప్పుల కోసం ఆర్‌బీఐని ఆశ్రయించాయి. జూన్ 4న జరిగే ఈ-వేలం ద్వారా ఈ అప్పులు తీసుకోనున్నాయి.

# ఎగ్జిట్ పోల్స్ నేడే..

**సాయంత్రం 6.30 తర్వాత విడుదల**
**ఈవీఎంలలో ఓటరు తీర్పు నిక్షిప్తం**
**19 రోజులుగా అభ్యర్థుల్లో టెన్షన్**
**సమయం దొరకడంతో సర్వేలపై నమ్మకం**
**విహారయాత్రల నుంచి తిరిగొస్తున్న నేతలు**

హైదరాబాద్: పార్లమెంట్ ఎన్నికల అభ్యర్థులకు, ఆయా రాజకీయ పార్టీలకు ఎన్నికల ప్రచారం సుదీర్ఘ కాలం సాగడం ఒకెత్తయితే.. ఫలితాల కోసం 19 రోజులుగా నిరీక్షిస్తుండడం మరో ఎత్తవుతున్నది. ఈవీఎంలలో తీర్పు నిక్షిప్తం కాగా, ప్రజలు ఎటువైపు మొగ్గారోనని అభ్యర్థుల్లో ఉత్కంఠ నెలకొన్నది. ఈ టెన్షన్ నుంచి కొందరికి శనివారం కాస్త ఉపశమనం దొరికే అవకాశముంది. నేడు సాయంత్రం 6.30 గంటల తర్వాత ఎగ్జిట్‌పోల్స్ విడుదల కానున్నాయి. చివరి విడత పోలింగ్ ముగిసే దాకా ఎగ్జిట్‌పోల్స్ ప్రకటించవద్దని కేంద్ర ఎన్నికల కమిషన్ నిబంధన విధించిన సంగతి తెలిసిందే. ఈ మేరకు రాష్ట్రంలో మే 13నే పోలింగ్ ముగిసినా, సర్వే సంస్థలు తమ ఎగ్జిట్ పోల్స్‌ను ప్రకటించడం లేదు. అటు రాజకీయపార్టీలు, ఇటు సర్వే సంస్థలు జూన్ 1వ తేదీ కోసం ఎదురుచూస్తున్నాయి. రాష్ట్రంలోని 17 లోక్‌సభ, ఒక అసెంబ్లీ స్థానానికి జరిగిన ఎన్నికల ఫలితాల అంచనాలు శనివారం విడుదల కానున్నాయి. ముఖ్యంగా ఏపీలోని 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ స్థానాల ఎగ్జిట్ పోల్స్‌పైనే అందరి కండ్లూ నిలిచి ఉన్నాయి.

ఈ సారి మరింత పక్కాగా?
సాధారణంగా పోలింగ్ జరిగిన రోజు సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ విడుదల చేస్తుంటారు. దీంతో సర్వే సంస్థల అభిప్రాయ సేకరణ విస్తృతంగా జరగదనే అభిప్రాయం ఉన్నది. పోలింగ్‌కు ముందు, తర్వాత సేకరించిన అభిప్రాయాలను క్రోడీకరించి అంచనాలు వేస్తుంటారు. ఈ సారి అందుకు భిన్నంగా సర్వే సంస్థలకు రెండువారాలకు పైగా సమయం దొరికింది. పోలింగ్ తర్వాత విస్తృతంగా సర్వే చేసి జనాభిప్రాయాన్ని తెలుసుకునే అవకాశం దక్కింది. ఇందుకు తగ్గట్టే అనేక సంస్థలు సుదీర్ఘంగా సర్వే కొనసాగించాయి. కాబట్టి ఈసారి ఫలితాలు మరింత కచ్చితత్వంతో ఉంటాయన్న నమ్మకం కుదిరింది.



విహారయాత్రలకు సెలవు
పార్టీల అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలు దాదాపు రెండు నెలలపాటు మండుటెండల్లో చెమటోడుస్తూ ఎన్నికల ప్రచారం చేశారు. పోలింగ్ తర్వాత ఫలితాల విడుదలకు సమయం ఉండటంతో అభ్యర్థులు, నేతలు విహారయాత్రలకు వెళ్లారు. కొందరు ఇంటికే పరిమితం కాగా, కొందరు బయటి ప్రపంచంతో సంబంధం లేకుండా ఫామ్‌హౌసుల్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎగ్జిట్ పోల్స్ రానుండంతో ఒక్కొక్కరు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. విహారయాత్రలు ముగించుకొని తిరుగుపయనమయ్యారు. ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డి ఏకంగా రెండు వారాలపాటు లండన్ పర్యటనకు వెళ్లారు. శనివారం ఉదయం ఏపీకి రానున్నారు. ఏపీ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు సైతం పది రోజుల విదేశీయాత్ర ముగించుకొని ఇటీవలే తిరిగొచ్చారు. తెలంగాణ రాష్ట్ర నేతలదీ ఇదే పరిస్థితి. మొత్తంగా పోలింగ్ తర్వాత చల్లబడ్డ రాజకీయ వాతావరణం ఎగ్జిట్ పోల్స్‌తో మళ్లీ వేడెక్కనున్నది.

## గొర్రెల పంపిణీ స్కాంలో మరో ఇద్దరు అరెస్ట్



తెలంగాణలో గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేస్తున్న యాంటీ కరెప్షన్ బ్యూరో %-% ఏసీబీ.. తాజాగా మరో ఇద్దరు అధికారులను అరెస్ట్ చేసింది. పశుసంవర్ధకశాఖ సీఈఓ సబావత్ రామ్‌చందర్‌తోపాటు ఓఎస్‌డీ కళ్యాణ్ కుమార్‌లను అరెస్ట్ చేశారు. రూ.2.10 కోట్ల గొర్రెల పంపిణీ పథకం కుంభకోణంలో రామ్‌చందర్, కళ్యాణ్ కుమార్ నిందితులుగా ఉన్నారని ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ క్రమంలోనే రామ్‌చందర్, కళ్యాణ్ కుమార్‌లను అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు వారిద్దరినీ కోర్టులో హాజరుపర్చింది.

ఇక ఫిబ్రవరిలో నలుగురు అధికారులను ఏసీబీ అరెస్ట్ చేసింది. కామారెడ్డి వెటర్నరీ ఆస్పత్రి అసిస్టెంట్ డైరెక్టర్ రవి.. మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేష్‌లను అరెస్ట్ చేసి.. కోర్టు ఆదేశాలతో చంచల్ గూడ జైలుకు తరలించింది. గొర్రెల పంపిణీ పథకంలో అవినీతికి పాల్పడి.. ప్రైవేట్ వ్యక్తులతో కలిసి బినామీ బ్యాంక్ ఖాతాల్లోకి పథకం నిధులను తరలించినట్లు ఏసీబీ దర్యాప్తులో తేలింది.

## సీనియర్ సిటిజెన్స్ కు గుడ్‌న్యూస్

### ఉచితంగా శ్రీవారి దర్శనం



తిరుమల శ్రీవారిని దర్శనానికి వచ్చే దివ్యాంగులు, సీనియర్ సిటిజన్స్‌కు టీటీడీ శుభవార్త చెప్పింది. వీళ్లకు స్వామి వారి ఉచిత దర్శనం కల్పించేందుకు చర్యలు చేపట్టింది. కేవలం వారి కోసమే రోజులో ఒకసారి ప్రత్యేక స్లాట్? ఏర్పాటు చేస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి స్వామి వారిని దర్శించుకునేందుకు అనుమతించనుంది.
ప్రత్యేక ఎలక్ట్రికల్ కారు
ఆలయం బయట గేట్ వద్ద పార్కింగ్ ప్రాంతం నుంచి కౌంటర్ వరకు ప్రత్యేక ఎలక్ట్రిక్ కారు అందుబాటులో ఉంటుందని టీటీడీ వివరించింది. వృద్ధులు, దివ్యాంగుల స్లాట్ సమయంలో మిగతా ఇతర క్యూలు నిలిపివేస్తారని.. ఎలాంటి ఇబ్బంది లేకుండా కేవలం 30 నిమిషాల్లోనే స్వామి వారిని దర్శించుకుని బయటకు రావొచ్చని తెలిపారు. అలాగే దర్శనం చేసుకునే వృద్ధులు, దివ్యాంగులు రూ.20 చెల్లించి రెండు లడ్డూలను తీసుకోవచ్చని టీటీడీ పేర్కొంది.వృద్ధులకు వయసు 65 సంవత్సరాలు పూర్తై ఉండాలి. దివ్యాంగులు, ఓపెన్ హార్ట్? సర్జరీ, కిడ్నీ ఫెయిల్యూర్, క్యాన్సర్, పక్షవాతం, ఆస్తమా లక్షణాలున్న ఉన్న వ్యక్తులు కూడా తిరుమల ఉచిత దర్శనం చేసుకోవచ్చని అధికారులు వివరించారు. ఒకవేళ వృద్ధులు నడవలేని స్థితిలో ఉంటే వారి వెంట ఓ వ్యక్తికి అనుమతి ఉంటుందని.. అటెండర్‌గా జీవిత భాగస్వామికి మాత్రమే అనుమతి ఉంటుందన్నారు.
కావాల్సిన పత్రాలు:ఐడీ ప్రూఫ్‌గా ఆధార్ కార్డు తప్పనిసరిగా ఉండాలి. దివ్యాంగులు తప్పనిసరిగా వారి ఐడీ కార్డుతో పాటు.. ఫిజికల్ ఛాలెంజ్డ్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తీసుకురావాలి. వృద్ధులు, దివ్యాంగులు కాకుండా పైన తెలిపిన ఆరోగ్య సమస్యలు ఉన్న వారు సంబంధిత సర్జన్ / స్పెషలిస్ట్ జారీ చేసిన మెడికల్ సర్టిఫికేట్, ఆధార్ కార్డుతో రావాలి.

## ఎయిర్‌ఫోర్స్ పిలుస్తోంది! ఇంటర్, డిగ్రీతో జాబ్స్

ఇండియన్ ఎయిర్?ఫోర్స్‌లో జాబ్ చాన్స్ కొట్టేసే చాన్స్ వచ్చింది. కేవలం ఇంటర్, డిగ్రీ చేసిన వారు కూడా ఈ జాబ్ అవకాశం దక్కించుకోవచ్చు. ఇక.. జాబ్ ? కామన్ ఎంట్రన్స్ టెస్ట్? (%ూఖీజూ% -02/2024) నోటిఫికేషన్ విడుదల అయ్యింది. ఈ కోర్స్? 2025 జులై నుంచి ప్రారంభం అవుతుంది. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు జూన్? 28వ తేదీలోగా ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు తెలిపారు. ఇది మంచి అవకాశమని, దీన్ని మిస్ చేసుకోవద్దని సూచించారు.?

ఏఎఫ్ క్యాట్- 02/ 2024, NCC స్పెషల్ ఎంట్రీ

ఏఎఫ్‌క్యాట్ ఎంట్రీ :
ఫ్లయింగ్/ గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్)
గ్రౌండ్ డ్యూటీ (నాన్- టెక్నికల్)
ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ : ఫ్లయింగ్
ఇంటర్ (మ్యాథ్స్?, ఫిజిక్స్), బ్యాచిలర్ డిగ్రీ, బీఈ, బీటెక్ ఉత్తీర్ణత.
అభ్యర్థులకు నిర్దిష్ట శారీరక ప్రమాణాలు కచ్చితంగా ఉండాలి.
వయోపరిమితిజి
ఫ్లయింగ్ బ్రాంచ్ అభ్యర్థుల వయస్సు 20 ఏళ్ల నుంచి 24 ఏళ్లు మధ్యలో ఉండాలి.
గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్/ నాన్-టెక్నికల్) బ్రాంచ్ అభ్యర్థుల వయస్సు 20 ఏళ్ల నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి.
పే స్కేల్?
ఫ్లయింగ్ ఆఫీసర్లకు నెలకు రూ.56,100 %-% రూ.1,77,500 వరకు జీతభత్యాలు అందిస్తారు.
ఎంపిక విధానం
పోస్టులను అనుసరించి ఆన్‌లైన్ పరీక్ష, స్టేజ్-1, స్టేజ్-2 పరీక్షలు నిర్వహిస్తారు. ఇంటర్వ్యూ, కంప్యూటరైజ్డ్ పైలట్ సెలక్షన్ సిస్టం పరీక్ష పెడతారు. వైద్యపరీక్షలు, ధ్రువపత్రాల పరిశీలన చేసి, అర్హులైన అభ్యర్థులను శిక్షణ కోసం ఎంపికచేస్తారు.

ముఖ్యమైన తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభం : 2024 మే 30
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2024 జూ న్ 28
ఆన్?లైన్ పరీక్ష తేదీ : 2024 ఆగస్టు 9, 10, 11

## ఏసీబీ వలలో అవినీతి చేపలు

చర్లపలి/మణికొండ, రంగారెడ్డి : రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రా ంతాల్లో ఏసీబీ దాడులు తీవ్రతరం చేసింది. నీటిపారుదల, రెవెన్యూ, పోలీసు, విద్యుత్తు శా ఖల్లోని అవినీతి చేపల వ్యవహారంపై వేట మొదలుపెట్టింది. దాడుల్లో తొమ్మిది మంది ప్రభుత్వ ఉద్యోగులను, మరొకరిని అరెస్టు చేసింది. రంగారెడ్డి జిల్లా రెడ్‌హిల్స్ నీటిపారుదల శాఖ కార్యాలయంలో గురువారం రాత్రి ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. అక్కడ నలుగురు ప్రభుత్వ ఉద్యోగులుండగా, ముగ్గురు పట్టుబడ్డారు. సర్వేయర్ పరారుకావడంతో అతన్ని కూడా పట్టుకొన్నారు. వివరాల్లోకెళ్తే.. రంగారెడ్డి జిల్లా మణికొండలోని నెక్నాన్‌పూర్‌లో భవన నిర్మాణానికి, ఇరిగేషన్ అనుమతుల కోసం బాధితుడు బొమ్మ ఉపేంద్రనాథ్‌రెడ్డి దరఖాస్తు చేసుకొన్నాడు. అతడికి ఎన్‌వోసీ ఇవ్వడానికి ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ భన్సీలాల్, అసిస్టెంట్ ఇంజినీర్ కే కార్తీక్, మరో సెక్షన్ ఏఈ నికేశ్‌కుమార్ రూ. 2.5 లక్షలు డిమాండ్ చేశారు. రూ.1.5 లక్షలు ముం దుగానే తీసుకొన్నారు. బాధితుడు ఏసీబీని ఆశ్రయించాడు. ఇరిగేషన్ కార్యాలయంలో ఈ ముగ్గురికి బాధితుడు మరో రూ.లక్ష ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. అక్కడే ఉన్న గండిపేట సర్వేయర్ పీ గణేశ్ కూడా సర్వే చేసేందుకు బాధితుడి వద్ద రూ.40 వేల లంచం తీసుకొంటుండగా పట్టుబడ్డారు. నలుగురిని అరెస్ట్ చేసి నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.
వనపర్తిలో పట్టుబడ్డ ముగ్గురు అధికారులు
కొత్తకోట మండలం నిర్విన్‌కు చెందిన కాంట్రాక్టర్ ఎన్ ప్రవీణ్, లక్ష్మీనారాయణకు చెందిన రెస్టారెంట్ వద్ద ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేశాడు. ఇందుకు సంబంధించి రూ.2,11,421 బిల్ చేయడానికి విద్యుత్ శాఖ ఎస్‌ఈ పీవీ నాగేంద్రకుమార్, డీఈ నరేందర్, ఏఈ మధుకర్‌ను కాంట్రాక్టర్ సంప్రదించాడు. బిల్లు చేసేందుకు రూ.21 వేలు ఇవ్వాలని డిమాండ్ చేయగా.. రూ.19 వేలకు ఒప్పుకొన్నాడు.



బాధితుడు ప్రవీణ్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. శుక్రవారం రాత్రి ప్రవీణ్ వనపర్తి ఎస్‌ఈ కార్యాలయంలో ఈ ముగ్గురికి మొత్తం డబ్బును చెల్లిస్తుండగా, రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకొన్నారు. తర్వాత నాంపల్లిలోని ఏసీబీ కోర్టులో హాజరుపరిచారు.
కుషాయిగూడ ఇన్‌స్పెక్టర్, ఎస్సై అరెస్ట్
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుషాయిగూడకు చెందిన సింగిరెడ్డి భరత్‌రెడ్డిపై భూ తగాదా విషయంలో కేసు నమోదైంది. ఈ కేసులో పూర్తిగా సహకరించేందుకు రూ. 3 లక్షలు లంచం ఇవ్వాలంటూ బాధితుడిని కుషాయిగూడ ఎస్సై షేక్ షఫీ, ఇన్‌స్పెక్టర్ వీరస్వామి డిమాండ్ చేశారు. లంచం డిమాండ్ చేస్తున్నారంటూ బాధితుడు భరత్‌రెడ్డి ఏసీబీని ఆశ్రయించాడు. శుక్రవారం బాధితుడు రూ. 3 లక్షల లంచాన్ని మధ్యవర్తి ఉపేందర్ ద్వారా ఎస్సై షేక్‌షఫీకి ఇస్తుండగా, ఏసీబీ అధికారులు పట్టుకొన్నారు.



దీంతో ఎస్సై, మధ్యవర్తి ఉపేందర్‌ను అరెస్టు చేశారు. విచారణలో ఇన్‌స్పెక్టర్ వీరాస్వామి కి కూడా వాటా ఉందని తేలడంతో అతనిని కూడా అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు.



# ఈసారైనా నెరవేరేనా?

## ఈసారైనా నెరవేరేనా? థ్రిల్లింగ్‌గా గ్రూప్-డి ఫేవరెట్‌గా దక్షిణాఫ్రికా సవాల్ విసిరే లంక, బంగ్లా

అన్నీ ఉన్నా.. ఐసీసీ ట్రోఫీకి ఆమడ దూరంలో నిలుస్తున్న సౌతాఫ్రికా.. తీవ్ర ఒడిదొడుకులు ఎదుర్కొంటూనే గత రాజసం కోసం పోరాడుతున్న మాజీ విజేత శ్రీలంక.. అవకాశం చిక్కితే పంజా విసిరే బంగ్లాదేశ్‌లతో గ్రూప్-డి హోరాహోరీగా ఉంది. వీటితోపాటు నెదర్లాండ్స్, నేపాల్ జట్లు సంచలన విజయాలతో పెద్ద జట్ల తలరాతలను మార్చాలనే కసితో ఉన్నాయి.



సౌతాఫ్రికా: తమకు అందని ద్రాక్షగా ఊరిస్తున్న వరల్డ్‌కప్‌ను ఈసారైనా సాధించాలనే పట్టుదలతో ఉన్న సఫారీలు.. బలమైన జట్టుతో ఫేవరెట్లలో ఒకరిగా బరిలోకి దిగుతున్నారు. డికాక్, కెప్టెన్ మార్‌క్రమ్, క్లాసెన్, మిల్లర్, హెండ్రిక్స్‌లతో బ్యాటింగ్ ఆర్డర్ పటిష్టంగా కనిపిస్తోంది. ఐపీఎల్‌లో ఆకట్టుకొన్న యువ ఆటగాడు స్టబ్స్ జట్టుకు ప్రత్యేక ఆకర్షణ. బౌలింగ్‌లో రబాడ, నోకియా, కొట్జీ, పేస్ భారాన్ని మోయనుండగా.. స్పిన్నర్లు కేశవ్, షంసీ కీలకం. జెన్సన్ ఆల్‌రౌండర్ పాత్ర పోషించనున్నాడు.

శ్రీలంక: పెద్దగా స్టార్లు లేకపోయినా.. శ్రీలంక ఎప్పటికీ ప్రమాదకారే. మేజర్ టోర్నీలో జట్టును నడిపించడం కెప్టెన్‌గా వనిందు హసరంగకు ఇదే తొలిసారి. కుశాల్ మెండిస్, నిస్సాంక, చరిత్ అసలంక, సమరవిక్రమ, ధనుంజయ డిసిల్వలతో బ్యాటింగ్ లైనప్ లోతుగా ఉంది. అనుభవజ్ఞులైన ఏంజెలో మాథ్యూస్, దసున్ షనక పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్లు. హసరంగ, దునిత్ వెల్లలాగే, తీక్షణ స్పిన్ విభాగాన్ని నడిపించనున్నారు. పేసర్ మతీష పతిరన లంకకు తురుపుముక్క.

బంగ్లాదేశ్: జట్టులో కీలక ఆటగాళ్లు ఫామ్ కోల్పోగా.. కొందరు గాయపడ్డారు. దీంతో సమతుల్యమైన జట్టును ఎంపిక చేయడం సెలెక్టర్లకు కష్టంగా మారింది. అనుభవజ్ఞుడైన ఓపెనర్ లిట్టన్ దాస్ విఫలమవుతుండడం జట్టును ఆందోళనకు గురి చేస్తోంది. గాయపడిన వైస్ కెప్టెన్ టస్కిన్ ఫిట్‌నెస్ విషయంలో ఇంకా అనుమానాలున్నాయి. స్టార్ ఆల్‌రౌండర్ షకీబల్, మాజీ సారథి మహ్మదుల్లాపై అంచనాలున్నాయి. కొత్త కెప్టెన్ నజ్ముల్ హొస్సేన్ షంటోకు వీరు అండగా నిలవగలరు. స్లోపిచ్‌లపై పేసర్ ముస్తాఫిజుర్ ఆఫ్ కటర్‌లతో ప్రత్యర్థులను భయపెట్టగలడు.

నేపాల్: పూర్తిగా యువకులతో కూడిన నేపాల్ జట్టుకు 21 ఏళ్ల రోహిత్ పౌడెల్ నాయకత్వం వహిస్తున్నాడు. ఇటీవలే వెస్టిండీస్-ఎతో జరిగిన సిరీస‌లో పౌడెల్ పరుగుల వరద పారించడం జట్టుకు లాభదాయకం. 9 బంతుల్లోనే అర్ధశతకంతో రికార్డు సృష్టించిన పవర్‌హిట్టర్ దీపేంద్రతోపాటు గుల్షన్, ప్రతీస్ జీసీ దూకుడుగా ఆడగలరు.

నెదర్లాండ్స్: ఐసీసీ టోర్నీలో నెదర్లాండ్స్ తరచూ సంచలనాలు సృష్టిస్తోంది. 2022 టీ20 వరల్డ్‌కప్, 2023 వన్డే ప్రపంచకప్‌లో సౌతాఫ్రికాను ఓడించి ప్రకంపనలు సృష్టించిందీ జట్టు. కెప్టెన్ స్కాట్ ఎడ్వర్డ్స్, బాస్ డి లీడ్స్, విక్రమ్ సింగ్, వెస్లీ బరేసి, లోగన్ వి బీక్‌లకు మెగా టోర్నీలో ఆడిన అనుభవం ఉంది.

# టీమిండియా ప్రాక్టీస్ షురూ.. నెట్స్‌లో చెమటోడ్చిన పాండ్యా



ఐసీసీ ట్రోఫీ వేటకు సిద్ధమైన టీమిండియా ప్రాక్టీస్ వేగం పెంచింది. టీ20 వరల్డ్ కప సన్నాహకాల్లో భాగంగా.. న్యూయార్క్‌లోఏని కంటిగూ పార్క్ లో భారత జట్టు నెట్ సెషన్‌లో పాల్గొంది. కెప్టెన్ రోహిత్ శర్మ తో పాటు భారత క్రికెటర్లు నెట్స్‌లో తీవ్రంగా శ్రమించారు.

వైస్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా డ్రైవ్ షాట్లు సాధన చేయడం పూర్తయ్యాక బౌలింగ్ వేశాడు. కుర్ర ఓపెనర్ యశస్వీ జైస్వాల్, రిషభ్ పంత్, హిట్టర్ శివం దూబే, రింకూ సింగ్, రవీంద్ర జడేజాలు తమ బ్యాట్ పవర్ చూపించారు.

భారత హెడ్‌కోచ్ రాహుల్ ద్రవిడ్ పర్యవేక్షణలో బౌలింగ్ దళం సైతం గట్టిగానే సాధన చేసింది. పేసర్లు జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్‌లు.. స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, అక్షర్ పటేల్, చాహల్‌లు నెట్స్‌లో చెమటోడ్చారు. భారత క్రికెటర్ల నెట్ ప్రాక్టీస్ వీడియో ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది. మెగా టోర్నీలో భారత జట్టు జూన్ 5న ఐర్లాండ్‌తో తొలి మ్యాచ్ ఆడనుంది.

ఫ్లయిట్ ఎక్కిన కోహ్లీ

ఐపీఎల్ ప్లే ఆఫ్స్ మ్యాచ్‌ల కారణంగా వరల్డ్ కప్ కోసం భారత ఆటగాళ్లు విడతలుగా న్యూయార్క్ చేరుకున్నారు. మే 25న రోహిత్ శర్మ, కోచ్ ద్రవిడ్‌తో పాటు ఓపెనర్ యశస్వీ జైస్వాల్, రిషభ్ పంత్, దూబే, సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, లు వెళ్లగా.. మే 28న రింకూ సింగ్ జట్టుతో కలిశాడు. భారత స్టార్ ఆటగాడు విరాట్ కోహ్లీ సైతం వరల్డ్ కప్ కోసం అమెరికా విమానం ఎక్కేశాడు. ఐపీఎల్ పదిహేడో సీజన్ తర్వాత బ్రేక్ తీసుకున్న విరాట్ శుక్రవారం న్యూయార్క్ బయల్దేరాడు. జూన్ 1న బంగ్లాదేశ్‌తో జరిగే వామప్ మ్యాచ్‌లో అతడు ఆడకపోవచ్చు. అయితే.. ఐర్లాండ్ తో మ్యాచ్‌లో రన్ మెషిన్ కోహ్లీ బరిలోకి దిగుతాడు.

# ఏడాదిలో ఐపీఎల్ మెగా వేలం.. ఆ నియమం ఉంటుందా..?

ఇండియన్ ప్రీమియర్ లీగ్ పదిహేడో సీజన్ ముగియడంతో అన్ని ఫ్రాంచైజీలు మెగా వేలం పై దృష్టి పెట్టాయి. ప్రతి మూడేండ్లకు ఓసారి జరిగే మెగా ఆక్షన్ 2025లో జరుగనుంది. దాంతో, ఎవరిని వదిలేయాలి? ఎవరెవరిని అట్టిపెట్టుకోవాలి? అనే దానిపై ఫ్రాంచైజీలు భారీ కసరత్తులు చేస్తున్నాయి. అంతేకాదు రాబోయే వేలంలో 3 ం 1 నియమాన్ని ఎత్తేస్తారా? ఉంచుతారా? అనే విషయమై సర్వత్రా చర్చ నడుస్తోంది. అయితే.. బీసీసీఐ మాత్రం ఈ రూల్‌ను అలానే కొనసాగించాలని భావిస్తోందని సమాచారం.

3 ప్లస్ 1 నియమం ప్రకారం ప్రస్తుతం ఉన్న స్క్వాడ్‌లోని కనీసం ముగ్గురు ఆటగాళ్లను ప్రతి ఫ్రాంచైజీ అట్టిపెట్టుకోవచ్చు. 'రైట్ టు మ్యాచ్' పద్ధతిన మరొక ఆటగాడిని రిటైన్ చేసుకోవచ్చు. అందుకోసం ఇతర ఫ్రాంచైజీలు అతడి కోసం వేసిన అత్యధిక బిడ్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఈసారి మెగా వేలంలో అన్ని జట్లు కనీసం ఆరుగురు నుంచి ఎనిమిది మంది ఆటగాళ్లను అట్టిపెట్టుకునే చాన్స్ ఉందని ఐపీఎల్ పాలకమండలిలోని సీనియర్ అధికారి ఒకరు తెలిపారు.

అయితే.. రిటెన్షన్ రూల్ కొనసాగింపుపై బీసీసీఐ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది. వివాదాస్పదంగా మారిన 'ఇంప్యాక్ట్ ప్లేయర్' నిబంధనను ఉంచుతారా? రద్దు చేస్తారా? అనే అంశంపై కూడా జై షా బృందం తమ అభిప్రాయాన్ని మీడియాకు వెల్లడించనుంది.

మల్లికకు చాన్స్ ఇస్తారా?

ఐపీఎల్ చరిత్రలో తొలిసారి మహిళా ఆక్షనీర్ వేలం ప్రక్రియను నిర్వహించారు. 17వ సీజన్ మినీ వేలాన్ని మల్లికా సాగర్ సజావుగా నడిపి అందరి ప్రశంసలు అందుకున్నారు. దాంతో, 2025లో జరిగే మెగా ఆక్షన్ బాధ్యతను ఆమెకే అప్పగిస్తారా? లేదా అనేది తెలియాల్సి ఉంది. పదిహేడో సీజన్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ చాంపియన్‌గా నిలిచింది. ఏకపక్షంగా సాగిన టైటిల్ పోరులో సన్‌రైజర్స్ హైదరాబాద్ ను చిత్తు చేసి మూడో టైటిల్ సొంతం చేసుకుంది.



# నిషాంత్ 'ఒలింపిక్స్' పంచ్.. నాలుగో బాక్సర్‌గా రికార్డు

భారత యువ బాక్సర్ నిషాంత్ దేవ్ ప్రతిష్ఠాత్మక ప్యారిస్ ఒలింపిక్స్ బెర్తు సాధించాడు. 71 కిలోల విభాగంలో విశ్వ క్రీడలకు అర్హత సాధించాడు. శుక్రవారం బ్యాంకాక్‌లో జరిగిన వరల్డ్ బాక్సింగ్ క్వాలిఫయర్స్ లో నిషాంత్ తన పంచ్ పవర్ చూపించాడు.

టోర్నీ ఆసాంతం ఇరగదీసిన నిషాంత్ క్వార్టర్ ఫైనల్లో మొల్డోవా బాక్సర్ వెసిలే సెబొటరీ (%ఎవంఅశ్రీవ జవఎశ్శోతీఱ%)కి ముచ్చెమటలు పట్టించాడు. మ్యాచ్ ఆసాంతం పంచ్‌ల వర్షం కురిపించిన నిశాంత్ 5-0తో ప్రత్యర్థిని చిత్తుగా ఓడించి సెమీస్‌కు దూసుకెళ్లాడు. తద్వారా ఒలింపిక్స్ బెర్తు ఖాయం చేసకున్నాడు.

ముగ్గురూ అమ్మాయిలే

ప్యారిస్ బెర్తు సాధించిన భారత నాలుగో బాక్సర్‌గా, తొలి పురుష బాక్సర్‌గా నిశాంత్ రికార్డు సృష్టించాడు. అతడి కంటే ముందు తెలంగాణ బాక్సర్ నిఖత్ జరీన్(50 కిలోలు), ఈశాన్య రాష్ట్రానికి చెందిన లొవ్లినా బొర్గొహెన్(75 కిలోలు), ప్రీతి పవార్(54 కిలోలు)లు విశ్వ క్రీడల బెర్తు దక్కించుకున్నారు. ప్రపంచ చాంపియన్‌షిప్‌లో కాంస్య పతకంతో మెరిసిన నిశాంత్.. ఒలింపిక్స్‌లోనూ పతకం గెలవాలనే పట్టుదలతో ఉన్నాడు. జూలై 1వ తేదీ నుంచి ప్యారిస్ వేదికగా ఒలింపిక్స్ పోటీలు ప్రారంభం కానున్నాయి.



# పాకిస్తాన్‌లో నెపోటిజం ఈ రేంజ్‌లో ఉంటుంది మరి..

### ఆజమ్ ఖాన్ ఎంపికపై ఫ్యాన్స్ తీవ్ర ఆగ్రహం!




ఇటీవల ఇంగ్లండ్‌తో జరిగిన టీ-20 మ్యాచ్‌లో అటు బ్యాటింగ్‌లోనూ, ఇటు కీపింగ్‌లోనూ ఘోరంగా విఫలమైన పాకిస్తాన్ క్రికెటర్ ఆజమ్ ఖాన్ ను ప్రపంచకప్ కోసం ఎంపిక చేయడంపై ఆ దేశ అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాకిస్తాన్‌లోని ప్రతి వ్యవస్థలోనూ అవినీతి, బంధుప్రీతి విపరీతంగా పెరిగిపోయాయని, ఆజమ్ ఖాన్ లాంటి క్రికెటర్‌ను ప్రపంచకప్ కోసం ఎంపిక చేయడమే దానికి నిదర్శనమని అభిమానులు సోషల్ మీడియా ద్వారా కామెంట్లు చేస్తున్నారు

ఆజమ్ ఖాన్ పాక్ మాజీ క్రికెటర్ మొయిన్ ఖాన్ కుమారుడు. అందువల్లే కనీసం బంతిని కూడా పట్టుకోలేకపోతున్న ఆజమ్ ప్రపంచకప్ ఆడబోతున్నాడని పాక్ అభిమానులు అంటున్నారు. ఇటీవల ఇంగ్లండ్‌తో ముగిసిన నాలుగో టీ-20లో ఐదు బంతులు ఎదుర్కొన్న ఆజమ్ డకౌట్‌గా వెనుదిరిగాడు. అంతేకాదు కీపింగ్ చేస్తూ బంతులను పట్టుకోవడానికి కూడా ఇబ్బంది పడ్డాడు. పైగా, క్రికెటర్లకు ఉండాల్సిన కనీస ఫిట్‌నెస్ కూడా లేనట్టు కనిపిస్తున్నాడు. దీంతో పాక్ అభిమానులు అతడిపై, అతడిని ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన వారిపై ట్రోలింగ్ చేస్తున్నారు.

# భారత్-పాక్ మ్యాచ్‌కు ఉగ్రముప్పు!

### పటిష్ట భద్రతా ఏర్పాట్లు



న్యూయార్క్: టీ20 వరల్డ్‌కప్‌లో క్రికెట్ ప్రేమికులంతా అత్యంత ఆసక్తికరంగా ఎదురుచూసేది.. భారత్-పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ కోసమే. అయితే ఇప్పుడా మ్యాచ్‌కు ఉగ్రవాదుల నుంచి ముప్పు ఉందనే సమాచారంతో సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. జూన్ 9న జరిగే ఈ మ్యాచ్‌పై డ్రోన్‌లతో దాడులు చేస్తామని ఐసిస్-కె ఉగ్రవాద సంస్థ ప్రకటించిన నేపథ్యంలో.. ఆ మ్యాచ్‌కు వేదికైన ఐసెన్‌హోవర్ పార్క్ స్టేడియానికి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశారు. అంతేకాదు.. మ్యాచ్ జరిగే రోజు స్టేడియం పరిసరాలను 'నో ఫ్లయ్ జోన్'గా ప్రకటించాలని ఫెడరల్ ఏవియేషన్ ఏజెన్సీని న్యూయార్క్ అధికారులు కోరారు. కాగా, ఐసిస్-కె ఈ మార్చిలో రష్యా రాజధాని మాస్కోలో దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. 'ఉగ్రముప్పు బెదిరింపులపై స్పష్టత లేదు.

అయినా పటిష్ట చర్యలు తీసుకోవాలని న్యూయార్క్ స్టేట్‌పోలీసకు ఆదేశాలిచ్చాం. మ్యాచ్‌లకు పూర్తి భద్రత ఉండేలా చర్యలు తీసుకున్నాం' అని న్యూయార్క్ గవర్నర్ క్యాతీ హొచల్ తెలిపారు. మెగా టోర్నీని సురక్షితంగా నిర్వహించేందుకు తాము కూడా చర్యలు తీసుకుంటున్నామని అంతర్జాతీయ క్రికెట్ మండలి స్పష్టం చేసింది. ఇందుకోసం వివిధ అంచెల్లో సెక్యూరిటీని నియమించి, రాష్ట్ర అధికారులతో చర్చలు జరుపుతున్నట్టు స్పష్టం చేసింది.

# సొంతగడ్డపై మరో సిరీస్.. సఫారీలతో తలపడే బృందమిదే..?



భారత మహిళల క్రికెట్ జట్టు త్వరలోనే సొంత గడ్డపై మరో సిరీస్ ఆడనుంది. రెండు నెలల క్రితం ఇంగ్లండ్, ఆస్ట్రేలియాలపై టెస్టు సిరీస్ విజయంతో చరిత్ర సృష్టించిన భారత్ ఈసారి దక్షిణాఫ్రికా( తో అమీతుమీ తేల్చుకోనుంది. మూడు ఫార్మాట్ల ఈ సిరీస్ కోసం శుక్రవారం బీసీసీఐ 16 మందితో కూడిన స్క్వాడ్‌ను ప్రకటించింది. స్టార్ బ్యాటర్ హర్మన్‌ప్రీత్ కౌం కెప్టెన్‌గా ఎంపికవ్వగా.. స్మృతి మంధాన వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనుంది. టీమిండియా, సఫారీ జట్లు మూడు వన్డేలు, మూడు టీ20లతో పాటు ఏకైక టెస్టు మ్యాచ్‌లో తలపడనున్నాయి. జూన్ 16న బెంగళూరులో జరుగనున్న తొలి వన్డేతో సిరీస్ ఆరంభం కానుంది. ఈమధ్యే ఆస్ట్రేలియాపై సూపర్ విక్టరీ కొట్టిన దక్షిణాఫ్రికా ఆతిథ్య జట్టుకు గట్టి పోటీనివ్వడం ఖాయం.

వన్డే బృందం : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), ఉమా చెత్రీ(వికెట్ కీపర్), దయలాన్ హేమలత, రాధా యాదవ్, అశా శోభన, శ్రేయాంక పాటిల్, సైకా ఇషాక్, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్, అరుంధతి రెడ్డి, ప్రియా పూనియా.

టీ20 బృందం : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, దయాలన్ హేమలత, ఉమా ఛెత్రి(వికెట్ కీపర్), రీచా ఘోష్(వికెట్ కీపర్), జెమీమా రోడ్రిగ్స్, సంజన సజీవన్, దీప్తి శర్మ, శ్రేయాంక పాటిల్, రాధా యాదవ్, అమన్‌జోత్ కౌర్, అశా శోభన, పూజా వస్త్రాకర్, రేణుకా సింగ్, అరుంధతి రెడ్డి.

టెస్టు స్క్వాడ్ : హర్మన్‌ప్రీత్ కౌర్(కెప్టెన్), స్మృతి మంధాన(వైస్ కెప్టెన్), షఫాలీ వర్మ, సుభా సతీశ్, జెమీమా రోడ్రిగ్స్, రీచా ఘోష్(వికెట్ కీపర్), ఉమా చెత్రీ(వికెట్ కీపర్), దీప్తి శర్మ, స్నేహ్ రానా, సైకా ఇషాక్, రాజేశ్వరి గైక్వాడ్, పూజా వస్త్రాకర్, అరుంధతి రెడ్డి, రేణుకా సింగ్, మేఘనా సింగ్, ప్రియా పూనియా.

## టీ20 వరల్డ్‌కప్ వార్మప్‌లో ఆస్ట్రేలియాకు షాక్

ట్రినిడాడ్: టీ20 వరల్డ్‌కప వార్మప్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాకు షాక్ ఇచ్చింది వెస్టిండీస్. ట్రినిడాడ్‌లో జరిగిన మ్యాచ్‌లో 35 రన్స్ తేడాతో వెస్టిండీస్ విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన విండీస్ జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 257 రన్స్ చేసింది. విండీస్ బ్యాటర్లలో పూరన్ 75, పావెల్ 52, చార్లెస్ 40, రూథర్‌ఫోర్డ్ 47 రన్స్ కొట్టారు. భారీ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఆస్ట్రేలియా నిర్ణీత ఓవర్లలో ఏడు వికెట్ల నష్టానికి 222 రన్స్ మాత్రమే చేసింది. ఆసీస్ బ్యాటర్లలో జోష్ ఇంగ్లిస్ 55, నాథన్ ఎల్లిస్ 39 రన్స్ చేశారు.

## అందరి కండ్లు దాయాదుల పోరుపైనే..!

మొదటిసారి ఐసీసీ ప్రపంచకప్ టోర్నీలో ఆడే అవకాశంతో పాటు ఆతిథ్య హక్కులను పొందిన అమెరికా. దానికి ఆనుకుని ఉన్న కెనడా. పై రెండు దేశాల మాదిరిగానే సరిహద్దులు పంచుకుంటున్న దాయాదులు భారత్, పాకిస్థాన్. తమదైన రోజున సంచలనాలు నమోదుచేసేందుకు సిద్ధమైన ఐర్లాండ్. టీ20 ప్రపంచకప్‌లో భాగంగా గ్రూప్- ఏలో ఐదు జట్లు ఉన్నప్పటికీ అందరి కండ్లు జూన్ 9న జరుగబోయే దాయాదుల పోరు మీదే!

ఉనికి చాటుకుంటే డబుల్ హ్యాపీ..

తొలిసారి ఐసీసీ ట్రోఫీ బరిలో నిలిచిన అమెరికాపై అంచనాలు లేకపోయినప్పటికీ గ్రూప్ దశలో ఒక్క విజయం నమోదు చేసినా, ప్రత్యర్థులకు కనీసం పోటీనిచ్చినా అది ఆ జట్టుతో పాటు అగ్రరాజ్యాన క్రికెట్‌కూ మంచి చేసేదే. ఇటీవలే 2-1తో బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ నెగ్గడం ఆ జట్టు ఆత్మవిశ్వాసాన్ని పెంచింది. కోరె అండర్సన్, నిసర్గ పటేల్, స్టీవెన్ టేలర్ వంటి స్టార్లు ఉన్న అమెరికా.. సొంత ప్రేక్షకుల నడుమ ప్రత్యర్థులకు పోటీనివ్వాలని తహతహలాడుతోంది.

పోటీనిస్తారా?

2011 వన్డే వరల్డ్ కప్‌లో ఆడిన అనుభవం ఉన్న కెనడాకు ఇదే మొదటి పొట్టి ప్రపంచకప్. ఈ జట్టులోనూ 'వలస క్రికెటర్లు' లెక్కకుమించే ఉన్నారు. అదీగాక అందరూ 'థర్టీ ప్లస్' బాపతే. ప్రత్యర్థి జట్లు తమపై భారీ స్కోరు కొట్టకుండా కాపాడుకోగలిగితే అదే పదివేలు.

సంచలనాల ఐర్లాండ్

ఏడోసారి ఈ టోర్నీలో ఆడుతున్న ఐర్లాండ్ గత కొన్నాళ్లుగా బాగా మెరుగయ్యింది. ఫ్రాంచైజీ క్రికెట్ పుణ్యమా అని ఆ జట్టు ఆటగాళ్లు లీగ్‌లలో ఇరగదీస్తున్నారు. అనుభవజ్ఞుడైన పాల్ స్టిర్లింగ్ సారథ్యంలో.. హ్యారీ టెక్టర్, లొర్కన్ టక్కర్, రాస్ అడైర్, కర్టిస్ కంఫర్ వంటి బ్యాటర్లతో ఆ జట్టు బలంగానే ఉంది. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు ఆడే జోషువా లిటిల్, మార్క్ అడైర్ ఇప్పటికే తామేమిటో నిరూపించుకున్నారు. ఏదైనా సంచలనం నమోదైతే ఐర్లాండ్.. సూపర్-8కు వచ్చినా ఆశ్చర్యపోనక్కర్లేదు.



## ఆర్థిక సహాయం అందజేసిన పిఎస్ఆర్



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మే 31:** సర్వం కోల్పోయి అనాథగా మిగిలిన మానసకు భారాస సీనియర్ నాయకులు పిఎస్ఆర్ఆర్థిక సహాయం అందజేశారు. జిల్లాలోని కురవి మండలానికి చెందిన మానస అమ్మను కోల్పోయి అనాథగా మారిన విషయం తెలుసుకున్న భారాస సీనియర్ నాయకులు పర్కాల శ్రీనివాస్ రెడ్డి రూ.5,000/- ఆర్థికసహాయం అందజేశారు.

## ప్రశాంతంగా ముగిసిన ఇంటర్ సప్లమెంటరీ ప్రధాన పరీక్షలు

**- ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన**



**పెద్దపల్లి, ప్రతినిధి మే -31 అక్షరం న్యూస్:** జిల్లాలో ఇంటర్ సప్లమెంటరీ ప్రధాన పరీక్షలు ప్రశాంతంగా ముగిసాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలు మే 24 తేదీన ప్రారంభమై మే 31 తో ప్రధాన పరీక్షలు ముగిసాయని, జిల్లా వ్యాప్తంగా 16 పరీక్ష కేంద్రాల్లో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు జరిగాయని తెలిపారు. శుక్రవారం ఉదయం జరిగిన మొదటి సంవత్సరం రసాయన శాస్త్రం, వాణిజ్య శాస్త్రం పరీక్షలు 1660 మంది, సాయంత్రం జరిగిన సెకండ్ ఇయర్ పరీక్షకు 735 మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు.పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు సహకరించిన జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు, పోలీస్, వైద్య, ఆరోగ్య, పాఠశాల విద్య శాఖ అధికారులు, సిబ్బందికి, పాత్రికేయ మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## సేవ మిత్ర అవార్డు గ్రహీత చిగురు మల్లేష్ ఔదార్యం



**జ్యోతి నగర్ మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** గోదావరిఖనికి చెందిన ఆటో డ్రైవర్ కు మరో తోటి ఆటో డ్రైవర్ చిగురు మల్లేష్ ఆపన్న హస్తం అందించి నేనున్నానని ధైర్యం చెప్పారు. ఇటీవల గోనెల రాజశేఖర్ తల్లి లక్ష్మి మరణించినారు. గోనెల రాజశేఖర్ కుటుంబానికి సేవ మిత్ర అవార్డు గ్రహీత చిగురు మల్లేశం 25 కిలోల బియ్యం అందించి అండగా నిలబడ్డాడు. రెక్కాడితే డొక్కాడని నేటి ఆటో డ్రైవర్ల పరిస్థితి తల్లి మరణించి 11 రోజులు ఇంటి వద్దనే ఉండే పరిస్థితి. ఆటో నడుపుకుంటేనే కుటుంబం నడిచే పరిస్థితి అలాంటి పరిస్థితిని అర్థం చేసుకుని కొంత చేదోడుగా ఉండాలని తన వంతు సహాయంగా తోటి ఆటో డ్రైవర్ కు అందిస్తే అదే కొంత ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో చిగురు మల్లేష్ గారు స్పందించి ఈ ప్రాంతంలో సేవే మార్గంమానవీయ కోణం...లక్ష్యంగా కొనసాగుతున్న సేవా తత్పరుడు సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. సామాజిక స్వచ్ఛంద సేవకులు డాక్టర్ దేవి లక్ష్మీ నరసయ్య మాట్లాడుతూ వారి కుటుంబానికి తోడు ఉండాలని ముందుకు రావడం గొప్ప గుణమని సేవా తత్పరత ఉన్న సేవా మిత్ర అవార్డు గ్రహీత చిగురు మల్లేషను ప్రత్యేకంగా అభినందించారు..

## బంగారు పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ రత్నకుమారిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు



**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం/ మే.31/ అక్షరం న్యూస్:** 100 మీటర్లు, 400 మీటర్ల హర్డిల్స్ జంప్ విభాగాలలో జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో బంగారు పతకాలు సాధించిన మహిళా కానిస్టేబుల్ రత్నకుమారిని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు. కొత్తగూడెం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లో మహిళా కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న రత్నకుమారి ఇటీవల హైదరాబాద్ నందు నిర్వహించిన "పాన్ ఇండియా ఓపెన్ మీట్" లో 100 మీటర్స్, 400 మీటర్స్ హర్డిల్స్ జంప్ విభాగాలలో బంగారు పతకాలను సాధించడం జరిగింది. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మహిళా కానిస్టేబుల్ అధికారి అయిన రత్నకుమారిని తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించారు. క్రీడలలో తనకున్న మక్కువతో రాష్ట్రస్థాయి మరియు జాతీయస్థాయి పోటీలలో పతకాలను సాధిస్తున్న రత్నకుమారి భవిష్యత్తులో కూడా మరెన్నో విజయాలను సాధించాలని ఎస్పీ ఆకాంక్షించారు. క్రీడా పోటీలలో మరింతగా విజయాలు సాధించడానికి తమ వంతు ప్రోత్సాహం అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, 3టౌన్ సీఐ శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన శ్రీ వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు

**జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 31:** మండలంలోని కోమల్లలో శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో ఆరురోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అద్యయన బ్రహ్మోత్సవాలు శుక్రవారం ఘనంగా ముగిసాయి. ఆలయ దర్మకర్త ఉత్తలూరి అనిల్బాబు, వేద పండితులు లక్ష్మిణాచార్యుల ఆద్వర్యంలో చివరి రోజు వేదమంత్రాలతో మహాపూర్ణాహుతి, అపబృధ స్నానం, శ్రీపుష్పయాగం, ద్వజావరోహణంలు నిర్వహించారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పానుగంటి గోపాలకిషన్ రావు,సుల్తాన్ నర్సింహారెడ్డి, తాటికొండ వెంకటేష్ యాదవ్, బొల్లపల్లి కుమారస్వామి తదితరులు, పాల్గొన్నారు.



# పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

**- డిఎం.హెచ్.ఓ శిరీష**
**- ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ**




**భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి /మే.31/ అక్షరం న్యూస్:** పొగాకు సంబంధిత ఉత్పత్తులకు దూరంగా ఉండి ఆరోగ్యాలను కపాడుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా జే.వీ.ఎల్ శిరీష పిలుపునిచ్చారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవ సందర్భంగా రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశాలకు ప్రజలకు పొగాకు వినియోగం పై అవగాహనా కార్యక్రమం మరియు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.జె.వి.యల్. శిరీష పాల్గొని మాట్లాడుతూ పొగాకు మరియు పొగాకు సంబందించిన ఉత్పత్తులు అయినా ఖైని, జర్ధ, గుట్కా, సిగరెట్, బీడీలు, పాన్ మసాలా ను వినియోగించడం వలన వచ్చె అనారోగ్య సమస్యల నుంచి తమను తాము సంరక్షించుకోవాలని, పొగాకు ఉత్పత్తుల వల్ల క్యాన్సర్ వచ్చె ప్రమాదం ఎక్కువగా ఉందని , ఆడ, మగ వ్యాత్యాసం లేకుండా మరి ముఖ్యముగా యువకులు సామాజిక మాద్యమాల్లో వచ్చె ప్రకటనలకు, సినిమా సన్నివేశాలకు ఆకర్షనితులై అలావాట్ల బారిన పడి ఆనారోగ్యానికి గురవుతున్నారని, ప్రజలు పొగాకు మరియు పొగాకు సంబంధిత ఉత్పత్తులకు దూరంగా ఉండి మీ విలువైన ఆరోగ్యాన్ని కాపాడుకోవాలిసినదిగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.స్వప్న, సి.హెచ్.ఓ లక్ష్మి,సూపర్వైజర్స్ మరియు జిల్లా ఎన్.సి.డి టీం తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగి ఉన్న కారును ఢీ కొట్టిన లారీ..






**- బస్సు కిందికి వెళ్లి కారు నుజ్జు నుజ్జు**
**- . సురక్షితంగా బయటపడ్డ ప్రయాణికులు**

**.జ్యోతి నగర్ మే 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** ఎన్టిపిసి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్ ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద ఆగి ఉన్న కారును అతివేగంగా వచ్చిన లారీ ఢీకొట్టడంతో ముందు ఆగి ఉన్న బస్సు కిందికి కారు చొచ్చుక వెళ్లి నుజ్జు నుజ్జు అయింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఐదుగురు చిన్నపాటి గాయాలతో సురక్షితంగా బయటపడ్డారు. ఈ సంఘటన శుక్రవారం సాయంత్రం 4 గంటల కు రామగుండం ఎన్టిపిసి ఎఫ్ సి ఐ క్రాస్ రోడ్డు రాజీవ్ రహదారి సిగ్నల్స్ వద్ద జరిగింది. ప్రమాద సంఘటన వివరాలను ఎన్టీపీసీ పోలీసులు తెలిపారు, గోదావరిఖని గాంధీ నగర్ నుండి బంధువులను రామగుండం రైల్వేస్టేషన్లో దింపడం కోసం జమీర్ హుస్సేన్ కారులో నలుగురిని తీసుకొని వెళ్తున్నాడు స్థానిక ఎఫ్సిఐ క్రాస్ రోడ్ వద్ద ట్రాఫిక్ సిగ్నల్స్ పడడంతో కారును ముందు ఆగి ఉన్న బస్సు వెనకాల నిలిపాడు. అదే సమయంలో వెనుక నుండి వచ్చిన లారీ నెంబర్ ఏపీ౦7టీ డి- 02- యు సి 5409 గల లారీ డ్రైవర్ వలిం మహమ్మద్ ఖాన్ అతివేగంగా వచ్చి ఆగి ఉన్న కారును ఢీకొట్టాడుఅని అన్నారు , దీంతో కారు ముందు ఆగి ఉన్న బస్సు వెనుక భాగంలోకి చొచ్చుక వెళ్లి నుజ్జు నుజ్జు అయింది, ప్రమాద సంఘటన అతి భయంకరంగా జరిగిన కారులో ఉన్న నలుగురు మహిళలు చిన్నారి తో పాటు కారు నడుపుతున్న జమీర్ హుస్సేన్ లకు చిన్నపాటి గాయలతో సురక్షితంగా కారు నుండి బయటకు రాగా స్థానిక పోలీసులు వెంటనే ఆసుపత్రికి చికిత్స కోసం తరలించారు, కాగా కారు నడుపుతున్న జమీర్ హుస్సేన్ ఖమ్మం జిల్లామధిర లో ప్రభుత్వ ఉపాధ్యాయుడని సెలవులు కావడంతో గోదావరిఖనిలో ఉన్న ఆయన అత్తవారింటికి వచ్చాడని వివరించారు.

సంఘటన జరిగిన వెంటనే రామగుండం సీఐ అజయ్ బాబు ఎస్సై సతీష్ ట్రాఫిక్ పోలీసులు హుటాహుటిన చేరుకుని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పెద్ద ఎత్తున రోడ్డుపై వచ్చి కారులో ఉన్న వారిని కాపాడే ప్రయత్నం చేశారు.

# పదవీ విరమణ వృత్తికేగానీ.. వ్యక్తికి కాదు

**- ఉద్యోగ విరమణ పొందిన కళా, క్రీడా స్ఫూర్తి కెరటం.. చంద్రపాల్**
**- చంద్రపాల్ లాంటి కార్మికుడు సింగరేణి కుటుంబం నుంచి దూరమవుతున్న వెలితి పూడ్చలేనిది**
**- గజమాలతో సత్కరించిన ప్రాజెక్టు అధికారులు**
**- అభినందించిన తోటి కార్మికులు**




**జ్యోతి నగర్ మే 31 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** చంద్రపాల్ వంటి క్రమశిక్షణ, నైపుణ్యంగల కార్మికులే సింగరేణికి నిజమైన ఆస్తి అని పలువురు అధికారులు పేర్కొన్నారు. సింగరేణి ఆర్జీ-3 ఏరియా ఓసిఎం-1 లో 37 సంవత్సరాల సుదీర్ఘకాలం ఈపీ ఆపరేటర్ గా విధులు నిర్వహించి, సంస్థకు సేవలందించి, శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన గోదావరిఖనికి చెందిన చంద్రపాల్ ను గనిపై నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సన్మానించి, ఆయన సేవలను కొనియాడారు. సంస్థ తరఫున జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, గని మేనేజర్ ఉదయ్ హరిజన్ మాట్లాడుతూ చెప్పిన పని ఎంత కష్టమైనదైనా, క్రమశిక్షణతో రక్షణ సూత్రాలు తూచా తప్పకుండా పాటిస్తూ, నైపుణ్యంగా చేయగలిగిన కార్మికుడు చంద్రపాల్ అని అన్నారు. చంద్రపాల్ కేవలం కార్మికుడు మాత్రమే గాక హాకీ, లాన్ టెన్నిస్ క్రీడాకారుడిగా, హాస్యాభినయ కళాకారుడిగా సింగరేణికి ప్రాతినిధ్యం వహించి, కోల్ ఇండియా స్థాయిలో పలు పతకాలు సాధించి, సింగరేణి కీర్తి పతాకాన్ని దశ దిశలా ఎగరవేశారని కొనియాడారు. సంస్థ కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేసే విధంగా రక్షణ, సందేశాత్మక లఘు చిత్రాలు రచించి, నటించి, దర్శకత్వం వహించారన్నారు. అత్యున్నత బహుమతులు అందుకున్నారని అభినందించారు. మృదుభాషిగా, నిరాడంబరుడిగా తన ఉద్యోగ కాలంలో కార్మికులు, అధికారులతో సఖ్యంగా మెదులుతూ తలలో నాలుక అయ్యారన్నారు. ఎందరికో మార్గదర్శకుడిగా నిలిచాడన్నారు. సంస్థ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ వెంకటేశ్వర్ రెడ్డి ఫోన్ ద్వారా స్వయంగా చంద్రపాల్ కు శుభాకాంక్షలు తెలిపారని, అదే ఆయన ప్రతిభకు నిలువుటద్దమన్నారు. చంద్రపాల్ ను యువ కార్మికులు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఇంతటి క్రమశిక్షణ, నైపుణ్యం గల కార్మికుడిని ఉద్యోగ విరమణతో దూరం చేసుకోవాల్సిరావడం బాధాకరమన్నారు. ఆయన భావి జీవితం.. కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని ఆకాంక్షిస్తూ గజమాల, పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో గని సంక్షేమాధికారి సాయికృష్ణ, రక్షణాధికారి కూరపాటి శ్రీనివాస్, ఏఐటియుసి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వైవి రావు, ఫిట్ సెక్రటరీ తిరుపతి రావు, ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీ వెంకటస్వామి, జనరల్ షిఫ్ట్ అధికారులు, ఆపరేటర్లు, ఎస్ అండ్ డి, డోజర్ సెక్షన్ కార్మికులు, ఆర్జీ-3 ఏరియా క్రీడా, కళాకారులతోపాటు చంద్రపాల్ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు నీనా మార్గరెట్, శాంతి నిరీక్షణ, శ్రీ చంద్, ఎవిటా షెర్లిన్, జాన్ దివాకర్ తదితరులు పాల్గొన్నారు. కాగా ఈ సందర్భంగా దేహ దానానికి ముందుకొచ్చిన చంద్రపాల్ ను సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు లింగమూర్తి అభినందించగా, మేజిక్ హరి ప్రదర్శించిన ఇంద్రజాలం ఆకట్టుకుంది.

# దశాబ్ది పాలనతో తెలంగాణ దశ దిశ మార్చింది కేసీఆర్



**- దశాబ్ది వేడుకల ముగింపు కార్యక్రమాన్ని విజయవంతం చేయ్యాలి**
**- పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్**

**పెద్దపల్లి టౌన్ మే 31 అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర సాధనలో బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ పాత్ర మరవలేనిదని దశబ్ద కాలం పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని బిఆర్ఎస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు.

రాఘవపూర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ లతో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో కోరుకంటి చందర్ మాట్లాడుతూ దశాబ్దకాలం పాటు తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేసిన కెసిఆర్ సుభిక్షమయిన పాలన అందించారని అన్నారు రైతులకు రైతుబంధు రైతుభీమా తోపాటు వికలాంగులకు వృద్ధులకు పెన్షన్ లను పెంచి అందించిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందన్నారు.

తమ పదిసంవత్సరాల పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్నిరకాలుగా అభివృద్ధి సంక్షేమ రంగాలలో దూసుకు పోయిందని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ సందర్భంగా దశబ్ది ముగింపు ఉత్సవాలలో భాగంగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఇచ్చిన పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుండి అధిక సంఖ్యలో నాయకులు 1జూన్ రోజున హైదరాబాద్ లో జరిగే దశబ్ది ఉత్సవ ముగింపు కార్యక్రమంలో జరిగే కొవ్వొతుల ర్యాలీలో పాల్గొనాలని జూన్ 2 న హైదరాబాద్ లోని తెలంగాణ భావన్ లో కెసిఆర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరు కావాలని జూన్ 3న పెద్దపల్లి జిల్లా పార్టీ కార్యాలయంలో జరుగు సమావేశానికి అన్ని నియోజకవర్గ నాయకులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

సమావేశంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ నడిపల్లి అభిషేక రావు కార్పొరేటర్ పెంట రాజేష్ పార్టీ సీనియర్ నాయకులు గోపు ఐలయ్య యాదవ్ నడిపల్లి మురళీధర్ రావు పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్ రామగుండం కార్పొరేషన్ లోని వివిధ పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాస్ నూతి తిరుపతి అచ్చ వేణు మేక సదానందం పాలకుర్తి అంతర్గం మండల అధ్యక్షులు నవీన్ కుమార్ కోల సంతోష్ రావు మాజీ సర్పంచులు బండారి ప్రవీణ్ నూకరాజు నాయకులు గొండ్ల అశోక్ ముల్కాల కొమరయ్య లతోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## నస్పూర్‌లో సంచలనం కల్గించిన దొంగ తనం

**- కేసు ని చకాచక్యముగా మూడు రోజుల్లోనే చేదించిన పోలీసులు....**
**- అమ్మమ్మ ఇంటికి కన్నం వేసిన మనవరాలు**

**జ్యోతి నగర్ మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** మూడు రోజుల క్రితం నస్పూర్ లో దొంగతనం కేసు ని చాలె%శీ%జ్ గా తీసుకొని రామగుండము పోలీస్ కమిషనర్ ఆదేశాలతో మంచిర్యాల డీసీపీ, ఏసిపి పర్యవేక్షణలో సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ సాంకేతిక పరిజ్ఞానము తో కేసుని చేదించారు. సొంత మనవరాలే తన ప్రియుడితో కలిసి ఇంట్లో దొంగతనం చేసిన విషయాన్ని పోలీసులు ఎంతో చాకచక్యంతో కనిపెట్టారు. కేసు వివరాలలో భాగంగా హైదరాబాద్ లో చదువుకునే యువతి సమ్మర్ హాలిడేస్ లో భాగంగా నస్పూర్, నాగార్జున కాలనీలోని వాళ్ళ తాత వాళ్ళ ఇంటికి రావడం జరిగింది. యువతి కి గత సం// క్రితం ఆన్లైన్ ద్వారా పరిచయం ఐన హైదరాబాద్ కి చెందిన యువకుడితో స్నేహం ప్రేమగా మారి పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకోని తాత ఇంట్లో బంగారం, నగదు ని చూసి యువతి, యువకుడికి చెప్పగా ముందే పథకం ప్రకారం యువకుడి హైదరాబాద్ నుండి వచ్చాడు.తాత సింగరేణి ఉద్యోగానికి, అమ్మమ్మ సాయంత్రం వాకింగ్ కి వెళ్లగా . ఇంట్లో యువతి ఒక్కతే ఉండి యువకుడికి ఫోన్ చేసి చెప్పగా యువకుడు ఇంటి వెనకాల గోడ దూకి రాగా ఇద్దరు కలిసి ఇంట్లో బీరువా పగులగొట్టి 4.5 లక్షల నగదు, సుమారు 15 తులాల బంగారం, 30తులాల వెండి దొంగలించి యువకుడు దొంగిలించిన సొత్తు తో గోడ దూకి వెళ్లిపోగా, యువతి ఇంటికి తాళం వేసి బయటికి వెళ్లి అమ్మమ్మ వాకింగ్ నుండి వచ్చాక అమ్మమ్మ తో కలిసి ఇంట్లో కి వచ్చాక ఏమి తెలియనట్లుగా ఉండగా అమ్మమ్మ బెడ్ రూమ్ లోకి వెళ్లగా బీరువా పగులగొట్టి అందులో నగదు, బంగారు, వెండి ఆభరణాలు కనపడపోయేసరికి ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగిలించారని చుట్టుపక్కలవాళ్ళకి సమాచారం అందించి పోలీసులకి పిర్యాదు చేసారు. సి.ఐ అశోక్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు గా ఏర్పడి ఫింగర్ ప్రింట్, జాగిలాలు, %ఎ% కెమెరాలు, మొబైల్ ఫోన్ డేటా విశ్లేషణ ఇంకా అన్ని కోణంలో దర్యాప్తు చేసి సాంకేతిక ఆదారాల్తో దొంగతనం చేసిన నిందితులని పట్టుకోవడం జరిగింది.వారి నుండి 4.25 లక్షల నగదు, 15 తులాల బంగారం, 30 తులాల వెండి, ఒక పల్సర్ ద్విచక్ర వాహనం, రెండు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని యువతి, యువకుడిని రిమాండ్ కి పంపండం జరిగింది. కేసు ని త్వరగా చేదించిన సి. ఐ అశోక్, ఎస్. ఐ లు రవికుమార్, జితేందర్, క్రైమ్ టీం ఇజాజ్, నరేందర్, సిసి ఎస్ టీం సతీష్, శ్రీనివాస్ లని సీపీ మరియు డీసీపీ అభినందించారు.

## పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలి

**- కందునూరి శ్రీనివాస్ సీపీఎం మండల కార్యదర్శి...**



**మహబూబాబాద్ /గార్ల /మే 31/అక్షరం న్యూస్:** గార్ల ప్రభుత్వ ఆసుపత్రి లో పూర్తి స్థాయిలో వైద్యులను, సిబ్బందిని నియమించాలని సీపీఎం గార్ల మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మహబూబాబాద్ జిల్లా, గార్ల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం లో కందునూరి శ్రీనివాస్ మాట్లాడుతూ,గార్ల మండల కేంద్రంలోని స్థానిక ముప్పై పడకల ఆసుపత్రి లో రానున్న వర్షాకాల సీజన్ ల వ్యాధులను దృష్టి లో పెట్టుకొని పూర్తి స్థాయి వైద్యులను, సిబ్బందిని తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. గతంలో అనేక అందోళన లు,పోరాటాల ఫలితంగా పూర్తి స్థాయి వైద్యులను,సిబ్బందిని గత జిల్లా కలెక్టర్, వైద్య ఉన్నతాధికారులు ఏర్పాటు చేసి ప్రజలకు అన్ని రకాల ప్రభుత్వ వైద్యాన్ని అందించారని కానీ డిప్యూటి షన్ పై ఇక్కడ పని చేస్తున్న ప్రభుత్వ వైద్యులను జిల్లాలోని పలు సెంటర్ లకు బదిలీ చేయడం తో గత ఆరు నెలలు గా ఒక్కరూ, ఇద్దరు వైద్యులు, చాలి చాల ని సిబ్బందితో మండల ప్రజలకు వైద్యం అందిస్తుండటంతో ప్రజలకు ప్రభుత్వ వైద్యం పూర్తి స్థాయిలో అందక ప్రయివేట్ హాస్పిటల్ వైద్యులను ఆశ్రయించి ప్రాణాలు కాపాడుకునే పరిస్థితి దాపురిస్తుందని అందోళన వ్యక్తం చేశారు.ఏజెన్సీ మండల మైన గార్ల లో సుమారు గా 40 వేల మందికి పైగా జనాభా ను కలిగి ఉన్నారు. గత కొన్ని సంవత్సరాల క్రితం 5 కోట్ల వ్యయంతో అన్ని హంగులతో కార్పొరేట్ హాస్పిటల్ కంటే ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రి ని ను నిర్మించారని, వైద్యం అందించడంలో విఫలం చెందుతున్నారని, తక్షణమే ఖాళీలను భర్తీ చేయాలనీ కోరారు.
ధూమపానం జీవితాన్ని కాల్చేస్తుంది

## వంగరలో ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం



**హనుమకొండ/భీమదేవరపల్లి/మే 31(అక్షరం న్యూస్):** ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని భీమదేవరపల్లి మండలంలోని వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వంగర పోలీసుల ఆధ్వర్యంలో పొగాకు వల్ల కలిగే నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జీవితంలో ఎప్పుడు పొగాకు, ఇతర పొగాకు ఉత్పత్తులు వాడమని, పర్యావరణాన్ని పొగాకు ఉత్పత్తుల వినియోగము నుండి రక్షించుటకు ప్రయత్నిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. వైద్యాధికారులు మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే నష్టాలను పిల్లలకు విద్యార్థి దశ నుండే తెలియజేయాలని అన్నారు. ధూమపానం మనిషి జీవితాన్ని హరించి వేస్తుందని పొగ తాగిన చాలా మంది ఆనారోగ్యం బారినపడి క్యాన్సర్ తదితర రోగాలతో మృత్యువాత పడుతున్నారన్నారు.గుట్కా మనిషిని పీల్చి పిప్పి చేస్తుందని,గుట్కా తినడం వల్ల మానవాళికి జరిగే నష్టం ఎక్కవ అని వివరించారు. పొగాకులోని విష పదార్థాలు మనిషి తల వెంట్రుకల నుంచి కాలిగోళ్ళ వరకు అన్ని అవయవాలలో విపరీత ప్రభావం చూపించి మనిషిని చంపేస్తుందన్నారు. నేరుగా పీల్చే పొగ కంటే పొగాకు పీల్చిన వారి ఊపిరితిత్తులలోకి చొచ్చుకు పోయి ఎక్కవ హని కలిగిస్తాయని తెలిపారు. దగ్గు, శ్వాసకోశ సంబంధ ఇన్ఫెక్షన్లు, ఆస్తామా, ఊపిరితిత్తుల పనితీరు దెబ్బతింటుందని అన్నారు. తరుచు ఇన్ఫెక్షన్లు, అనేక రకాల క్యాన్సర్లకు పొగాకు ఉత్పత్తుల కారణమవుతాయని అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా. రూబినా, డా. రహమన్, ఎస్ఐ వెంకటేశ్వర్లు, పోలీసు సిబ్బంది, వైద్య సిబ్బంది కెఎల్ఎన్ స్వామి, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- పురపాలక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి.**



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ మే 31:** పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పొరపురక సంఘ చైర్మన్ వైద్యులు పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సూచించారు. శుక్రవారం వేసవి కాలం ఎండలు అధికంగా ఉన్న దృష్ట్యా పట్టణ ప్రజలు, వాహనదారులకు ఉపశమనం కలిగించేందుకు పట్టణంలోని ప్రధాన రహదారులపై మున్సిపాలిటీ ట్యాంకర్ల ద్వారా నీటిని పిచికారి చేశారు. సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ వేసవికాలంలో ఎండ తీవ్రత దృష్ట్యా పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

## ఘనంగా పదవి విరమణ సన్మానం..



**మహబూబాబాద్/కేసముద్రం/మే31/అక్షరం న్యూస్:** కేసముద్రం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఉద్యోగి పాశం లక్ష్మయ్య ఉద్యోగ విరమణ సందర్భంగా శుక్రవారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ చంద్రమోహన్, ఎంపీడీవో రవి పాల్గొని మాట్లాడుతూ.. లక్ష్మయ్య అందించిన సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. ఆయన శేష జీవితం సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు.అనంతరం ఎంపీపీ,ఎంపీడీవో లు పాశం లక్ష్మయ్యను ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ సత్య ప్రకాష్,ఎంపీఓ ప్రసాద్,కార్యాలయం సిబ్బంది పవన్,కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన అధికారులకు సన్మానం






**భద్రాద్రి జిల్లా/ కొత్తగూడెం /మే.31/ అక్షరం న్యూస్:** జిఎం పర్సనల్ హనుమంతరావు,కేజీఎం ఏరియా పీవీకే 5 ఏజెంట్ ఆఫీస్ నందు యాక్టింగ్ పి ఏ పనిచేసి ఈ రోజు రిటైర్డ్ అవుతున్న సాల్మన్ రాజు ను ఏజెంట్ రవీందర్, పీవీకే 5మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ ను ఐఎన్టీయుసి వైస్ ప్రెసిడెంట్ ఎం.డీ.రజాక్, గ్రూప్ ఇంజినీర్ ఉపేందర్ శాలువా కప్పి పూల మాల వేసి మెమంటో తో ఘనంగా సన్మానించడం జరిగినది. వెల్ఫేర్ ఆఫీసర్ అజయ్ అధ్యక్షతన జరిగిన సన్మాన కార్యక్రమంలో ఏజెంట్ ఆఫీస్ సిబ్బంది, పీవీకే 5అధికారులు, ఆఫీస్ స్టాఫ్, వీకే 7 అధికారులు, ఉగ్యోగులు, కుటుంభ సభ్యులు సన్మానించడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ విధినిర్వహణలో ఎంతో అంకితభావం తో క్రమశిక్షణ తో ఉండి, పనివిషయంలో ఎలాంటి రిమార్కులు లేకుండా మాకు అవసరమైన ఫైల్స్ ను అందించేవారని, వారి రిటైర్డ్ అనంతర శేష జీవితం సుఖ సంతోషాలతో ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమం లో ఈశ్వరయ్య, సి.హెచ్ .శ్రీనివాస్, శ్రావణ్, దుర్గ ప్రసాద్, గోదావరి శ్రీనివాస్ అభిలాష్, ఆన్ తోటి నాగేశ్వరరావు,చిలక రాజయ్య, నటరాజ్, బిరింగ్ శంకర్, సైమన్, ఐమాన్స్, కుంచెసత్యనారాయణ,రమేష్, గోపి, పవన్, సునీల్ కమల్ భాష ,శ్రీనివాస్, ఇస్మాయిల్, రామారావు, బందు మిత్రులు పాల్గొన్నారు.

# ఎన్టిపిసికి అనుబంధంగా ఎంపీటీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్

**- ఐపీఓ ఎనిమిది వేల కోట్లకు పైగా ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్స్**

జ్యోతి నగర్ మే 31 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ఎన్టిపిసి లిమిటెడ్ స్టాక్ మార్కెట్లో సంస్థకు అనుబంధంగా ఏర్పాటు చేసిన ఎన్టిపిసి గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ కు నిధులు సేకరిస్తుంది 8వేల కోట్లకు పైగా ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్స్ ఐపిఓ ద్వారా కొత్త సంస్థ పేరిట స్టాక్ మార్కెట్లోకి అడుగుపెడుతోంది.ఈ ఐపీఓ ద్వారా వచ్చే ఆదాయం ఎన్జీఈఎల్ యొక్క గ్రీన్ మరియు ఎనర్జీ ట్రాన్సిషన్ ప్రాజెక్ట్‌ల కోసం ఉపయోగించబడుతుంది, ఇందులో గ్రీన్ హైడ్రోజన్, ఎనర్జీ స్టోరేజ్ టెక్నాలజీలు ఉన్నాయి.ఎన్ టి పి సి దాని పూర్తి-యాజమాన్య అనుబంధ సంస్థ ఎన్ టి పి స గ్రీన్ ఎనర్జీ యొక్క ప్రారంభ పబ్లిక్ ఆఫరింగ్ ద్వారా ప్రస్తుత మారకపు రేటు వద్ద సుమారు “బిలియన్ డాలర్లు” - రూ. 8,300 కోట్లు సేకరించడానికి ప్రయత్నిస్తుంది ఎన్జీఈఎల్ ఇష్యూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్థంలో మార్కెట్‌లోకి రానుందని ఎంపీటీసీ సీఎండి గురుదీప్ సింగ్ తెలిపారు. “మా బ్యాలెన్స్ షీట్ చాలా దృఢంగా మరియు ఆరోగ్యంగా ఉంది మరియు మేము సులభంగా డబ్బును సేకరించగలము . అయితే, పేర్కొన్న లక్ష్యం ప్రకారం, మేము ప్రారంభించడానికి 10% వెళ్తాము, ఆ తర్వాత 15% %ాఖీూ% (అమ్మకానికి ఆఫర్) ద్వారా వెళ్తాము, ”అని సింగ్ చెప్పారు, తల్లిదండ్రులను అధిగమించడానికి గ్రీన్ ఆర్మ్ చిట్కా అని అన్నారు. ఫాలో-ఆన్ ఆఫర్ కనీస 25% పబ్లిక్ ఫ్లోట్ యొక్క నియంత్రణ అవసరాలను తీర్చడానికి ఎం జి ఈ ఎల్ అనుమతిస్తుంది.“కార్బన్ రహితమైన ఆకుపచ్చ (వ్యాపారం) కోసం, ప్రజలు అధిక మల్టిపుల్ చెల్లించడానికి సిద్ధంగా ఉన్నారు. దీని వల్ల పెద్ద వాల్యుయేషన్ వస్తుంది మరియు దీర్ఘకాలంలో మా గ్రీన్ ఆర్మ్ ఎన్ టి పి సి కంటే పెద్దదిగా మారుతుంది, ”అని ఆయన అన్నారు. గ్రీన్ ఐ పీ ఓ కారణంగా పేరెంట్ స్టాక్ దెబ్బతింటుందనే ఆందోళనలను కూడా గురుదీప్ సింగ్ తగ్గించారు, దాని %/ా/జు% నిష్పత్తి ప్రైవేట్ తోటివారితో పోలిస్తే సగం అని మరియు కార్బన్ వ్యాపారం యొక్క వాగ్దానాన్ని పేర్కొంది.
గురువారం ఎన్టిపిసి షేరు ధర 1.26% తగ్గి %-%360కి చేరుకుంది. మే 24న దాని ఆల్-టైమ్ గరిష్ఠ స్థాయి %-%374.85 నుండి గత నాలుగు రోజుల్లో 3.96% సరిదిద్దబడింది. 2024లో ఇప్పటి వరకు, స్టాక్ 15.7% రాబడిని అందించగా, గత సంవత్సరంలో ఇది 103.74% పెరిగింది.
ఇటీవలి విశ్లేషకుల కాల్‌లో, కంపెనీ మేనేజ్‌మెంట్ ఎన్‌టిపిసి గ్రూప్‌ను వచ్చే 2-3 సంవత్సరాల్లో రూ. 35,000-50,000 కోట్ల వార్షిక క్యాపెక్స్ ప్లాన్‌లను కలిగి ఉందని, గ్రీన్ సెగ్మెంట్ దానిని నడుపుతుందని వెల్లడించింది.
ఎన్జీఈఎల్ ఇప్పటికే ఐడిబిఐ క్యాపిటల్ మార్కెట్స్ అండ్ సెక్యూరిటీస్, హెచ్డిఎఫ్సి బ్యాంక్ , ఐ ఎఫ్ ఎల్ సెక్యూరిటీస్ మరియు నువామా వెల్త్ మేనేజ్‌మెంట్‌లను ఐపీఓ నిర్వహించడానికి కేటాయించింది . జూన్ తర్వాత ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని కంపెనీ భావిస్తోంది.
ఎన్ టి పి సి సంవత్సరాలుగా గాలి, సౌర, జల, అణుశక్తి మరియు ఇథనాల్ మరియు మిథనాల్ వంటి రసాయనాలతో సహా పునరుత్పాదక ఇంధన వనరులలో వైవిధ్యభరితంగా ఉంది. ముందుకు వెళితే, ఇంధన నిల్వ పరిష్కారాలను అన్వేషించడంతో పాటు పునరుత్పాదక మరియు అణుశక్తిని పెంచడంలో కంపెనీ మరింత దూకుడుగా వ్యవహరిస్తుందని సింగ్ చెప్పారు.
అణుశక్తిలో, రాజస్థాన్‌లో ప్రకటించిన ప్రాజెక్ట్‌తో పాటు (తోటి సిపిఎస్సి న్యూక్లియర్ పవర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో), కంపెనీ ఇప్పుడు తమిళనాడు, కర్ణాటక మరియు గుజరాత్‌లలో ఇతర రాష్ట్రాలలో ప్లాంట్‌లను నెలకొల్పాలని చూస్తోంది మరియు ప్రక్రియలో ఉంది. సంభావ్య సైట్‌లను గుర్తించడం మరియు అవసరమైన ఆమోదాలను పొందడం. ఈ యూనిట్లను భాగస్వాములతో కాకుండా సొంతంగా కంపెనీ ఏర్పాటు చేసుకునే అవకాశం ఉంది.
“మేము గుజరాత్, తమిళనాడు, జార?ండ్, ఛత్తీస్‌గఢ్ మరియు కర్ణాటకలలో అణు ప్రాజెక్టుల కోసం కొత్త సైట్‌లను అన్వేషిస్తున్నాము. ఈ సైట్‌లను అటామిక్ ఎనర్జీ రెగ్యులేటరీ బోర్డు ఆమోదించాల్సి ఉంటుంది” అని సింగ్ చెప్పారు.
ఎన్ టి పి సి 2023-24 నాల్గవ త్రైమాసికంలో దాని ఏకీకృత నికర లాభంలో సంవత్సరానికి 33% జంప్ చేసి %-%6,490.05 కోట్లకు చేరుకుంది. సీక్వెన్షియల్ ప్రాతిపదికన, మొదటి క్వార్టర్24లో నికర లాభం 24.5% పెరిగింది. సబ్సిడరీలు మరియు జాయింట్ వెంచర్ల ద్వారా ఉత్పత్తి చేయబడిన నగదు ప్రవాహమే దీనికి కారణమని సింగ్ పేర్కొన్నారు. ఎన్టిపిసి కి 25 అనుబంధ సంస్థలు/జాయింట్ వెంచర్లు ఉన్నాయి.
ఎన్ టి పి సి గ్రూప్ 2032 నాటికి 60 వేల మెగావాట్ల యొక్క కార్యాచరణ పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని కలిగి ఉండాలని యోచిస్తోంది, ఇది ప్రస్తుతం 3.6 మెగా వాట్ల నుండి గణనీయంగా పెరుగుతుంది, కొత్త సామర్థ్యాలలో ఎక్కువ భాగం టారిఫ్-ఆధారిత పోటీ బిడ్డింగ్ ద్వారా నిర్మించబడుతుంది. ఇది 2024-25లో 3 వేల మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ సామర్థ్యాన్ని లక్ష్యంగా చేసుకుంది మరియు 2026 మరియు 2027లో 5000 వేల మెగావాట్లు మరియు 8 వేల మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్ జీ ఎనర్జీ సామర్థ్యాలను జోడించాలని భావిస్తోంది. వచ్చే మూడేళ్లలో అణుశక్తి, పంప్ స్టోరేజీ ప్లాంట్లు, థర్మల్ మరియు పునరుత్పాదక విద్యుత్‌తో సహా 22.5 వేల మెగావాట్ల క్యుములేటివ్ ఇన్‌స్టాల్ పవర్ కెపాసిటీని జోడించాలని కంపెనీ గతంలో పేర్కొంది.
రాబోయే సంవత్సరాల్లో మొత్తం 15.2 వేల మెగావాట్ల సామర్థ్యంతో కొత్త థర్మల్ ఆర్డర్‌లను కూడా కంపెనీ పరిశీలిస్తోంది.25లో, కంపెనీ మొత్తం 10.4 వేల మెగావాట్ల సామర్థ్యం గల థర్మల్ ప్రాజెక్టులను అందించాలని భావిస్తోంది. ఇది 25లో 2.8 వేల మెగావాట్ల థర్మల్ కెపాసిటీని మరియు 2026లో మరో 1.5 వేల మెగావాట్ల ప్రాజెక్టులను కమీషన్ చేయాలని కూడా ఆశిస్తోంది.

# బహిరంగ ప్రదేశాలలో ధూమపానం చేయడం నిషేదం





**- పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించుకుందాం...**
**- డాక్టర్ బి. కళావతి బాయి జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాకాధికారి...**

**మహబూబాబాద్ /గార్ల /మే 31/అక్షరం న్యూస్:** సిగరెట్లు, బీడీలు, చుట్టల రూపంలో పొగతాగడం, పొగాకు ఉత్పత్తులను తినడం ఇప్పుడు చాలా మందికి అలవాటుగా మారిందనీ వీటి వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి పెద్ద ఎత్తున ప్రచారం చేస్తూ హెచ్చరిస్తున్నా కూడా ఈ అలవాటు నుంచి బయటపడటం లేదనీ పొగాకును ఏ రూపంలో తీసుకున్నా అది ఆరోగ్యానికి హానికరమని మహబూబాబాద్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. కళావతి బాయి అన్నారు.మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఐ డి ఓ సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ, ధూమపానం, పొగాకు ఉత్పత్తుల వల్ల కలిగే దుష్పరిణామాల గురించి ప్రజలకు వివరించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూహెచ్ఓ ) ప్రతి సంవత్సరం మే 31వ తేదీన ‘యాంటీ టొబాకో డే (పొగాకు వ్యతిరేక దినోత్సవం)’ను నిర్వహిస్తోందని, దీన్ని ‘ప్రపంచ నో టొబాకో డే’ గానూ పిలుస్తారని పొగాకు వాడకం వల్ల ఆరోగ్యానికి కలిగే ప్రమాదాలను మే-31న వివిధ కార్యక్రమాల రూపంలో వివరించడం జరుగుతుందని, వరల్డ్ నో టొబాకో డే నిర్వహించాలని అన్నారు.1987 ఏప్రిల్ 7వ తేదీన తీర్మానాన్ని డబ్ల్యూహెచ్ఓ ఆమోదించిందని 1988 మే 31వ తేదీ నుంచి ప్రతి సంవత్సరం ‘పొగాకు వ్యతిరేక దినోత్సవాన్ని’ నిర్వహిస్తున్నారన్నారు.
ఈ సంవత్సరం ప్రపంచ పొగాకు నిరోధక దినోత్సవం థీమ్ “పొగాకు పరిశ్రమ జోక్యం నుండి పిల్లలను రక్షించడం”.
యువత పట్ల పొగాకు పరిశ్రమ మార్కెటింగ్ యొక్క లక్ష్యము భయంకరమైన ధోరణి వైపు దృష్టి సారించిందని అన్నారు. విస్తృతమైన సోషల్ మీడియా మరియు నిరంతరం వివిద ప్రచార మాధ్యమాల ద్వారా, యువకులు పొగాకు ఉత్పత్తుల ఆకర్షణకు గురి చేస్తున్నారు, ఇది వారి ఆరోగ్యానికి మరియు శ్రేయస్సుకు గణనీయమైన ముప్పును కలిగిస్తుంది. చాలా దేశాలలో 13-15 సంవత్సరాల వయస్సు గల పిల్లలు పొగాకు మరియు నికోటిన్ ఉత్పత్తులను ఉపయోగిస్తున్నారని దేశ సర్వేలు స్థిరంగా చూపిస్తున్నాయి అన్నారు. యువతలో ధూమపానం ప్రబలంగా ఉంది మరియు కొన్ని దేశాలలో పెరుగుతోంది. 13 మరియు 15 సంవత్సరాల మధ్య వయస్సు గల 38 మిలియన్ల కంటే ఎక్కువ మంది యువకులు ఏదో ఒక రకమైన పొగాకును ఉపయోగిస్తున్నారు. 2022లో 15 నుండి 24 ఏళ్ల మధ్య వయసు ఉన్న వారితో జనాదరణ పొందిన ఇటీవలి షోలలో పొగాకుతో కూడిన దృశ్యాలు 110% పెరిగాయి, తరచుగా ధూమపానాన్ని ఆకర్షణీయంగా మరియు కూల్‌గా చిత్రీకరిస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. సిగరెట్ అండ్ ఆధార్ టుబాకో ప్రొడక్ట్స్ యాక్ట్ 2003 అమలు కోసం ప్రత్యేక డ్రైవ్‌లు చేపట్టాలనీ, సెక్షన్ 4 ప్రకారము బహిరంగ ప్రదేశాలలో ధూమపానము చేయడం నిషేధం మరియు సెక్షన్ 6 ప్రకారము విద్యా సంస్థ నుండి 100 గజాలలోపు అమ్మకాలను నిషేధించడం మరియు 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులకు పొగాకు ఉత్పత్తులను అమ్మడం నిషేధం మరియు చట్టం యొక్క సెక్షన్ 7 చట్టబద్ధమైన చిత్ర హెచ్చరికలు లేకుండా పొగాకు ఉత్పత్తులను అమ్మరాదని తెలుపుతూ పోలీస్ శాఖ వారి సమన్వయంతో జిల్లాలో దాడులు నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు.
డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష మాట్లాడుతూ, పొగ తాగడం, పొగాకు సంబంధిత పదార్థాలు నమలడం, మద్యపానం అలవాటుకు దూరంగా ఉండాలని, పొగ తాగుతున్న వారికి కూడా దూరంగా ఉండాలని సిగరెట్ల నుంచి వచ్చే పొగ పీల్చకూడదని, ఆయన పేరుకొన్నారు.
2003లో డబ్ల్యూహెచ్ఓ సదస్సులో జరిగిన అంతర్జాతీయ ఒప్పందం ప్రకారం 2005 నుంచి అన్ని దేశాల్లోనూ బహిరంగ ప్రదేశాలు, ప్రయాణాలు, పని ప్రదేశాలలో పొగతాగడాన్ని నిషేధించారని అన్నారు. అలాగే పొగతాగడం వలన కలిగే నష్టాలను సిగరెట్ ప్యాకెట్లపై హెచ్చరిక రూపంలో పెద్దగా బొమ్మలతో ముద్రిస్తున్నారనీ, పొగాకు ఉత్పత్తులపై భారీగా పన్ను విధించడం ద్వారా వాటి ధరలు పెంచారని అయినప్పటికీ పొగతాగడాన్ని, పొగాకు నమలడాన్ని చాలా మంది మానుకోకుండా ప్రాణాలు పోగొట్టుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు.
క్యాన్సర్ కేసుల్లో 85 శాతం పొగతాగడం వల్ల వచ్చినవే అని ప్రపంచ ఆరోగ్య సంస్త గణాంకాలు తెలుపుతున్నాయని, పొగ తాగే వారితో పాటు పక్కనుండి ఆ పొగ పీల్చేవారు కూడా ఊపిరితిత్తుల క్యాన్సర్ ముప్పును ఎదుర్కొంటున్నట్లు మొత్తం లంగ్ క్యాన్సర్ కేసుల్లో 20 నుంచి 25 శాతం దాకా పొగ తాగని వారివే ఉంటున్నట్లు తేలిందని అందుకే ధూమపానం చేసేవారికి దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. సమావేశం లో ప్రోగ్రాం అధికారి' డాక్టర్ సుధీర్ రెడ్డి, జిల్లా డిప్యూటీ మాస్ మీడియా ఆఫీసర్ ప్రసాద్, , హెల్త్ ఎడ్యు కేటర్ లు, మహేందర్ రెడ్డి, , కేవి రాజు, గీత సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డిపిహెచ్ఎన్ఓ మంగమ్మ ఆఫీసు సూపరింటెండెంట్ రవికుమార్, ఫహీముద్దీన్, లింగారెడ్డి టి, బీ ప్రోగ్రాం మేనేజర్ నీలిమశ్వేత, అశోక్, ఎన్‌హెచ్ఎం డిపిఓ రుక్ముద్దీన్, డిడిఎం సౌమిత్, డిఏఓ వసంత రాజకుమార్, సావిత్రీ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణా ఉద్యమంలో తెలంగాణ విద్యుత్ కార్మికుల సంఘుందే కీలక పాత్ర

**- తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టిఆర్.వీకే.ఎస్ సంఘ సభ్యులు పాల్గొనాలి : చారుగుండ్ల రమేష్**




**భద్రాద్రి జిల్లా /పాల్వంచ/ మే.31/ అక్షరం న్యూస్:** జూన్ రెండ వ తేదీన టీజేఎఫ్ ఆధ్వర్యములో జరిగే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టిఆర్.వీకే.ఎస్ సంఘ సభ్యులు పాల్గొనాలని , తెలంగాణా ఉద్యమ సమయంలో టిఆర్.వీకే.ఎస్ సంఘ సభ్యుల పాత్ర మరువలేనిదని, భవిష్యత్తులో విద్యుత్ ఉద్యోగులు ఏమి ఆశిస్తున్నారు .... అని టీజేఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్ర నరసింహా రావు ఉద్యోగుల నుంచి అభిప్రాయాలు సేకరించారు. విద్యుత్ ఉద్యోగుల పాత్ర మరియు రాబోయే కాలం లో విద్యుత్ ఉద్యోగులు సంస్థ నుండి ఏమి ఆశిస్తున్నారో టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ అందరి అభిప్రాయాలను తెలియచేసారు .ఈ కార్యక్రమం లో రాష్ట్ర ఉపాధ్యక్షులు దంచనాల రాంబాబు కెటిపిఎస్ 7 వదశ రీజనల్ అధ్యక్షులు తోట కోటేశ్వర్ రావు ,రీజనల్ కార్యదర్శి ముత్యాల రాంబాబు, రీజనల్ ట్రెజరర్ అచ్చ కోటిలింగం,5, 6 దశల రీజనల్ అధ్యక్ష కార్యదర్సులు కురేమెళ్ళ రవి కుమార్ , ఎం.డి. సుభాని ,రీజనల్ ట్రెజరర్ పి. విజయ్ శంకర్ ,జెన్కో నాయకులు ధర్మపురి నాగేశ్వరరావు, తుర్లకుంట సత్యం ,ఎం. డి. అమీన్, సల్లం పరమేష్ , రీజినల్ నాయకులు కాలువ రవికుమార్ యాదవ్, ఖదీర్ , మార్గం వెంకటేశ్వర్లు ,బ్రాంచ్ నాయకులు మహ్మద్ పఠాన్ ఖాన్, క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ కేసులాల్ తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609